అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము.

ద్వితీయగ్రంథము. ౨

చెలికాని లచ్చారావు.


సంపాదకుఁడు.

సీమంతినీకల్యాణము.

ఇది

(పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవివంశములోనివాఁ డగు)

పెనుమళ్ల సోమమంత్రి ప్రణీతము.



మొదటికూర్పు.



శ్రీవిద్వజ్జనమనోరంజనీముద్రాక్షరశాలయందు

ముద్రితము.

పీఠికాపురము.

1919.

వెల రు 0-14-0.

పీఠిక.

ఈకవి సుప్రసిద్ధమగు పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవివంశములోనివాఁడగుటచేతను రాజధర్మంబులు, గృహస్థధర్మంబులు, పతివ్రతాలక్షణంబులు, వ్రతఫలంబులు నాదిగాఁగల పెక్కువిశేషంబు లుండుటచేతను మఱియుఁ బాతాళగంగ, పాతాళలోకము (అమెరికాదేశమును మనవారు పాతాళలోకముగా భావించుచున్నారు.) వింధ్యపర్వతము మొదలగుచరిత్రాంశములకుఁ దోడ్పడువిషయంబు లుండుటచేతను నీపొత్తంబును ద్వితీయగ్రంథముగా ముద్రించితిమి. కవిత్వము ద్రాక్షాపాకమునుబోలియున్నప్పటికి నందలిరసంబు గ్రహించి విశేషములు పరికింపఁబోవుభారమును జదువరులకే వదలిపెట్టుచున్నారము.


సీ. గీ. "సకలసుకవిజనానంద ♦ జనకమధుర
నవ్యతరకావ్యకల్పనా ♦ నల్ప...గ
సర్వసర్వంసహాధిపా ♦ స్థాన చి...
శోభనుఁడ సోమమంత్రీంద్ర ♦ సుకవి నేను"

అని కవియే చెప్పుకొనియున్నాఁడు. కవి తనయిచ్ఛానుసారముగాఁ బోవునపుడు తనకవితానిపుణతను జూపఁగలఁడుగాని పెక్కువిషయంబులు బోధింపఁదలఁచుకొని కొద్దిలో నిముడ్పఁదలఁచుకొనినప్పుడు నాతనికవితాశక్తి విజృంభింపఁజాలనపుడు నింతియే యాతనికవిత యని యనుకొనుటకు వీలుకలుగదు. ఈతనిశైలిభావము దెలియుటకై యొక్కపద్యంబుమాత్రమే యిం దుదాహరించుచున్నవాఁడను.

గీ. దుర్జనునికల్మి దురితపుఁ ♦ ద్రోవ కగును
సజ్జనునికల్మి పుణ్యంబు ♦ సరణి కగును
పాముబలసిన గరళంబు ♦ ప్రబల మగును
గోవుబలసిన దుగ్ధంబుఁ ♦ గురియుచుండు.

ఈతనివంశవృక్షము.

భారద్వాజముని.



ఈగ్రంథము తునినివాసస్థులు జంగమకులస్థులగు పురాణం చెన్నమల్లయ్యగారికుమార్తె కపిల చిన్నమ్మగారియింటిలో దొరకినది. ఈగ్రంథము లోకోపకారార్థము ప్రకటింప మాకిచ్చినయావనితారత్నముకృత్య మెంతయుఁ బ్రశంసనీయము. ఈగ్రంథసంపాదనమునకుఁ దోడ్పడిన "విద్యానందసోదరుల" లో నొకరగు కె. రంగనాయకులుగారును బ్రశంసనీయులు. ఇది శైవగ్రంథమగుట నామతస్థులయింటిలో దొరకుటలో నాశ్చర్యము లేదు. ఇట్లే తమకడఁ బ్రాచీన గ్రంథము లున్నవారు చివుకఁ బెట్టి పారవేయక మాకంపి దేశోపకారమొనర్చెదరని నమ్ముచున్నారము. ఈగ్రంథము తమకుఁ జేరినవెంటనే మాకంపిన శ్రీవిద్యానందపుస్తకాలయమువారికిని కృతజ్ఞులము. ఈగ్రంథరాజమునం దక్కడక్కడ పోయిన యక్షరంబులను శ్రద్ధతోఁ బూరించిన శ్రీగాడేపల్లి సూర్యనారాయణశర్మగారికి మాకృతజ్ఞతావందనంబు లర్పించుచున్నారము.

పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు శృంగారశాకుంతలమునందుఁ గృత్యాదిలో "ఆసుకవిచేత శివభజనాసక్తునిచేతఁ గస్యపాన్వయుచేతఁ" అని వ్రాసికొనెను. ఈకవి గాదిరాజు భరద్వాజాన్వయము వాఁడనుచున్నాఁడు. ఈపొరబాటునకుఁ గారణ మెద్దియో చరిత్రకారులు పరిశీలింతురుగాక !

శృంగారశాకుంతల మొక్కప్రతియే దొరికినదనియు దానినిబట్టియే సరస్వతీపత్త్రికాధిపతులు ముద్రించినట్లును తెలియుచున్నది. మేము సర్వజనపుస్తకాగారము రాజమహేంద్రవరమున నొకవ్రాతప్రతి యుండఁగా మామిత్రులగు శ్రీవంగూరి సుబ్బారావుగారి నది పరీక్షింపఁగోరితిమి. ఆవ్రాతప్రతియందు "ఆసుకవిచేత శివభజనాసక్తునిచేత

గస్త్యహాన్వయుచేతః" అని 'స' కారము 'సు' కారముగా మార్చబడియు న్నదని వారు చూచివచ్చి చెప్పుచున్నారు. ఇంకను ప్రాచీనప్రతులు దొరికినప్పుడుకాని దీనినిశ్చయము తెల్పుటకు వీలుండదు. ప్రస్తుత మిరువురుకవుల వారి తలయందు [illegible] గౌరవములు తెలియుటలేదు.

30-3-19.
చిత్రాడ.

ఇట్లు,
చెలికాని లచ్చారావు.
సంపాదకుడు.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీ సదాశివాయనమః.

సీమంతినీకల్యాణము.

పరిభాషావ్యాఖ్యానము.

* శ్రీకల్యాణగుణుండు భక్తవత్సలుఁడు ల ♦ క్ష్మీప్రాణనాథుండు దా
శేషాతల్పుండు సమస్తభూతభువన ♦ శ్రేష్ఠుండు దాసప్రియుం
డావిర్భావుఁడు వాసుదేవుఁ డనఘుం ♦ డావాసుఁడై దాసవి
ద్యావిఖ్యాతుల (మంత్రివర్యుల) నితాం ♦ త (శ్రీలచేఁ బ్రోచుతన్.)

× × × × ×

1. × × × ను
త్రైమాసంబున గ్రహించుఁ జేసిన యగ ♦ తిరుకల్యాణపురంధాత్రి ని
త్యముతోఁ బ్రోద సుపద్యపద్యసుధతో ♦ దంచత్కృపాలోక యా
గమవాక్యస్తుతులన్ స్తోత్రతోఁ జగును వు ♦ శాంతస్త్వశ్రీయా సిద్ధికిన్. 2

---

* ఈగ్రంథమునందలి తొలిపద్యములు పోయినవి. అవి ప్రార్థనపద్యములు. గ్రంథము ప్రార్థనపద్యము లేకుండఁ బ్రారంభించుట శుభము కాదని మనపెద్ద లయభిప్రాయము. పరిత్యంతగ మంతివలయు దొరక లేదు. అందువలన సీ సీమంతినీకల్యాణకర్త మూలపురుషుఁ డగుప్రసిద్ధకవి పిల్లలమఱ్ఱిపినవీరన శృంగార శాకుంతలమునందలిప్రథమపద్యమును గొంచెము మార్చి మనుమనిక్కృత్యాదికిఁ గలిగినలోపమును నివారించితిమి. చదువరు లిది తప్పుగా భావింపకుందురు గాక!

† మిత్రముతోఁ బ్రారంభింపఁబడినయీపద్యము రెండవది కాకపోవునని యెంచి యుండుటచేఁ గియు దీనికి రెండవసంఖ్య నేర్పఱచితిమి. ఇదియును నపచారమునకుఁ గాక పద్యసంఖ్య నేర్పఱచుదానికే సౌకర్యార్థమని విజ్ఞులు మన్నింతురు గాక!

సీ. వివిధఋగ్యజుషాది ♦ వేదరూపంబుచే, నలరుచునుండు నే ♦ యలరుఁబోఁడి
యనవద్యతర్కవే ♦ దాంతాదిమూర్తిచేఁ, గనుపట్టు నేదళ ♦ తర్కజనేత్ర
లాలితనాటకా ♦ లంకారశబ్దశా, స్త్రాకృతి గాంచు నే ♦ యబ్జవదన
సంగీతభరతశా ♦ స్త్రవిశేషరీతిచే, భాసిల్లుచుండు నే ♦ పల్లవోష్ఠి
యట్టిభారతిమృదులద ♦ యావలోక, నయసుధామయవర్షదా ♦ నంబుచేత
మామకోదారకావ్యని ♦ ర్మాణవేళ, సరసచాతుర్యమహిమ యి ♦ సంగుఁ గాత. 3

చ. కమలభవాదులన్ సకల ♦ కావ్యముఖంబులయందు నేసులో
త్తమునకుఁ బూజచేసి నియ ♦ తంబుగఁ గాంతును తద్బలంబు న
య్యమృతనరావతంసు శివు ♦ నగ్రతనూభవు నంతరాయసం
తమసపరోజమిత్రగణ ♦ నాథునిఁ గొల్చెద నిష్టసిద్ధికిన్. 4

సీ. కౌండిన్యగోత్రజా ♦ ఘనుఁ డైనకేదార, గురుపౌత్రు నయగారి ♦ కులపవిత్రుఁ
బార్వతీహృదయేశ ♦ పదపద్మపూజనా, పరుఁ డైనవిశ్వేశ ♦ గురునిపుత్రుఁ
బరమపాతివ్రత్య ♦ భవ్యసద్గుణకదం, బకు నారమాంబకుఁ ♦ బ్రాణనాథు
వినయభూషణుఁ డైన ♦ వీరభద్రగురుండు, శాశ్వతకీర్తి వి ♦ శ్వేశ్వరుండు
ననఘుకేదారవిభుఁడు లిం ♦ గనయుఁ డనఁగ, వెలయుపుత్రులు సేవింప ♦ నలరుచున్న
శైవశాస్త్రరహస్యవి ♦ జ్ఞానచతుర, బ్రస్తుతించెద నెల్లనా ♦ రాధ్యవరుని. 5

సీ. వల్మీకభవునకు ♦ వందనం బొనరించి, సత్యవతీసూను ♦ సంస్మరించి
కాళిదాసకవీంద్రుఁ ♦ గడుభక్తి సేవించి, భారవిమాఘునిఁ ♦ బ్రస్తుతించి
బాణమయూరులఁ ♦ బ్రాణినిఁ గొనియాడి, దండిని భవభూతిఁ ♦ దలఁచి మ్రొక్కి
శ్రీహర్షచరణముల్ ♦ చిత్తంబులో నిల్పి, శివమల్లణానివచ ♦ శ్శ్రీకి నలరి
మతియుసంస్కృతకవితాప ♦ మర్థులగుమ, హాకవీంద్రుల నెల్ల బ ♦ హూకరించి
వారికారుణ్యలీలాని ♦ వార్యశుభక, రావలోకంబుచేత ధ ♦ న్యత వహించి. 6

ఉ. నన్నయభట్టుఁ గావ్యరచ ♦ నాధనుఁ దిక్కనసోమయాజి వి
ద్వన్నుతు నెఱ్ఱప్రెగ్గడను ♦ ధన్యుని నాచనసోముఁ గీర్తిసం
పన్ను హళికిభాస్కరుని ♦ బమ్మెరపోతకవీంద్రశేఖరున్
సన్నుతిసేతు వారికరు ♦ ణామహిమంబు లభించుకోరికన్. 7

గీ. ఛంద మెఱుఁగుట శబ్దశా ♦ స్త్రము చదువుట, బహునిఘంటుపరిజ్ఞాన ♦ పాటవంబుఁ
గాదు సుకవులకవితకుఁ ♦ గారణంబు, లుచితలజ్జాపరిత్యాగ ♦ మొకటి గాని. 8

క. అని యిష్టదేవతాగురు, వినతియుఁ, బ్రాచీనసత్క ♦ విప్రవరులకీ
ర్తనమును, దుష్కవిజననిం, దనమును, గావించి విమల ♦ తరచిత్తుఁడ నై. 9

సీ. వినుతభరద్వాజ ♦ మునిరాజగోత్రశే, ఖరుఁడు పిల్లలమఱ్ఱి ♦ గాదిరాజు
పినవీరనన్వయం ♦ బున జనించినగుణో, న్నతుఁడు నీలయమంత్రి ♦ నందనుఁడను
చిరపుణ్యసాధన ♦ శ్రీశైలమందిర, భ్రమరాంబికావల్లభా ♦ ప్రాణనాథు
మల్లేశ్వరస్వామి ♦ మహనీయకరుణావ, లోకంబుఁ గాంచిన ♦ లోకనుతుఁడ
సకలసుకవిజనానంద ♦ జనకమధుర, నవ్యతరకావ్యకల్పనా ♦ నల్పయోగ
సర్వసర్వంసహాధిపా ♦ స్థానవిరయ, శోభనుఁడ సోమమంత్రీంద్ర ♦ సుకవి సేసు. 9

వ. శబ్దార్థసంగతచమత్కారంబును బ్రకటితశివభక్తిపారంబును నగునొక్కనూతనకావ్యంబు రచియించుటకుఁ గుతూహలంబుఁ గావించి యొక్కనాఁడు విద్వత్కవినాయకబంధుమిత్రామాత్యసమేతంబుగా నిష్టగోష్ఠివినోదంబులం బ్రొద్దుఁ గడపుచు నుండి మాకుఁ బరమాప్తు లయినవారితో నిట్లంటి. 10

క. ఏయేకర్మంబులచే, నాయతభవ్యుఁడు సంతసించు ♦ నతిశయరీతిన్
శ్రేయంబు నెద్ది యొసఁగును, నాయాధర్మములఁ దెలుపు ♦ డన్నియు మాకున్.

సీ. అన వార లిటుపల్కి ♦ రాలింపవయ్య నీ, వడిగినయర్థంబు ♦ నాదరమునఁ
పార్వతీపతియందు ♦ భక్తివిశేషంబు, సకలధర్మములకు ♦ సాధనంబు
కీర్తియు సుకృతవి ♦ స్ఫూర్తియుఁ గావించు, పృథ్వులధర్మంబులు ♦ పెక్కుగలవు
వానిలోపలఁ గడు ♦ వర్ణనీయంబులై, తనరెడుసప్తసం ♦ తతు లనంగ
పట్టిసంతతులందు న ♦ నంతకీర్తి, గౌరవము గాంచుటకు నేక ♦ కారణంబు
కవిజనానందకరచమ ♦ త్కారసార, కలితముగఁ దా రచించిన ♦ కావ్యమొకటి.

సీ. తనయన్వయమునందు ♦ మును జనించినవారి, చరితమంతయుఁ బ్రశ ♦ స్తముగఁ జేయుం
దనమాతృవంశంబు ♦ జనులపౌరుషలీల, లాస్థానవర్ణనీ ♦ యములు సేయుం
దనకుసద్బంధులై ♦ తనరెడువారిస, ద్వృత్తంబులన్నియు ♦ నలయఁ జేయుం
దా నొనర్చినమహా ♦ త్త్వమపౌరుషంబులు, ధరలోనఁ దగఁ బ్రసి ♦ ద్ధములు సేయుం
వివిధశాస్త్రార్థచాతురి ♦ విన్నయంత, కవిజనులు మెచ్చుకావ్య మొ ♦ క్కటియె కాదె
యట్టికావ్యంబు రచియించు ♦ నతఁడె విపుల, భాగ్యవంతుండు నిజవంశ ♦ పావనుండు.

గీ. అటులఁ గావున నీవు నో ♦ యార్యవర్య, పార్వతీశకథాసుధా ♦ భరిత మైన
యొక్కకావ్యంబుఁ జేసిమా ♦ యుభయవంశ, జనులనందఱిమివులఁ బా ♦ వనులఁ జేయుం.

సీ. పార్వతీహృదయేశ ♦ పదభావనాభావ, నాంతరంగుఁడవు నీ ♦ వగుటఁ జేసి
సప్తసంతానసం ♦ స్థాపనాసంకల్ప, మాత్మఁ బూనినవాఁడ ♦ వగుటఁ జేసి
ఘనుని పిల్లలమఱ్ఱి ♦ పినవీరవిభునన్వ, యమునఁ గల్గినవాఁడ ♦ వగుటఁ జేసి
ధన మనిత్యమటంచుఁ ♦ దగఁ గీర్తిధనమునం, దాసక్తి గలవాఁడ ♦ వగుటఁ జేసి

కావ్య మొనరించి శ్రీమహాంబి ♦ కానవాయుఁ, దైవమ్ము నేవారనిపేర ♦ నంకితంబొ
నర్చి దిక్కులయందు న ♦ నంతకీర్తి, రుచులు పచరింపఁజేయు న ♦ గ్రజుఁడవు నీవు.

ఉ. పౌరుషవంతులున్ విప్రుల ♦ భాగ్యసమేతులు భార్గవకోత్తముల్
ధీరులు దానశూరులు సు ♦ ధీనిపుణుల్ భవదీయవంశ్యులౌ
వారలు వారికీర్తినిధి ♦ వంబు జగంబుల నిల్పితేనియున్
సారెకు నీగుణోన్నతి ప్ర ♦ శంసయొనర్తురు పెద్దసజ్జనుల్. 16

క. అనుపమగుణరత్నంబుల, ఘనతరరత్నాకరంబు ♦ గతి నెన్నఁదలన్
వినుతింపఁ దగిరెయుఁ గావున, వినుమా భవదీయవంశ ♦ విస్తారంబున్. 17

సీ. కరతలామలకంబు ♦ గతి వేటతెల్లమౌ, బ్రహ్మస్వరూప మే ♦ బ్రహ్మవిదుకి
సేవకులట్లు యౌ ♦ జ్ఞానశాస్త్రము లౌ, సకలేంద్రియంబు లే ♦ శాంతిమతికి
నలుదిక్కులందుఁ జెం ♦ తఁ జేర భయమందు, మానసారాము లే ♦ జ్ఞాననిధికిఁ
జొట్టమై పలుమారుఁ ♦ జూచువేడుక వచ్చు, నాలెండుధరుఁ డేటి ♦ తపస్విపర్య
నతఁడు వెలయు సమస్తశా ♦ గాంగసార, దుర్గమగహనవిజ్ఞాన ♦ దోహలుండు
వదయుఁగాఁ శ్రితనిజశిష్య ♦ హృదయగతిత, మోహరుండను భరద్వాజ ♦ మునివరుండు.

మ. అనఘుండా తపస్విసర్వగోత్రి మనుత్రీ ♦ రాంబోధికిన్ జంద్రుఁడై
జననంబందిన గాధిరాజు చతురా ♦ శాభ్రాజి విద్వత్సభా
జనులెల్లన్ నుతిసేయఁ గీర్తిఁ గనియెన్ ♦ సౌజన్యసంపన్నులౌ
తనపన్నిద్దఱుసోదరుల్ పరమ తా ♦ త్పర్యంబునన్ గొల్వఁగన్. 19

సీ. కవివర్ణనీయుఁడా ♦ గాధిరాజు వివేక, ఘనుఁడు పిల్లలమఱ్ఱి ♦ యనుపురమున
నధివసించుటఁ జేసి ♦ యాపేర విఖ్యాత, మైపరికాశించె న ♦ య్యన్వయంబు
మహనీయకీర్తి న ♦ మ్మంత్రిశేఖరుఁ డంతఁ, దనధర్మసతియందుఁ ♦ దగినయట్టి
సంతతి లేదన్న ♦ చింతాభరము పూని, యతిధైర్యసంపన్నుఁ ♦ డౌటకతన
శివుని గూర్చి తపంబు నేఁ ♦ జేసి పుత్రి, రత్నముఁ గాంచు నన్నట్టి ♦ యత్నము గని
యాత్మగృహమున నన్నదా ♦ నాదికార్య, భరము సోదరవర్గము ♦ పాల నునిచి. 20

సీ. అణిమాదిసిద్ధుల ♦ నల్పంబుగా నెంచు, శేగిరీంద్రమునందు ♦ యోగివరులు
తపము గావింతు రే ♦ ధరణీధరమునందు, సనకాదిమునులు పెం ♦ పుంబుఁ గోరి
కైలాసగిరికన్నఁ ♦ గడుఁబ్రియం బైయుండుఁ, బురవైరి కేమహా ♦ భూధరంబు
తనశిఖరంబుఁ జూ ♦ చినయంత జనులకు, నపవర్గ మొసఁగు నే ♦ యచలరాజ
మట్టి శ్రీగిరియందుఁ గా ♦ మారిఁ గూర్చి, తపముఁ గావింతు ననుచు సం ♦ తానకాంక్షు
నరిగె సకలేంద్రియద్వయ ♦ ద్విరదగర్వ, భేదనోదారమృగరాజు ♦ గాధిరాజు. 21

సీ. అచటఁ బాతాళగం ♦ గావగాహంబుచేఁ, దురితంబులన్నియుఁ ♦ దొలఁగఁజేసి
సిద్ధుల నధికప్ర ♦ సిద్ధుల నీక్షించి, యభివందనము వారి ♦ కాచరించి
శ్రీమల్లికార్జున ♦ స్వామికి నభిషేక, పూర్వకం బయినట్టి ♦ పూజఁజేసి
భ్రమరాంబికాపాద ♦ పల్లవంబులచేతఁ, దనశిరంబు నలంకృ ♦ తముగఁ జేసి
లలిత మగునొకరావిజనస్థ ♦ లంబునందు, నెల్లమనుజులు గుసఱం ♦ బిడి యటంచుఁ
బలుకఁ గలుబందనలుకుల ♦ భక్షణమున, ప్రాణములు నిల్పికొనుచుఁద ♦ పంబుఁజేసె.

శా. అంతన్ శ్రీగిరివాసుఁ డైనశివుఁ డా ♦ త్మాకారసంయుక్తుఁడై
చెంత న్నిల్చి గుణాఢ్య యిట్టియలతం ♦ బొందంగ నీ కేటికిన్
సంతానంబు లభింప దిప్పుడు పున ♦ ర్జన్మంబునంగాని ని
శ్చింతం బొమ్మని పల్క మానసమునం ♦ జింతాసమాక్రాంతుఁడై. 23

గీ. స్వామి శ్రీశైలనాథ యో ♦ చంద్రమౌళి, తావకం బైనభక్తవా ♦ త్సల్యమహిమ
మిట్టిదా నీకుఁ గలశక్తి ♦ యీదృశంబె, కరుణ నాయందుఁ జాలని ♦ కరణి గాక.

సీ. అని యలుక గావించి ♦ యచ్చోట నుండక, యుత్తరమార్గంబు ♦ నొకటి చూచి
యావెంబడినె యగ ♦ మ్యము లైనయడవుల, దుష్ప్రవేశము లయిన ♦ దొడ్డదరులఁ
బడి భీతినొందక ♦ పడియేనుక్రోసుల, దూరంబు చని మహా ♦ ధీరుఁ డగుచు
లాలితం బైనపా ♦ తాళగంగాసమీ, పమునందు వాసంత ♦ సమయ మగుటఁ
గాంతకోమలపల్ల వా ♦ క్రాంత మగుచు, దనరుచున్నట్టియొకబిల్వ ♦ వనముఁ గాంచి
యిదిగదా శంభునకుఁ బ్రియం ♦ బెంతయైన, నని తదీయవిలాసంబు ♦ నాత్మ మెచ్చి.

క. ఇచ్చటఁ దపమొనరించిన, నచ్చపునియమమున వాంఛి ♦ తార్థము నొందన్
వచ్చును సంశయ మేలని, నిచ్చలపున్ మనసుచేత ♦ నిర్ణయయుతుఁడై. 26

సీ. మృదువు లౌనూటయొ ♦ న్మిదిబిల్వదళములఁ, దిని ప్రత్యహంబును ♦ దేహయాత్ర
జరుపుచుఁ దగఁ బున ♦ శ్చర్య గావింపుచు, వాసరములు నలు ♦ వదియుఁ జన్న
నటమీఁద నంచిత ♦ ధ్యానసమారూఢుఁ, డయి యున్నశివుఁ డపు ♦ డతనిఁ జేరి
యీనిర్జనాటవి ♦ నేమి కోరిక నీవు, దపముఁ జేసెదవని ♦ తగ నడిగిన
నేను సంతానకాంక్షి నీ ♦ వెవ్వరయ్య, యెఱుఁగ శ్రీశైలనిలయమ ♦ ల్లేశ్వరుఁడవు
గావుగా యన్న నతఁ డేను ♦ గానుభద్ర, కాళివీరేశ్వరుఁడనంచుఁ ♦ గరుణఁ బలుక.

క. సంతాన మిచ్చి నాకున్, సంతోష మొనర్పఁ గలవె ♦ శంకర యనినన్
జింతించి భద్రకాళీ, కాంతుం డానియమశీలుఁ ♦ గని యిట్లనియెన్. 28

గీ. విమలచారిత్ర జన్మాంత ♦ రమునఁ గాని, నీకు సంతతి గలుగదు ♦ నిశ్చయంబు
ఏల యాయాస మందెద ♦ వివ్వనమున, నన్నఁ బ్రహసితవదనుఁ డై ♦ యతఁడు వలికె.

గీ. నీవు శ్రీశైలనిలయమ ♦ ల్లేశ్వరునకు, సాటి వైనట్టివేల్పు వే ♦ పాటిపనికి
నను బలుకరింపఁగా నేల ♦ నమ్మితిఁగద, నిన్ను వరదుఁడ వని చాల ♦ నీలకంఠ.

సీ. అనిన నవ్విశ్వేశుఁ ♦ డనియె నోవత్స నీ, వీరీతి న న్నింత ♦ దూర నేల
యిపు డేను శక్తుఁడ ♦ నే తుఁడ గాకున్న, వాఁడ నీసామీప్య ♦ వనమునందుఁ
గలయొక్కగృహమునఁ ♦ గలకంఠి యున్నది, భద్రకాళికి నైన ♦ భద్రకాళి
యావనశేఖుణ ♦ తో విచారముఁజేసి, పలికెద నింకొక్క ♦ పలుకు వినుము
యిక్కడికి దక్షిణంబున ♦ నొక్కశైల, గుహ దనరునందులోపల ♦ మహితమూర్తి
దేజరిల్లెను భారతీ ♦ తీర్థు లన్న, యతివరుం డాశ్రితవ్రాత ♦ హితకరుండు. ౨

సీ. ఆయతీంద్రునకు స ♦ హస్రవర్షములపై, నెనబనూఱబ్దంబు ♦ లిపుడు చనియె
మతిమంతు లగునట్టి ♦ మనుజోత్తముల కైన, నొనరింపఁ డతఁడు మం ♦ త్రోపదేశ
మతనిసన్నిధికి నీ ♦ వరిగి సాష్టాంగప్రణామంబుఁజేసి నా ♦ నావిధములఁ
బ్రార్థించి యమ్మహా ♦ బాహుచిత్తమునందుఁ, గరుణ పుట్టించి యే ♦ కరణి నైన
మంత్రముపదేశమయివచ్చి ♦ మాగృహమున, భద్రకాళియుతంబుగాఁ ♦ బ్రమద మొన
నున్న నన్ను విలోకించి ♦ యుచితరీతి, నియమయుక్తిప్రపత్తిచే ♦ నిలచితేని. ౩

వ. అపుడు నాప్రాణేశ్వరియు నేను నన్యోన్యవిచారంబు చేసి నీకోరిక ఫలియింపఁ జే
యంగలవార మని యాజ్ఞయిచ్చి యద్దేవుం డంతర్హితుం డైన తదనంతరంబున. ౩

క. నిర్జన మానవవనమున, నిర్జరులకుఁ జనఁగరాని ♦ నిబిడతరులతా
తూర్యార్జిత మేళనమున నిగ, తార్జవ మగుత్రోవవట్టి ♦ యంతటిమీఁదన్. ౩

గీ. ఆపతివ్రాజకోత్తంస ♦ మధివసించు, నట్టిగుహచెంత కరిగి ధీ ♦ రాత్ముఁడగుచు
దైవవశతను జేసి త ♦ ద్వారముఁ గని, యంచితోత్సాహమునఁ బ్రవే ♦ శించియంత

సీ. అపవృశబ్రిస్తావ ♦ శ్చశవిలాసంబుచే, బాలభాస్కరులీలఁ ♦ బఱగువాని
బహువర్షములు చన్న ♦ పరమవృద్ధుం డయ్యు, దారుణ్యనిధివోలెఁ ♦ దనరువాని
సకలేంద్రియములచం ♦ చలత లేక తరంగ, విరహితాంబుధివోలె ♦ వెలయువాని
సహజవైరము మాని ♦ జంతుసంతతులెల్ల, సేవింపఁ గరుణ నీ ♦ క్షించువాని
భారతీతీర్థయతిసార్వ ♦ భౌముఁ గాంచి, వినయ మొప్పంగ సాతని ♦ వినుతిసేసి
ముకుళితకరారవిందుఁడై ♦ మ్రోలనిలువఁ, గేవలకృపార్ద్రదృష్టి నీ ♦ క్షించియతఁడు.

సీ. ఎక్కడి జనుఁడ వీ ♦ వీరీతి నిర్మను, ష్యారణ్యమునకు రా ♦ గారణంబు
గలిగె నెద్ది మదీయ ♦ నిలయ మైనట్టియీ, గుహ యెట్లు చొచ్చితి ♦ కొదవలేక
యని పలిక యతనిచే ♦ నంతవృత్తాంతంబు, విని పలుమాఱు ప్రా ♦ ర్థనలు గాంచి
మదిలోనఁ గృపపుట్టి ♦ మంత్రోపదేశంబు, చేసినఁ గాని ♦ చింత విడచి

యతనికిఁ గృతప్రణాముఁడై ♦ యగ్గిరిగుహ, వెడలి సామీప్యమున నున్న ♦ వీరభద్రు
గుడికిఁ జని భద్రకాళితోఁ ♦ గూడనందు, నలరు నద్దేవుఁ గాంచి సా♦ ష్టాంగ మెరగి.

. ఫాలతలమున ముకుళిత ♦ పాణియుగము, నిలిపి ధ్యానంబుఁ జేయుచు ♦ నిలిచియున్న
యతనిఁ గని యాత్మవల్లభ ♦ యైనభద్ర, కాళితో నిట్లు పలికె నా ♦ నీలగళుఁడు.

వ. అతినియమాఢ్యుఁ డీతఁడు మ ♦ హాత్ముఁడు సంతతిఁ గోరివచ్చినాఁ
డితనిమనోరథంబు ఫలి ♦ యింపఁగఁ జేయుట చాల యుక్త మా
పతియని తన్మనంబునకు ♦ సమ్మతి గల్గఁగఁ జేసి యంత నా
యతులితభక్తిశీలునిము ♦ ఖాబ్జముపైఁ దనదృష్టి నిల్పుచున్. 39

ఉ. ఓయిమహీసురప్రవర ♦ యుల్లమునం దిఁకఁ జింత యేమియుం
జేయకు రెండురూపములఁ ♦ జెంది భవత్సతిగర్భసీమ నే
నే యుదయింతు నగ్రజుఁడు ♦ నిక్కముగాఁగ మదంశసంభవుం
డా యనుజుండు నేన యిది ♦ యంతయు నమ్ముము నిశ్చయంబుగన్. 40

.. ప్రథితసుగుణాలి యైనయా ♦ భద్రకాళి, వారలకుఁ జెల్లెలై పుట్టు ♦ వలవదింక
శంక యొనరింప నని దయా ♦ సాంద్రదృష్టి, వెలయఁ బనుపఁ దదాజ్ఞ యా ♦ దలధరించి

వ. కృతార్థుండై యద్దేవుగృహంబు వెడలి యాశ్రీగిరినివాసు లయినభ్రమరాంబికామల్లే
శ్వరాదు లయినసకలదేవతలకు నభివాదనంబుఁ జేసి కతిపయప్రయాణంబుల బిల్లల
మఱ్ఱిపురంబునకు వచ్చి సకలదాయాదమిత్రామాత్యవర్గంబులు సంతసింప నిజగృ
హంబుఁ బ్రవేశించి సుఖంబునఁ గొంతసమయంబు గడుపుచున్న యనంతరంబున. 41

క. ఆగాదిరాజువనిత మ, హాగుణవతి పరమసాధ్వి ♦ యనవిశ్రుత యా
నాగాంబ రూపలీలా, భోగాఢ్యులఁ గవలవారిఁ ♦ బుత్రులఁ గాంచెన్. 42

క. ఘనుఁ డందులోన రెండవ, తనయుఁడు వీరేశ్వరుండు ♦ తాన యగుటచే
జనియించుసమయముననే, జనులెల్ల నుతింప నొక్క ♦ జడ ధరియించెన్. 43

. అతిలాలితాకారు ♦ లాకుమారులు పెద, వీరభద్రుఁడు పిన ♦ వీరభద్రుఁ
డన్న నామములచే ♦ నధికప్రసిద్ధులై, యభివృద్ధిఁ గాంచి ర ♦ నంతరమునఁ
బెదవీరభద్రుఁడు ♦ పృథ్వీధినుతకార్య, దక్షుఁడై కర్ణాట ♦ ధరణి కరిగి
వాసిగా రాయసిం ♦ హాసనమునుండి, యధిక లౌరాయదా ♦ యాదులకును
మఱియు డెబ్బదివేలసా ♦ మంతులకును, తానె యధికారి యై మహా ♦ స్థానులందు
సకలమంత్రివరేణ్యులు ♦ సన్నుతింప, భూనుతం బైనకీర్తిని ♦ బూర్తిఁ గనియె. 43

. మహనీయపిల్లల ♦ మఱ్ఱివంశభవుండు, గాదిరాజసుతుండు ♦ ఘనయశుండు
వీరేశ్వరునిచుట్ట ♦ తారమే యితఁడంచు, జనులెన్నఁ దగినసౌ ♦ జన్యశాలి

పినవీరభద్రుఁడు ♦ పిన్నప్రాయమునందె, యఖిలశాస్త్రంబులు ♦ నభ్యసించెఁ
గాళిదాసాదిస ♦ త్కవులకు హెచ్చుగా, బహుకావ్యవిరచన ♦ ప్రౌఢిఁ గాంచె
వాణి యిల్లాలు గాఁ గవి ♦ శ్రేణికెల్లఁ, బ్రకటితాశ్చర్యకర మైన ♦ బిరుదు వూనెఁ
దుహినగిరిరాజరామసే ♦ తువులనడుమ, నితని కెనయైనకవివరుఁ ♦ డెందుఁ గలఁడు.

సీ. అవతారదర్పణం ♦ బన్నకావ్యముఁ జేసె, నారూఢి నారదీ ♦ యంబు పలికె
మహనీయ మగుమాఘ ♦ మాహాత్మ్యము రచించె, శాకుంతలముఁ జెప్పె ♦ సరసఫణితి
నొక్కరాత్రియందు ♦ నొనరించె మధురవా, క్ప్రౌఢిచే జైమిని ♦ భారతంబు
లలితమానసో ♦ ల్లాససారం బన్న, కబ్బంబు భాషించె ♦ నబ్బురముగ
మఱియుఁ బహురూపకావ్యని ♦ ర్మాణనిపుణుఁ, డగుచు నుతిఁ గాంచె సకలది ♦ గంతరముల
కుకవిజనగర్వతిమిరసం ♦ కోచకృత్ప్ర, భాతరవి యైనపినవీర ♦ భద్రసుకవి. 45

క. భాగ్యనిధి యైనపినవీర ♦ భద్రసుకవి, కాత్మజులు సంభవించి రు ♦ దాగమతులు
ఘనుఁడు వీరన్నయును జగ ♦ ద్గణ్యపుణ్య, ధనుఁడు మల్లేశ్వరుండన్న ♦ [illegible]

ఉ. వారలలోన నగ్రజుఁడు ♦ వారిజవైరివతంసపాదపం
కేరుహపూజనాపరుఁడు ♦ గీష్పతితుల్యసమగ్రశేముషీ
సారవచోవిలాసనిధి ♦ సర్వనృపాలసభాగ్రపూజ్యుఁ డౌ
వీరనమంత్రిశేఖరుఁడు ♦ విశ్రుతిఁ గాంచె ధరాతలంబునన్. 47

ఉ. సన్నుతభక్తిచే నెపుడు ♦ శంభుని గొల్వఁగ నేర్చుఁ బెద్దల
న్మన్ననసేయ నేర్చు మతి ♦ మంతులలోన మెలంగ నేర్చుఁ జే
కొన్న నృపాలవర్గములఁ ♦ గూరిమి మెచ్చుకొనంగ నేర్చు వీ
రన్న కొసంగినాఁడు కమ ♦ లాసనుఁ డిద్ధర నేర్పు లన్నియున్. 48

క. అతని యనుజుఁడు నిజహృద ♦ యాధిగతమ, హేశ్వరుండు వివేకస ♦ మేత మాన్య
శీశ్వరుఁడు త్రిపురప్రజా ♦ నేకగజప్పు, గీశ్వరుండు దనర్చు మ ♦ ల్లేశ్వరుండు. 49

ఉ. శాశ్వతమై సమస్తకవి ♦ సన్నుతమై హరిదంతమానవా
ధీశ్వరసత్సభాగ్రజన ♦ హృత్కమలాతివికాసహేతువై
విశ్వజనీనమై యధిక ♦ విస్మయకారణమై చెలంగు మ
ల్లేశ్వరమంత్రికీర్తి చరి ♦ యించును సర్వజగత్ప్రకాశమై. 50

సీ. మహనీయతేజుఁ డౌ ♦ మల్లేశ్వరుం డంత, రసకావ్యదక్షతా ♦ ఘనతఁ [illegible]
మెచ్చి యాకటకేంద్రుఁ ♦ డిచ్చినపెనుమళ్ల, యన్నగ్రామమునందు ♦ నధివసించె
నాఁటనుండి తదీయ ♦ నామంబుచేత న, న్వయము ప్రకాశంబు ♦ నందు [illegible]
నట్టిమల్లేశ్వరుఁ ♦ డనవద్యసుగుణసం, పన్నుఁ డైనట్టివీ ♦ రన్నమంత్రి

రూపమదనుండు సోమేశ్వ♦రుండు నన్న, సుతుల నిద్దర భువనవి♦శ్రుతులఁ గాంచె
వార లిరువురు సౌభాగ్య♦ వర్తనమున, సత్త్వచరిత్రమునఁ గీర్తి♦ సొంపిరందు. 51

సీ. అగ్రజుం డైనవి♦రన్న వంశమున నం, భవమందె నర్సనా♦మాత్యమౌళి
యమ్మంత్రివరుఁడు పె♦ద్దాంబాఖ్యయౌ ధర్మ, సతియందు నలుగురు♦ సుతులఁ గాంచె
పెదబసవయ్యయుఁ♦ జినబసవయ్యయుం, బెమ్మన్న తిమ్మనమంత్రి♦ యన్నవారి
నానలుగురిలోన♦ నతిగుణాఢ్యుండయి, పెమ్మనమంత్రిమౌళి భా♦ వమ్మకాంత
యందు ఘనుఁడైన నర్సనా♦మాఖ్యుఁ గాంచె, నతఁడు మతిశాలియైన వెం♦కాంబ యనెడు
వెలఁది నుద్వాహమై యభి♦వృద్ధిఁ గాంచె. * * * 52

క. సోమేశ్వరుఁ డను ప్రాగ్రజ, సోమేశ్వరుఁ డమితవైభ♦వోచ్చయజితసు
త్రాముఁడు సుగుణోన్నతి నధి, రాముఁడు విలసిల్లు సకల♦ రాజస్తుతుఁడై. 53

శా. ఆసోమేశ్వరుసంతతిం గలిగె శా♦ స్త్రాస్థానమాన్యుండు కై
లాసాధీశపదారవిందయుగళీ♦ లగ్నాంతరంగుండు స
ద్వ్యాపద్మాయతలోచనాంచలుఁడు స♦ వ్యాగ్వేదశాస్త్రాదివి
ద్యాసారజ్ఞుఁడు దావిరాజు నిజవం♦ శాంభోధిశీతాంశుఁడై. 54

సీ. శ్రీలఁ గుబేరుని♦ సిరులు మార్చనసేయు, విబుధగణాధార♦ విభవ మొంద
నిపుణత్వమున గురు♦ నిరసింపఁగావచ్చు, సతిరమ్యవాక్ప్రౌఢి♦ యతనియందు
సతులు నిత్యమునందు♦ ధృతి కరగించునం, చితరూపలావణ్య♦ మితనియందు
సితకీర్తిధనినిపుణ♦ సతోషింపఁ గావించు, నతులితవ్రతచర్య♦ యతనియందు
సతులు గావించునియమాతి♦శయములగర్వ, మణఁచ నిరసించు భుజకార్య♦ మితనియందు
నిలిపినాఁడు ప్రస్ఫుటవ్రుదంత♦ నిఖిలసుకవి, రాజులు నుతింపు దావిరా♦జానఘుండు.

ఉ. ఆరసుధీయుతకీర్తిమహా♦ మాన్యుఁడు దావయమంత్రి మన్మథా
కారుల మువ్వురన్ సుతులఁ♦ గాంచెను శ్రీపెదసోమమంత్రియున్
సూరిపరేణ్యుఁడైన చిన♦ సోమనయున్ సుకృతప్రియామహా
చారయుతాలియై యలరు♦ పాపడిసోమన యన్నవారలన్. 56

క. వారలలోపల నగ్రజుఁ, డారూఢసునీతిమార్గ♦ నాయకుఁడు ఘన
శ్వైరాతినికరబలుఁడు, గ్రావుఁడు పెదసోమమంత్రి♦ ధన్యుఁడు వెలయున్. 57

సీ. కటకవస్తుతటికా♦ కచభారసంఫుల్ల, మల్లికాప్రసవదా♦మములఁ దగడి
కర్ణాటకాంగనా♦ కర్ణభూషణసార, హీరోపలచ్ఛాయ♦ నీపడించి

ఢిల్లీపురావాస ♦ పల్లవోష్ఠీజాల, దరహాసరుచులతోఁ ♦ దఱిస్తరించి
కేరళకామినీ ♦ వారముక్తాహార, గురుధాళధళ్యంబు ♦ కొంచెపఱచి
సకలదిక్కుల ననిశంబు ♦ సంచరించు, నారె పెనుమళ్లవంశదు ♦ గ్ధాబ్ధిచంద్రు
దాచయామాత్యపుత్త్రర ♦ త్నంబు రాజ, మాన్యుఁ డైనట్టి పెదసోమ ♦ మంత్రిశేఖరుఁ.

తే. ఆపెదసోమనయనుజుఁడు, క్ష్మాపాలకవర్యకార్య ♦ ఘటనాపటిమ
వ్యాపారసుమతి జితభా, సాపతి పినసోమమంత్రి ♦ చంద్రుఁడు వెలయున్. 59

ఉ. దానగుణంబులన్ ఘనుఁడు ♦ ధార్మికకోటికి నగ్రగణ్యుఁ డా
స్థానమునందు మిక్కిలి ప్ర ♦ శంసకునెక్కి నధన్యుఁ డీశ్వర
ధ్యానపవిత్రమానసుఁ ♦ డసారతయాచకరక్షణక్రియా
నూనృతభాషణుండు పిన ♦ సోమనకీర్తి వహించె ధారుణిన్. 60

చ. అనుపమసద్గుణాఢ్యుఁ డగు ♦ నాపినసోమనకుం బ్రియానుజుం
డనుపమసత్యభాషణమ ♦ హావ్రతశీలుఁ డశేష మేదినీ
జనపతిసత్సభాభవన ♦ సత్కవిశేఖరగద్యపద్యవా
క్ప్రణుతచరిత్రముల్ గనియెఁ ♦ బాపడిసోమన మంత్రిరత్న మై. 61

సీ. ఉచితజ్ఞు లగుసచి ♦ వోత్తములను వివే, కించి నిక్కముగ లె ♦ క్కించువేళ
మతిమంతు లయినట్టి ♦ మంత్రిరత్నంబుల, వివరించి గణన గా ♦ వించువేళ
ధార్మికు లగుసమా ♦ త్యవతంసములనెల్ల, నెలమిఁ బల్మాఱు నూ ♦ హించువేళ
నతిధీరు లగుప్రధా ♦ నాగ్రగణ్యులను ద, లంచి బల్మాఱు గ ♦ ణించువేళ
కవులు బాంధవులును ధరా ♦ ధవులునగ్ర, గణ్యు గా నెంతు రనిశంబు ♦ పుణ్యగుణని
ధానమైనట్టి పెనుమళ్ల ♦ దాచిరాజు, సుతవతంసంబుఁ బాపడి ♦ సోమఘనుని. 62

సీ. సుగుణాఢ్యు లయినయా ♦ ముగురుసోదరులందు, ధీమంతుఁ డగుపిన్న ♦ సోమమంత్రి
శాయనమంత్రియన్ ♦ సూనునొక్కనిఁ గాంచె, నతఁడు నిత్యంబు న ♦ భ్యాగతులకు
బహుశాకఘృతసూప ♦ భక్ష్యసమగ్రంబు, గాఁగ నెల్లప్రొద్దు మృ ♦ ష్టాన్న మొసఁగి
నిఖిలదేశములందు ♦ నిష్కళంకయశంబు, సుకృతంబుఁ గాంచెను ♦ సుస్థిరముగ
నట్టిశాయనమంత్రీంద్రుఁ ♦ డంచితముగ, లక్షణాన్విత యగునట్టి ♦ లక్ష్మియన్న
యబల నుద్వాహమై యామృ ♦ గాయతాక్షి, (యందు?) జనవినుత బాపమంత్రి
శేఖ ♦ తనయుఁ గాంచె. (?) 63

ఉ. పావనసత్యశీలుఁ డగు ♦ పాపడిసోమనమంత్రిధర్మవాం
ఛావిమలాత్ముఁ డై వెలసి ♦ శక్రమయన్నవధూటియందు నా

ర్యావరసత్కృపామహిమ ♦ నాత్మజు నొకరుని గాంచి గాంచన
గ్రావసమానధైర్యగుణ ♦ గణ్యుని సోమనమంత్రిచంద్రునిన్. 64

సీ. తన మేని చెలువమం ♦ తయును నాశ్రితులైన, బుధులపై నిగుడుచూ ♦ పులనె యుంచి
తన శుభ్రకాంతి యం ♦ తయు దిగంతములందుఁ, దులలేక వెలయుకీ ♦ ర్తులనె యుంచి
తనకళంకత్వ మం ♦ తయు గర్వతానేక, ఖలమంత్రిజనులచి ♦ త్తముల నుంచి
తనసుధాయోగ మం ♦ తయు సభాస్థలులందు, విలసిల్లుమధురసూ ♦ క్తులనె యుంచి
నిత్యపరిపూర్ణుఁ డై యుండు యువ ♦ నీస్థలమున, వినుతి గనుసోమనామంబు ♦ విడువ కుదయ
మందినసుధాంశుఁ డే యితఁ ♦ డని నుతించు, మానవశ్రేణియా సోమ ♦ మంత్రిఁ గాంచి.

సీ. మరువు తెప్పటఁ గన్న ♦ నొరులనీయది గల్గ, నాశ్రితులను బ్రోచు ♦ నట్టివేళ
కినుక యొప్పటనైనఁ ♦ జెనకనీ యది గల్గ, దభవుసేవ యొనర్చు ♦ నట్టివేళ
నస్పృత మొప్పటనైనఁ ♦ జొనుపనీ యది గల్గ, దవనీసురుల మెచ్చు ♦ నట్టివేళ
కరుణ యొకింతైనఁ ♦ గలుగనీ యది గల్గ, దెంచి శత్రువుల దం ♦ డించువేళ
యెంత సమయజ్ఞుఁ డితఁ డంచు ♦ నెంచు విబుధ, వర్గము లనారతము ఘన ♦ భర్గచరణ
దుర్గమధ్యానకలనాని ♦ సర్గశైవ, మార్గచరుఁ డగుసోమనా ♦ మాత్యవరుని. 66

ఉ. ఆమహనీయకీర్తినిధి ♦ యాన్వయవార్ధికిఁ బూర్ణచంద్రుఁడౌ
సోమనమంత్రి సత్వగుణ ♦ శోభనుఁ డర్వర పారిజాతములన్
బ్రేమను బెండ్లియాడె జన ♦ బృందము లౌనని మెచ్చ శాంతలి
లామహి పేరమాంబయును ♦ లక్ష్మియు నన్న గుణాభిరామలన్. 67

సీ. సోమనామాత్యుఁ డా ♦ సుందరీరత్నము, లందు నగ్రవధూటి ♦ యిందువదన
నాతపుణ్యచరిత్ర ♦ పేరమాంబా నామ, విఖ్యాతి గనునట్టి ♦ వెలఁది యందు
బసవనమంత్రీంద్రు ♦ బంధురగుణశీలు, సుగుణవిశ్రుతు నొకరు ♦ సుతునిఁ గాంచె
నతఁడు పౌరుషశాలి ♦ యై నందపురమున, భూవరాగ్రణి కృష్ణ ♦ దేవునొద్ద
మంత్రియై కార్యదక్షతా ♦ మహిమచేత, దిక్కులను గల్గు రాజమం ♦ త్రివర్గంబు
నిచ్చలును బ్రస్తుతింపఁగ ♦ నచ్చమైన, విజయవిస్ఫూర్తి నెలకొని ♦ నెరయఁజేసి. 68

ఉ. అసదృశ సద్గుణోదయున ♦ మగ్రిమచేఁ గనుపట్టినట్టి యా
బసవన పేరమాంబ యను ♦ భామిని యందును గాంచె సర్వభూ
మిసుమగుడైన(యట్టి) పెద ♦ వేంకన సోమనమంత్రి సద్గుణ
భ్యసనుఁడు చిన్న వెంకనయు ♦ నన్న కుమారుల దానశూరులన్ 69

గీ. శ్రీమహితు జైనవారిలో ♦ సోమమంత్రి, గౌరమాంబాసమాఖ్యయౌ ♦ కాంతయందుఁ
మల్లనామాత్యుఁ డనుకుమా ♦ రకుని గనిరొ, సాధ్యులు నుతింప సఖివృద్ధి ♦ నందనతఁ డపా

సీ. నీతిజ్ఞుఁ డైనమా ♦ తాతసోమనమంత్రి, వర్యుఁడు తెండ్రి ♦ భాగ్యమైన
ప్రణుతపాతివ్రత్యాది ♦ పావనసద్గుణ, లక్ష్మిలక్ష్మీనాము ♦ లలనయుండు
మాతండ్రి యైనట్టి ♦ మేరుశైలసమాన, నియత స్థైర్యుఁడు పెద ♦ నీలమంత్రి
యభినవపంచసా ♦ యకసముంచితరూప, లావణ్యనిధి పిన ♦ నీలమంత్రి
యన్న నందనయుగళంబు ♦ నమృతవార్ధి, యఖిలసంతోషకరచంద్ర ♦ [illegible]
బూర్ణచంద్రుని (నకల్ప) ♦ భూరుహంబు, గాంచినట్టి తెలుంగున ♦ గాంచియలరె.

గీ. అందగ్రజుండు భువనా, నందప్రదవితరణాది ♦ సద్గుణమణి
సందోహవారినిధి యలు, వొందును పెదనీలమంత్రి ♦ యార్యస్తుతుఁ డై.

సీ. కరము లెప్పుడు శుభా ♦ కరములౌ నిష్కళంక, శంకరాంఘ్రిసేవయా ♦ [illegible] చేతఁ
బదము లెప్పుడు సౌఖ్య ♦ పదములౌ గౌరీశ, సదనయాత్రలు [illegible] ♦ [illegible] చేత
శ్రుతు లెప్పు డధికవి ♦ శ్రుతులౌ శశాంకశే, ఖరకథాకర్ణనా ♦ [illegible] చేత
మతు లెప్పుడును సౌఖ్య ♦ మతులౌ లలాటలో, చనమూర్తిభావనా ♦ [illegible] చేత
నింతశివభక్తుఁ డీధాత్రి ♦ నెవ్వఁడనుచుఁ బ్రణుతి సేయుదురౌ బుధ ♦ ప్రవరులు పెన
*మల్లవంశాబ్ధిసోమయా ♦ మాత్యమణికి, మారరత్నంబు పెదనీల ♦ మంత్రివరుని.

సీ. ఇతఁ డర్థిజనముల ♦ కిచ్చుచో నలకల్ప, భూజమైనను సరి ♦ బోలఁగల దె?
యితఁడు భాషించుచో ♦ ప్రతివాది యైనచో, శేషాహియైన భా ♦ షింపఁగలఁ డె
యితఁడు కార్యంబులూ ♦ హించుచో గురుఁడైనఁ, జింతించి ప్రత్యూహ ♦ సేయఁగలఁ డె
యితఁడు శాత్రవకోటి ♦ కెదురుచో భీమరంబు, గలవాఁడు నెదిరింపఁ ♦ దలఁపఁగలఁ డె
అనుచుఁ దనవాఙ్మనీషాది ♦ యమితశౌర్య, ఘనత వీక్షించి జనులెల్ల ♦ వినుతి సేయఁ
గీర్తిఁ గాంచెను భాగ్యవి ♦ స్ఫూర్తిచేత, మహితసుగుణాళి పెదనీల ♦ మంత్రిమౌళి.

సీ. ఆప్తబాంధవులట్ల ♦ యతులితప్రేమపా, త్రను లర్థిజను లే ♦ ధానమణికి
నాప్తసంభవులట్ల [illegible] దరణీయులౌ, శ్రీశివవిప్రులే మంత్రి ♦ శేఖరునకు
శాశ్వతధనమట్ల ♦ సంగ్రాహ్యము యశో, ధన మేమమాత్యున ♦ కీసమునకుఁ
గడునలక్ష్యములు నూ ♦ త్నప్రమశకములట్ల, శాత్రవశ్రేణి లే ♦ సచివవరున

* పెనుపల్లెయని కనఁబడుచున్నను 'మ' కార మిచ్చట యతిస్థానమునందుండు
పెనుమల్లవారనుటయే యుచితమా ?

వఱలెడు కీర్తుల విలసిల్లు ♦ నద్రిజాధి, నాథపదపంకరుహపూజ ♦ నాపఱండు
సోమమంత్రీంద్రసుతుఁడౌను ని ♦ శ్శీమగుణని, ధాన మగు పెదనీలప్ర ♦ ధానమౌళి.73

సీ. పృథుతేజుఁ డైనయా ♦ పెదనీలమంత్రీంద్రుఁ, డమితకీర్తివిశాలి ♦ యాతుకూరి
కాళయామాత్యుండు ♦ కమనీయసుగుణభూ, షణ యైనసూరప ♦ సాధ్వియందుఁ
గాంచినకన్యను ♦ దంచితకీర్తిస, మగ్రుండు మాపతి ♦ (మంత్రి?) మౌళి
తనసోదరుండు గాఁ ♦ దనరునుత్తమసాధ్వి, సకలభాగ్యములకు ♦ జన్మవసతి
నన్నదానాద్యనేకక ♦ ళ్యాణజనక, సద్గుణంబులకెల్ల నా ♦ స్థానజగతి
నన్నపూర్ణసమాఖ్య రాఁ ♦ దట్టివనితఁ, బరిణయంబయ్యె నధికవై ♦ భవముతోడ.

సీ. తనప్రాణవిభుఁడు పం♦క్తిగ్రీవుఁడయ్యె ప్రియాజ్ఞ యౌ, దలధరించుట సద్వ్ర ♦ తంబుగాఁగ
నతిథికోటులకు మృ ♦ ష్టాన్నదానంబు(తా) సలుపుయత్నమె దిన ♦ చర్యగాఁగ
తనగుణోన్నతి బంధు ♦ జనులు వర్ణింపఁగ, ల్గినకీర్తియే మూల ♦ ధనముగాఁగ
సుతుల వైఖరి నిజా ♦ శ్రితులను రక్షించు, కారుణ్యమే నిస ♦ ర్గంబుగాఁగ
వెలయుఁ బూర్వపతివ్రతా ♦ తిలకములకు, సాటి యౌనని బుధజనుల్ ♦ సంతసింప
వినయసంరక్షణక్రియా ♦ నూనసంత, తాదరోదయపరిపూర్ణ ♦ యన్నపూర్ణ. 75

గీ. నీతిబలశాలి యాపెద ♦ నీలమంత్రి, పుత్రకులఁ గాంచె నయ్యన్న ♦ పూర్ణయందు
సుగుణవిశ్రుతుఁ డగునిన్ను ♦ సోమమంత్రి, సత్యసంధుని లచ్చయా ♦ మాత్యవరుని

క. అం దగ్రజుఁడవు నీవు న, వేందుకళాభరణభక్తి ♦ పాలననిత్యా
నందనిజమానసుఁడవై, యుండెదవు శుభంబు సోమ ♦ నామాత్యమణీ. 77

సీ. ఆంజనేయునిలీల ♦ నధిపతికార్యంబు, నీతిబలంబున ♦ నిర్వహింపఁ
గార్యదక్షతచేతఁ ♦ గడుమాటనేర్పున, యవనేశ్వరుని చెల్మి ♦ యాచరింప
వినయమై పొందుచే ♦ సినయట్టిమన్నెభూ, పాలవర్గములకు ♦ మేలుఁగూర్ప
వైరించినట్టిభూ ♦ వరులగర్వస్ఫూర్తి, యాహవాగ్రంబున ♦ నపనయింపఁ
జతురత వహించితివి(ర) యా♦శ్చర్యకరము, నీదు బుద్ధివిశేషంబు ♦ నిర్ణయింప (?)
మదనసమగాత్ర పెదనీల ♦ మంత్రిపుత్ర, మహితకీర్తినిధాన సో ♦ మప్రధాన.78

సీ. పంథ్యాదు లైనట్టి ♦ సద్గుణంబులయందుఁ, గలుగువిశేషముల్ ♦ గనఁగ నేర్చు
సాధుదానాదిక ♦ చతురుపాయప్రయో, గంబులసమయముల్ ♦ గనఁగ నేర్చు
నిటువురకే కాని ♦ యంతరుల కెఱుఁగంగ, రానిమంత్రంబు సం ♦ రక్ష నేర్చు
నొరులు గావించుమా ♦ యోపాయము లెఱింగి, ప్రతికార మొనరింప ♦ బ్రౌఢి నేర్చు

మంత్రికర్తములకు శిఖా ♦ మణి యితండౌ, యనుచు వర్ణింతు [illegible] ♦ [illegible]
వినుతగుణహార ♦ శివనీలవరకుమార, ధైర్యకుధరేంద్ర ♦ సోమసంప్రదాన [illegible]. ॥

సీ. పరమవిశ్వాససం ♦ భరితచిత్తంబుచే, గురుని గాంతువు చంద్ర ♦ [illegible]
[illegible] ♦ దరముచే సకలార్థి, జనులఁ గాంతువు బుధ ♦ [illegible]
వేదశాస్త్రాదిక ♦ విద్యాదిరతుఁ జూ, సురులఁ గాంతువు దేవ ♦ [illegible]
[illegible] ♦ తారాతినృపమంత్రి, గణము గాంతువు చిన్న ♦ [illegible]
[illegible] ♦ నిర్ణయించి, వర్ణనము చేసి యానంద ♦ [illegible]
[illegible] రాజ్యులురాజస ♦ భాగ్యములను, మగ్రసుగుణనిధానసో ♦ మప్రధాన. ॥

సీ. జయవాటికాపుర ♦ శ్రీయి యైనదుర్గాంబ, కృపఁ గాంచె నీనృపా ♦ [illegible]
మాధవవర్మకు ♦ మాధవోత్తమవంశ, భూషణుండయ్యె నే ♦ భూభుజుండు
[illegible] ♦ కరమన్నెసులుతాను, బిరుదంబు వూనె నే ♦ [illegible]
[illegible] ♦ శాత్రవకీర్తి యొనరించు, నతిదానశూరుఁ డే ♦ [illegible]
[illegible] ♦ వూనపమాటి, తమ్మభూపాలసునిపల్లు ♦ [illegible]
మంత్రి[illegible] ♦ మయకటాక్ష, మహిమఁ గాంచితివయ్యా [illegible] ♦ [illegible]

సీ. [illegible] ♦ దేవరవంశసం, భవుఁడు భీమయరాయ ♦ మంత్రి[illegible]
[illegible] ♦ నారమ్మ యనుధర్మ, సతియందుఁ గాంచిన ♦ [illegible]
యన్నమ్మయన్నక ♦ న్యను సుపుత్రిమరాజు, శంభుఁడు [illegible] ♦ [illegible]
సతియందుఁ గాంచిన ♦ యతివలక్ష్మిదేవి, యనుపుణ్యసాధ్వి స ♦ [illegible]
[illegible] ♦ పద్మముఖులఁ, బర్వతేంద్రసుమారి ♦ [illegible]
మహితభక్తినిధాన సో ♦ మప్రధాన.   *   *   *

సీ. [illegible] ♦ ణములకంటెను సత్య, ణముతె యుత్తమ[illegible] ♦ [illegible]
[illegible] ♦ సద్వ్రతంబులకన్న, పతిభక్తియే ఘన ♦ వ్రతము[illegible]
[illegible]సుతమిత్ర ♦ బంధులకన్న న, త్యాగతుతే ముఖ్య ♦ [illegible]
[illegible] ♦ దానాళికన్నని, త్యాన్నదానమె మహా ♦ దానముగను
నిఖిలబాంధవజనవర్గ ♦ నీయసాధు, వర్తనంబులచే సాధు ♦ కీర్తిఁ గాంచె
[illegible] ♦ యమ్మనాఖ్య, మానినీమణి సోమప్ర ♦ ధానసచివ.

సీ. [illegible] ♦ హృదయేశపదపద్మ, భావనంబున నిత్య ♦ [illegible]
[illegible] ♦ సూనృతతుల్యాప్త, భాషితంబులె చెలి ♦ భాషితంబు

తే నాతిశయసమున ♦ బినరతుకదయూ, వితుణంబులచారు ♦ లక్షణంబు
తేజాలహస్తంబు ♦ లిష్టాన్నతోషిత, బహుభూసురము తోట ♦ భాసురంబు
భూనుతసమాఖ్య గాంచున ♦ పుణ్యసాధ్వి, శాంతవర్తనమునధరా ♦ చంద్రవదన
రీతి విఖ్యాతిఁగన్న నీ ♦ రెండవసతి, శ్రీలసద్గుణకోటిల ♦ క్ష్మివధూటి. 84

. ఆర్యనుతవీరియుంటు నీ ♦ యగ్రిభాగ్య, మైనయన్నమ్మ దేవియం ♦ దధిక తేజు
నందనునిఁ గాంచితివి జనా ♦ నందకరుని, నీలమంత్రీంద్రు చాతేందు ♦ విభవిలాసు. 85

.. నీజనకుఁ డైనయారాచె ♦ నీలమంత్రి, యనుజుఁ డనవద్యదానవి ♦ ద్యాఘనుండు
నీలకంఠపదార్చనా ♦ నిరుపమపుణ్య, శీలతపస్సిద్ధిగను పెన ♦ నీలమంత్రి. 86

సీ. తనకార్యపరతా ♦ ఘనత దయేలినయట్టి, మహాపురాజ్యశ్రీస ♦ మగ్రుఁ జేయుఁ
జనకాన్వవాయగర్వ ♦ మునవమాన్ష తరుఁ డగు, శత్రువైన సుమిత్రు ♦ జననిఁ జేయుఁ
దనమంత్రి మెవ్వరుఁ ♦ గనలేకయుండంగ, నొరులమంత్రరహస్య ♦ మూహ సేయుఁ
దనబలస్ఫూర్తియు ♦ తయుం నజేయముగాఁగ, నొరులమాక జయించు ♦ యుక్తి సేయు
నిత్యుఁడు కడుచతురుండంచు ♦ నెల్లజనులు, సంతసింపంగ ఘనకీర్తి ♦ సంగ్రహించె
శుభగుణాఢ్యుండు పెసుమళ్ళ ♦ సోమమంత్రి, తనయుఁ డగుపిననీలప్ర ♦ ధానమౌళి. 87

సీ. చెప్పులయందు దప్పులు ♦ చిలికింపఁ జాలుశ, య్యాకునపుండానంద ♦ మందువారు
పదవాక్యవిభజన ♦ ప్రౌఢకెంతయు సంత, సిలి శిరఃకంపంబు ♦ సేయువారు
వితతనానారస ♦ చితము లైకనుపట్టు, నుచ్చారణములకు ♦ మెచ్చువారు
నర్థంబు వివరించి ♦ నట్లుగాఁ దెలియంగఁ, బలుకుట కెంతైన ♦ న(ల)లరువారు
నగుచు సభ్యులు దొరగండ ♦ నాంధ్రభాష, నమరుభారతభాగవ ♦ తాదులయిన
కృతులు చదివెడుఘనచను ♦ కృతులు సెరపు, సుందరీపంచబాణుఁడు ♦ సోమమంత్రి
మణికుమారుండు పిననీల ♦ మంత్రిఘనుఁడు. 88

సీ. జీమూతఖచరతా ♦ చేష్ట మాన్పినవేల్పు, చేసిచేతులప్రభా ♦ భాసురుండు
తేజస్సై పగప్రాను ♦ తేజరిల్లెనపెద్ద, రేలయందును విహా ♦ రించుఘనుఁడు
భువనంబు లేలున ♦ ద్భుతకరైశ్వర్యుండు, నిలుచు టెక్కడ లేని ♦ బలయుతుండు
చంద్రపాలనమహో ♦ త్సాహసమగ్రుండు, చిగురువాల్దొరను గె ♦ ల్చినవిభుండు
నాల్గుదిక్కులఁగల మేది ♦ నీ(1)(శ్వరుల) నాథ, సకలసత్రాంతమును బ్రకా ♦ శరబునొందు
చంచలవిలోచనానన ♦ పంచశరస, మాన పెసుమళ్ళ పిననీల ♦ మంత్రికీర్తి. 89

(1) "ఎత్తునేత్యాదిపాదవిశ్రమభంగః," అని లేఖకుఁడుమూలమున వ్రాసెను.

సీ. ఘనసన్నృపతియే యెఱుఁగు నమ్మంత్రిశేఖరునీతివిద్యాలి గొగనంబు
నిఖిలవిద్వత్కవీంద్రాళియే యెఱుఁగు నా, సచివావతంసుని వచనపుష్టి
నిఃకవ్యకాముఁడౌ హరుఁడేయెఱుఁగు నా ప్రధానేంద్రుని శ్వాలంబనమును
యిలఁ గల్గునర్థులే యెఱుఁగుదు రయ్యమాత్యవరేణ్యుని త్యాగసంపదను
జయము కని మేలెఱింగి నిశ్శంకరీతి, కలరి పతివ్రతాకాము ప్రోవ
మహితలంబున పినసీలమంత్రిమహిమ, ప్రస్తుతింపంగఁ దగు నవిశ్వాసమునకు.

క. ఘనుఁడు చినసీలమంత్రిశేఖరుఁడు సకల, జనులకును గారవ్యుఁడై ప్రకాశించు నాత్మజనకుండు సోమాఖ్యుఁడై నకతన, నతఁడు సౌమ్యతఁ గాంచుకుమారుం. 91

క. అతఁడు కరిబసవనామాఖ్యుఁడౌ జ్ఞపా, ఖ్యానవనితయందుఁ గాంచినట్టి
జాపమాఖ్యాసాధ్విఁ బరిణయంబయ్యె నా, చిన్నసీలమంత్రిశేఖరుండు.

సీ. భక్తియుక్తంబుగాఁ బతిసేవ సేయుటే, దంజువానికిఁ బరమవ్రతంబు
వినయదాక్షిణ్యవివేకతమాదులే, సాధ్వీమతల్లికి సహజగుణము
లన్నదానంబుచే నతిథివర్గముఁ బ్రోచు, ఘనతయే పతికి సంకల్పితార్థ
మత్యంతమృదులసత్యప్రియభాషణ, ప్రాప్తియే యింతికి భవ్యవిద్య
యవ్వధూమణి సకలభాగ్యైకవసతి, సుభయకులపావని యనంగ మహితకీర్తిఁ గాంచెను భర్త్రైకవర్తనమున, భవ్యగుణకోటి జాపమాంబాసతి. 92

ఉ. పాదచరణార్చనానిపుణుఁడౌ చినసీలయమంత్రిసద్గుణో
త్తరనిధి జాపమాఖ్యవనితామణియందునఁ గాంచెఁ బుత్రిలన్
సుచరిత్రవైభవుఁడు సోమనమంత్రియు సుందరీమణీ
హారుఁ డగుభాస్కరుండు బసవన్నయు నన్నగుణాభిరాములన్. 93

క. అందు ప్రథముండు. 94

సీ. పార్వతీశ్వరపాదపంకేజయుగపూజ, నాసక్తుఁ డయ్యె బాల్యంబునందు
నవితర్ద్జుఁడై భక్తి నిచయవాంఛితములి, య్యఁగ నేర్చెఁ జిఱుతప్రాయంబునందు
వివిధకావ్యపురాణవిజ్ఞానమున మహోన్నతుఁడయ్యెఁ దగఁ జిన్నతనమునందు
శాస్త్రవేదిశ్రేష్ఠాన బహుకార్యదక్షుఁడై, విలసిల్లెఁ గౌమారవేళయందు
నతఁడు భాగ్యాతిశయవంతుఁడౌచు మాడ, నను దుఁ బ్రస్తుతిసేయఁగ నార్యజనులు
శ్రీకరగుణాభిరాము నీచిన్నసీల, మంత్రిశేఖరసోమనామాత్యవరుని. 95

సీ. శ్యాత్ఘనంబుచే నర్థ మార్జించుటే కాని, మెచ్చి విద్యలవారి కిచ్చునంతు

భూనాథునమున్నతిం ♦ బున వసించుటయెల్ల, హితులకార్యము నిర్వ ♦ హించుకొఱకు
బహుధర్మశాస్త్రముల్ ♦ పఠియించుటెల్ల నా, రీతులెల్లను సాద ♦ రించుకొఱకె
సజ్జనసాంగత్య ♦ సౌఖ్యంబు గనుటయెల్ల, సద్గుణాభ్యాసంబు ♦ జలుపుకొఱకె
కాంచనధరయందు నున్న ♦ ఖ్యాతిఁ గనిరి, మంత్రిరత్నంబు పినసిల ♦ మంత్రియుండు
పాత్రభవధురంధరుం డుసి ♦ పరిబలగర్వ, బహుతిమిరభాస్కరుం డైన ♦ భాస్కరుండు.

జనవాయకాస్థాన ♦ జనులెల్ల మెత్తురే, మంత్రికందర్పుని ♦ మాటనేర్పు
జగతి యాచకులు ప్ర ♦ శంస సేయుదు రేయు, మాత్యునిదాతృత ♦ మహితకీర్తి
విద్వజ్జనశ్రేణి ♦ వినుతి గావింతురే, సచివాగ్రగణ్యుని ♦ సదువుపెక్కు
శాస్త్యవతులు వి ♦ శ్రమము నిల్పుదు రేపు, భావరత్నంబు సౌం ♦ దర్యమహిమ
యతుఁడు కీర్తింతు రిం ♦ గంతములను, నంతస్సద్గుణాభ్యాస్య ♦ వంతుఁ డగుచుఁ
గణుతికెక్కెంత్రిమాన స ♦ గర్వతిమిర భారనవభాస్కరుం డైన ♦ భాస్కరుండు. 98

ఆభాస్కరునకుఁ జన్మించుఁడు, మా భామరమణపద ప ♦ ద్మాంచితభక్తి
శ్రీభావిత కమనీయు, పాత్రుఁ డగు బసవమంత్రి ♦ రత్నం బలరున్. 99

అనవద్య పార్వతీశ్వరద ♦ యాపరిపూర్ణకటాక్షవైభవో
ల్లసనముచేత సర్వదిశ ♦ లందును గీర్తి ప్రకాశమందఁగా
రసికులు మెచ్చఁగాఁ దగిన ♦ రమ్యవచోమహిమంబుఁ బూనుచున్
బసవనమంత్రిశేఖరుఁడు ♦ భాగ్యవిశేషము నందు నిచ్చలున్. 100

అమితసుగుణభాగ్య యంబ్టియ ♦ న్వాయము నందు, నమృతవార్ధిఁ జంద్రుఁడ ♦ వలె జనించి
నాఁడె వటుఁ గాన మిగుల న ♦ న్నతి వహింప, దలయ నీచేత బుధలోక ♦ వర్ణనగుచు.

కావున సత్కవీశ్వరుఁడ ♦ కావ్యము నీ వొనరించి శైలక
న్యావిభుఁ డైనదేవున ♦ కర్పణ సేసితివేని నీయశ
శ్శ్రీవిభవంబు చాల వి ♦ శిష్టమునుండు సమస్తదిక్కులన్
భూవరవర్ణనీయగుణ ♦ భూషణ సోమనమంత్రిశేఖరా. 102

అనుచు భక్తాపరు లందఱు, వినయంబునఁ బల్కినట్టి ♦ విశదోక్తులచే
మనమున నత్యానందము, గని యిట్లు వహించితిన్ బ్రి ♦ యాతబుద్ధిన్. 103

మును నామనంబున ♦ జనియించె నొకకొన్ని, కావ్యంబు రచియింప ♦ గోరికంబు
పరను లైనట్టియా ♦ పద్యాలపలుకులా, గ్యములకందంబున ♦ నట్టిదయ్యె
స్కాంధపురాణంబు ♦ నందు బ్రహ్మోత్తర, ఖండంబునందు వి ♦ ఖ్యాతమైన
సీమంతినీనామ ♦ సీమంతినీమణి, చారిత్ర మాంధ్రభా ♦ షను రచింప

[illegible] పుణ్యక్షేత్ర ♦ తాగ్రభూమి, యందు భ్రమరాంబతో గూడ ♦ నలరు [illegible]
[illegible] ♦ మర్పణంబు, సేసిన సమస్తశుభములు ♦ [illegible] ౧౦౪

సమ్యాంతములు

[illegible] ను, కేశవాదీశముఖ్య ♦ గీర్వాణనికా
[illegible] సారని, వేశశ్రీమల్లికార్జు ♦ విస్తారునకున్. 1
[illegible] జగ, జ్జాలునకున్ గళితశరణ ♦ శరణాగతర
[illegible] లునకున్, వాలామాలచర్వణశ్రీ ♦ యాలోలునకున్. 2
[illegible] రబల, సామగ్రియుతమహాగ్రి ♦ సంగ్రామునకున్
[illegible] బాంధవాయుత, ధామునకున్ మకుటగతసు ♦ ధాధామునకున్ 3
[illegible] ధరణని, వర్ధనకు సమస్తభక్త ♦ జనపరిభూత
[illegible] తాసుర, వర్ధనకు బ్రికృష్టయోగి ♦ వరమార్గునకున్. 4
[illegible] శ్రీమరాంబా, మ్యగనయనావదనకమల ♦ హితదినమణికిన్
[illegible] రణ, త్రిగుణికిమల్లేశ్వరాఖ్య ♦ దేవాగ్రణికిన్. 5



1. [illegible] భక్తిపూర్వకంబుగా సాసమర్పింపం బూనిన సీమంతినీక [illegible]
[illegible] మహాప్రబంధంబునకుం గథాక్రమం బెట్టిదనిన.
2. [illegible] పవిమల హృదయారవింద ♦ పావన [illegible]
[illegible] నానావిధ, పవనము నైమిశవనంబు ♦ జగతిన్ వెలయున్. 105
3. [illegible] చప్రుల యానలం గన్న, సుతలాజి గణనక ♦ చోటు [illegible]
[illegible] ♦ బ్రవ్వంబు పమకూర్చ, సురభిసంతాన మై ♦ చోటం దర [illegible]
[illegible] ♦ హారీఠవాణీ సతీ, స్ఫుటనాట్య రచన కే ♦ చోట ఘనము
[illegible] ♦ సిన జగద్రితయుఖ్యా, సుర తీర్థ సమితి యి ♦ చోట పమగ్ర
[illegible] ♦ యుండ రాశి, ధాన కల్యాణ సంగతో ♦ దార చరిత
[illegible] ♦ సిద్ధ మునిక, రణ్య మైనట్టి నైమిశా ♦ రణ్య మమరు. 106

సీ. తొలుబల్కు నునుబల్కు తొలుబల్కులను పల్కు, పాలుపుగుత్తైన చిల్క ప్రోడ లటట
పరసంపు బనుల యోప సరసంపు జగతి మా, కలు గూడు చిరుత కో కిలములటట
తపమందు నాముచ్చ తపమందు నెందఱ, నిలుదు జాల కురంగ నికర మటట
పారజూపు యంత మనో హర నామ నియమంబు, వాటించు గోవత్స కోటి యటట
కరుణాళపు తరుణాముల పత్రికలను వలను, మీఱు వివిధాశయంబుల తీరు లెడిత
గడుపఁ గడు పావధూకర నుమవృచుందు, చిన్ని ప్రాయంపు శారికా శ్రేణి యటట.

గీ. తపమునఁ గ్రాంతమును దూర గమను సేయ, జనులకుఁ బ్రబోధ మొనరింపఁ జాలునిందు
మునులు గలుగంగ మీకేటి కనిన రీతి, తరణి కిరణము లరికట్టెఁ దరువులటట.

ఉ. మునులు నిజాంతరంగముల మోహక యుండు నదల్చినన్ భయం
బున శరణంబు నొందిన య మున్నత రాగము బల్ల పద్యలం
బున ధరియించి యందుఁ గుజ ములే చిర జెందెనో వాతపోత ఖే
లన ఘన కైతవంబున జ లాదల భావము నొందు చుండెడిన్. 109

ఉ. తనయుల లోన భేద రహి తంబుగ బెంచిన లేటిపిల్లలన్
గనుఁగొని యందు మానిజన కాంతలు మోములు ముద్దులాడువా
రి నయన శాంతమ్యవృఁ బ తిశుకఁ జూపుల తెంచెఁ గాని య
య్యనఁ దమమోములందు వారి గాంకతఁ దెల్ప ప్రకారమయ్యెడున్. 110

సీ. జరఠ మార్జాలి మీ సముల నుయ్యల లూఁగ, శైశవ క్రాంత మూషక కులంబు
కేకి పింఛచ్ఛాయ కేలికా యానంబు, గడుపు శాలిక భుజంగ వ్రజంబు
జాలెంత పులుల చ న్నాల యానలు గని, వర్తించు తరుణ గో వత్స రాజి
వికటంపు తిలిసోటి మొకముల మూకతోఁ, జెనలాడు వేదండ శిశు గణంబు
జే.. నివాసముల(యందు) పెండ్లి పెద్ద, 1 తనము గావించు వాయసాంగనల
[గమియూ
సహజ వైరవికారంబు సడల జేయు, మునుల మహిమంబుఁ దెలుపు న ట్వన
[మునంబు.

సీ. దేవపూజలఁ బూలు తెచ్చు బాలల కరం, బుల తోడఁ బల్లవం బులకె కాని
వరహవ్య పాచికా దరహాస రుచులతో, సురగవి క్షీర ధో చులకె కాని
ఖతలఁ బోషించు వి లాసినీ తతి రుచం, బులతోడ జలకుంభ ములకె కాని
గంగ తీర్థములాడు కాంతావితతి మొగం, బులతోడఁ బంకజం బులకె కాని

1 పెండ్లిపెద్ద (మూలము)

తోరితఁ బ్రకృతోద్భవితమున జో ♦ ధింపవచ్చు[1], రమణుల మనోజ్ఞ దృక్ప్ర ♦ సారములతో
లలిత భూమలతాంకురం ♦ బులకు కాని, కలహ మవ్వని సాక్షాత్ప్ర ♦ శాంతుఁ గాఁడు.

క. ఆనైమిశాఖ్య వనమున, మౌనీంద్రులు గలరు గిరిశు ♦ మానసపూజా
ధ్యానావధాన నిశ్చల, మానసు లసమాన సహజ ♦ మహిమ స్ఫురణన్. 113

ఉ. కామముఁ గెల్చి క్రోధపు వి ♦ కారము దూరముఁ జేసి లోభమున్
నామ మడంచి మోహ కల ♦ నం జెలియింపఁ దుటఁ జేసి దుర్మదో
ద్దామత మాన్చి మత్సరపు ♦ దారి జరింపక తత్త్వమార్గ ని
స్సీమ వివేకలీల విల ♦ సిల్లుదు రమ్మునిరాట్ప్రకాండముల్. 114

మ. సుమనోధర్మము పూని లోక విజగీ ♦ షుం డైన పంచేషునిన్
సుమనోధర్మమె పూని యప్పరమ మౌనుల్ ♦ గెల్వఁగా నోడి యం
త మనోజాతుఁడు దూలేఁడ ప్పగయులం ♦ తన్ చిత్ప్రవేశ్యంబు నే
ర్వముఁ దచ్చిత్తములందు ముక్తి యని ♦ తా వ్యాప్తి గల్పించెనన్. 115

క. వార లనవద్య విద్యో, దారులు శౌనకుఁడు ♦ దనకు నగ్రణి గా నా
నారూప కథా నిపుణ వ, చో రచనా ఖ్యాతుఁ డైన ♦ సూతుని గనిరే. 116

క. మాధవ చారిత్రములును, మాధవ నానా ప్రకార ♦ మహిమ విధము లు
గాథలు వినుచు సుమేధా, సాధారణలీల నొక ♦ ప్రసంగము వినిరే. 117

సీ. అశ్రాంత కథకళ్య తోడ నిట్లనిరి వినయ, మనయము నెంతేని సత్కృతి ♦ ఘనము
డంబు జనియింప నతిమేదు ♦ రంబులైన, సత్య మధుర వచోవిలా ♦ సములచేత.

ఉ. సూత! దయా సమేత! మృదు ♦ సూక్తి సుధారస పూర దానధా
రాతత దాన మానిత స ♦ మస్త మహీసుర మౌని జాల! నీ
చేత మనంబు నిర్మలముఁ ♦ జెందె విధూతము లయ్యెఁ బాపసం
ఘాతము లయ్యెఁ బుణ్యము ల ♦ గణ్యములై ఫలియించె నిత్యుఁ డన్. 119

గీ. హరి కథల్ వింటి మెన్నఁ బ ♦ ఖ్యములు గాఁగ, నాలకింపఁగఁ బడెఁగాఁ ♦ మాకు
నైనఁ దనియంగఁ జాల మిం ♦ తైనఁ గాని, నీ వచోమృత పూరంబుఁ ♦ [ద్రావుఁ]గొంత | కథలు

క. అటుఁ గావునఁ బావన మగు, నిటలాక్షుని చరిత మమృత ♦ నిధి సంస్ఫుర
ద్వ్యాట వాగ్వైఖరి నింకొ, క్కటి యానతి యిమ్ము దగిరెడుఁ ♦ గయి యాంగ నన్.

సీ. ప్రాఙ్జాత పాతకం ♦ బెడఁగా జరించునే, పార్వతీశ ధ్యాన ♦ పటిమఁ గాక

1 ధించుయబ్బు.

ఘోష గతాకీర్ణ ♦ కోపంబు లణఁగించి, పరిమార్చి నామ కీ ♦ ర్తనలఁ గాక
బహుళత రాజ్ఞ్యత్వ పా ♦ పము లోప మందించి, కంఠ సేవా కృత్య ♦ ఘనతఁ గాక
దుష్క్రియా ఘోర దుర్గా ♦ దురితంబు వాయించి, చిరతర ప్రకటంబు ♦ చేతఁ గాక
భవమునందు నిరంతర ♦ ద్భవము నందు, ఘోర కల్మష వారంబు ♦ దూర మగుచు
ఖండ్రి ఖండ ళిఖా రత్న ♦ దారు వరణ, శంభు సంభూత భక్తి మా ♦ ర్గమునఁ గాక.
౬. అవిరత శాస్త్రజ్ఞాన గా ♦ ఢాంధకార వికార, ఖేద నోదార నూ ♦ ర్యోదయంబు
జన్మ పారంపరీ ♦ సర్వ దుఃఖ్యాపహా, సంబంధ బంధాల ♦ జాల వారి
వారణాంతక పుర ♦ ద్వార నిరాఘాట, సుగ్గ నాగర కవా ♦ టాగ్రకంబు
ఘోర తామరస ముక్తి ♦ సురతా మితానంద, పర సుధా జనన మం ♦ దర నగంబు
ఘోర సంసార వారాశి ♦ పార భూమి, పాప విపిన కుఠా ♦ రము, భక్తి తల్ప
మనిశ మునిశత గీయ ♦ మానా రాజ, శర్వ భూషణ పవిత్ర ♦ కీర్తనంబు. 133
౭. అఖిల విద్యా నిధాన మ ♦ లైన శరన, వార తరిత్రావ్యత్వంబు శ ♦ ర్ణాంతరములఁ
జలిక విశ్వేష కోవము ♦ తోలఁగఁ జేసి, మమ్ముఁ గృతార్థులఁ జేయుమా ♦ మానివర్య
౮. వాడుఁ జెట్టె భక్తి మెచ్చున, వారునకు నేయు ప్రకటంబు ♦ లధిక ప్రియముల్
వాదు సేవా విధమ్మెట్టిది, వార భక్తుల చరిత మెట్టి ♦ యోగ్య వరింపా.
౯. అని శౌనకుఁ డాదిగఁ గల, ముని వర్యులు పలికినఁ బ్ర ♦ మోద విక పితా
నన కమల ములర మూతుం, డనిరుమిన్ వినయంబున గ్ర ♦ తాంజలి యగుచున్.
౧౦. ఓ మునివర్యులార పరిమ ♦ ర్నతి మీఁగ మీర లడిగి
స్వామికథా సుధానుభవ ♦ వాంఛ వహించుట యెల్ల నారయన్
మామక పూర్వ జన్మ శత ♦ మంగళ పుణ్య లతా వితాన ని
ష్పేమ ఫలోదయం బగుట ♦ చే లభియించిన మే లనందగున్.
౧౧. వారుని చరితంబు నిష్పంక ♦ యంబు గాఁగఁ, బలుక నాకు నమానిక ♦ ప్రకాశ భక్తి
జెలుకఁ బాలఁడు నాశక్తి ♦ నట్టి కాలఁది, నీను వివరింతు విపుల వి ♦ వేకులార.
సీ. ప్రియభక్త కోటిక ♦ భీష్టముల్ దయఁ జేయుఁ, గామధేనువు నీల ♦ కంధరుండు
పాదాశ్రిత శ్రేణికి ♦ బరిపాలనము సేయుఁ, గల్పభూజము చంద్రి ♦ ఖండమౌళి.
శరణాగతులకు సా ♦ మ్రాజ్యరిందు నిచ్చు, గల సిద్ధానంబు గం ♦ గా ధరుండు
సేవకా వళులకు ♦ సిరు లియ్యఁజాలు నిం, తామణి కరిశ ప ♦ దార్చితుండు
దీన సంరక్షణ క్రియా ♦ దీనతా న, మీన కేతన సుగ్రీవాద్రి ♦ విశ్వ భర్త
యస్మదాదేవు భజియించు ♦ నట్టి వారి, భాగ్యమెన్నఁగఁ దర మౌనె ♦ బ్రహ్మకైన

సీ. కాలకూట విషంబు ♦ కడిగిసి యంగుటం, బున జేయఁ బర్వ♦తంబు ఫలంబు
మృదు ఫలారి గావించి ♦ మేనితుం దలఁదంగఁ, గుసుమాయుధుఁడు నెపుడు ♦ గో
[పయుండె
కనకాచలేంద్రంబు ♦ కార్ముకంబుగఁ బంప, సారణ్య వేణు వా ♦ ఖాండలంబు
హుంకారమున గతా ♦ హంకారుగాఁ జేయు, భయదాంతకుఁడు దు♦ర్బల జనుండె
నిర్దయ కిరాత లూతా[1] ద ♦ నీధ జిష్య, రాజికి నొసంగు సర్వ ని♦ర్వాణ లక్ష్మి
యల్పతర మైన యర్ఘ కే♦యరసి చూడ, హరుని చారిత్ర మతి చిత్ర♦మయ్యెఁ గాక.

గీ. అమృతాపేక్ష నుడి నిల్పు♦నట్టి వారు, నరుని నామ జపంబుచే ♦ నలరు వారు
ద త్స్మరణ పూజనాసక్తిఁ ♦ దనరు వారు, జగతిఁ బ్రఖ్యాతి శివభక్త ♦ జన్యసేయ.

సీ. కలనైనఁ బరిహాస ♦ కలనైన నన్నృతంబు, నుడువ కుండఁ బ్రతిజ్ఞ ♦ నడుపు వారు
హృదయ వాక్కర్మంబు ♦ లేక రూపంబుగాఁ, జేసి దంభంబు వ♦ర్జించు వారు
తమయందు సర్వ భూ♦తవ్రాతముల యందు, సమ దృష్టి పాటింపఁ♦ జాలు వారు
కామంబు మొదలుగాఁ♦ గలుగు నాంతర రిపు, స్తోమంబు నెదిరించి ♦ త్రుంచు వారు
శివ సంతతుల క్రియా♦శివ వృత్తి, నలరు సహజ దయా దృష్టి♦ గలుగు వారు
శైవ కాచార నియతిచే♦ వలలు వారు, నద్రిజా నేతకును బ్రియం♦బైన వారు.

సీ. విశ్వ మంతయుఁ జార్వ♦తీశ్వ రాకారంబె, యంచు నిశ్చల బుద్ధి♦ నెంచు వారు
మహిత పంచాక్షరీ♦ మంత్ర రాజము దేశి, కాజ్ఞచే జపియించు ♦ నట్టి వారు
పరిభూత శక్రాది ♦ పద విభూతి విభూతి, యఖిలాంగముల యందు♦ నలరు వారు
భద్ర మూలము లైన♦ రుద్రాక్ష మాలికల్, భుజ మూలమున వేసఁ♦ బూను వారు
కాశికా సేతు కేదార♦ కాంచికాచి, దంబర శ్రీగిరీంద్రాది ♦ కంబు లైన
పుణ్య భూములు దర్శింపఁ♦ బోవు వారు, హరుని కరుణకుఁ బాత్రంబు♦ లైన వారు

గీ. శశిదినంబు త్రయోదశి♦ శైవరాత్రి, సోమ వారంబు మొదలు వి♦శ్రుతము లైన
సద్వ్రతంబుల నియమంబు♦ జరుపు వారు, మనసి జారాతిచే మెచ్చు♦ గొను వారు.

గీ. చంద్ర జూటుని ప్రేమ కా♦శ్రయము లైన, సద్వ్రతంబు లనంతంబు♦ జగతి యందు
వాని లోపలఁ దుహినాంశు♦ వాసరంబు, వరలు కైవల్య లక్ష్మి గృ♦హాంతరంబు.

సీ. విప్ర హింసన మహా♦వృజిన పర్వత గర్వ, హరణ నిశ్శంక వ♦జ్రాయుధంబు
ప్రకట సురాపాన♦ పాతక స్తోమ జాత, పాత నోద్భూత ప్ర♦భంజనంబు
గురుదార సంయోగ♦ ఘోర కల్మష పాశ, పాశ నోద్దార కం♦ఠీరవంబు

1 శినిపజన్య (మూలము)

జాంబూనద స్నేహసంబంధ జంబాల, సంకుల సోద్వేల (సార) జలము
నిత్య దుష్కర్మ నిరత సాంగత్య జనిత, ఘనతరాఘౌఘ నిబిడాంధకార నికర
జృంభణ స్తంభకరణ సంరంభ దివస, రాజ బింబంబు సోమ వాసర వ్రతంబు.

సీ. నిత్య వాణీ వధూ నృత్యకేళికా పూర్వ, రంగంబు సోమ వాసర వ్రతంబు
స్వర్గద్వారదేశ కవాట విఘాటన, రణికంబు సోమ వాసర వ్రతంబు
సకల భూవలయ సామ్రాజ్యరమా కటాక్ష సా, రస్యంబు సోమ వాసర వ్రతంబు
ప్రకటీకృతాంతక భ్రుకుటీ వికార ని, ర్దళనంబు సోమ వాసర వ్రతంబు
భావ సంభవ విజయ ప్రభావ సుజన, తా వర విధేయ ముక్తి కాంతావతంస
చిర పరీరంభ సంభ్రమ సౌఖ్య జృంభితాభి, రామ సుకృతంబు సోమవాసర వ్రతంబు.

ఉ. చంద్రుని వాసరంబునను జంద్ర కళాధరునిన్ దుషార శై
లేంద్ర సుతా సమేతు భజియింపఁగఁ గన్న మహాత్ముఁ డున్న దే
వేంద్రుని సాంద్ర వైభవము హెచ్చును మెచ్చఁడు సత్యలోక ని
స్తంద్ర నికేతనంబునకు దార్పఁడు చిత్తము నుత్తమోన్నతిన్.

మ. తపముల్ చేయును వేదశాస్త్ర బహుచింతా దాన స్నానోపవా
స పరత్వంబులు సేల మర్త్యునకుఁ గంజాతారి వారంబునం
దుపవాసం బొనరించి పంచముఖ సద్యోగీంద్ర సంభావ్య భ
వ్య పదాంభోరుహుఁ బూజ సేయఁ గల భాగ్యం బొక్కటే కల్గినన్.

i. ఇందు వారంబునందు ఖండేందుధరునిఁ, గొలుచు వేళఁ బ్రదోషంబు గూడెనేని
జారుతర కాంతి మీఱు సదావ వన్నె, కాంచనముతోడ రత్నంబు గదిసినట్లు.

ద. జగతి నతిప్రశంస గనఁజాలు సుధాంశుని వాసరంబునన్
బగలు భుజింప కంబురుహ బాంధవుఁ డస్తమయంబుఁ జెందినన్
నిగమ నికాయ గోచరుని నీలగళున్, గరుణా ప్రసన్నుఁ జె
న్నగు వివిధోపచార నిచయంబునఁ బూజ యొనర్పఁ గాఁ దగున్.

i. అమృతకరు వాసరము నపరాహ్ణ వేళ, హరునిఁ బూజించి భోజనం బాదరించి
మాపు భుజియింప కుండిన మానులార, సద్వ్రతము యందు రన్యపక్షంబునందు.

i. ఇందు వాసరమునను రాత్రిదివసంబు, భోజనము మాని హరు పదాంభోజ పూజ
చేసి మరునాఁడు పారణఁ జేసెనేని, సుత్తమోత్తమ మండ్రు శేఖరి వరయు.

---

1 కరటినాథం (మూలము)

క. కడుకీర్తికరమైన నీవ్రతము, మారూఢముగా నొనర్చు ◆ నసఘుని యందున్
గారుణ్యా భరము పూనును, గౌరీ రమణుండు ప్రముద ◆ కలితాత్ముండై.

గీ. క్రతుల శతకంబు సకల తీ◆ర్థముల సేవ, యర్థ దానంబులును మొద ◆ లైన వెల్ల
నిందు వాసరమునఁ బార్వ◆తీశు పూజ, యాదరించుట తోడఁ దు◆ల్యంబు గాదు.

క. అని సూతుఁడు బల్కిన న, మ్మునివరు లాశ్చర్యమున్ బ్ర◆మోదంబు మన
బునఁ బెనఁగొనఁగా నిట్లని, రనుపమ వినయోన్నతిన్ గృ◆తాంజలు లగుచున్.

మ. గిరి తనయా మనోహరుని ◆ కిన్ ప్రియమైన సుధా మయూఖ వా
సర మహిమంబుఁ జెప్పితి వ◆(సాధ్య)సుఖైక నిదాన మంచు నో
పురుష వరేణ్య యీవ్రతము◆ పూర్వ యుగంబున నెవ్వ రాదరిం
చి విధింపఁగాఁ దగియె◆ శ్రీకర మైన కృపా భరంబునన్.

గీ. అనవు డాసూతుఁ డిట్లను◆ ననఘులార, సోమ వార వ్రతంబు న◆స్తోక మహిమ
ప్రకటముగఁ జేయు నితిహాస◆ మొకటి గలదు, వినుఁడు వివరింతు దాని స◆విస్తరముగ.

శా. ఆర్యా జన్మ నివాస వింధ్య గిరి మ◆ధ్య క్షోణి భాగంబునం
దార్య శ్రేణికి నాశ్రయం బగుటచే◆ నన్వర్థ నామంబుతో
నార్యావర్త మనంగ దేశ మలరున్◆ హార్యాది దిక్పాల కై
శ్వర్య శ్రీ పరిహాస భాసుర గృహ◆స్థ వ్రాత సంకీర్ణమై.

సీ. నవ కుంకుమ పరిమా◆ళ వితాన చర సమీ, ర కిశోర చయ విహా◆ర క్రమంబు
జగదేక కలుష నా◆శన సుధాశన ధునీ, శోధు నీర తరంగ◆ సంగ మంబు
శాశిక మకుట ప్ర◆భా శితభాను స, చ్చంద్రికా సాంతత్య◆ సౌష్ఠవంబు
పద్మ స్వమానిత◆ సారంగ నాభికా, సార సౌరభ సము◆ద్గార మహిమ
మెప్పుడు తనయందు గలదని◆ యుత్తర దేశ, ఘనత హాసించుచుండున◆జ్జన పదంబు
పాంథ వనచర దమరికా◆ప్రకర వాల, జాత రుచి ధాళధళ్యంబు కైతవమున.

ఉ. అందు నమంద ధర్మ గుణ◆మందు మహా గృహమేధి బృంద మిం
పొంద గృహాంగణాంతిక ప◆ముత్కరమున్ గని సేదఁ దేర్చు నా
నందము చిత్ర మౌను నిజ◆సౌధ పరంపర గల్గు నీడలం
జెందిన ఖేచ రోత్కరము◆ సేదలు దేర్చు ప్రకార మెన్నఁగన్.

చ. సరస కురంగ నాభి యని◆శంబు నలంచెను మంద యానలం
దురుజుల కేళికా నిరతి◆ నొందఁగ గంగ, పతంగ కన్యకా

(క◆సుఖైక) మూలము.

ర్షుక మను పేరుఁ దనంబునను ♦ పంక్తియ మఱియుఁ దదీయ కీర్తి వి
స్ఫురణము గూడి రెండటి యయ♦శో విసరంబు వహించె నే యనన్.

ఉ. ఆనుపమానీయ దేశ మని ♦ యాశన పార విలాసి కాశికా
స్వామిని గొఁగలించుటకు ♦ పంశయ మొందు భవానిఁ దేర్చు గో
ధూమఘురట్ట నాద నవ ♦ తోయద గర్జిత జాతి కాతు కో
ద్దామ కుమార వాహన ర ♦ తంబు శతంబున నెల్ల వేళలన్.

ఉ. అక్కయ గాంగ తోయ నిధ ♦ యంబుల నెల్ల ఫుసున్ దదీయ తీ
ర క్షితి యందుఁ బండి పలు ♦ రాజనముల్ గనుపట్టు సాజగ
ద్రిక్షుడు కాశికావిభుని ♦ రాణి ధృతా భయపాణి కూర్ర దు
ర్భిక్షము శిక్ష సేయ నడ ♦ లించిన కన్నుల కెంపులో యనన్.

ఉ. ఈతుల 1 లేని హాని ధృటి ♦ కే నతివృష్టి యనావృష్టి నింక నే
ఠీతియు నైన వీర లడ ♦ రింపకుఁ డంచు ఘనాలిఁ జేరి వి
ఖ్యాతగతిన్ దదీయ రమ ♦ గల్లదపేట మొనర్చు చంచల
త్కేతన కైతవంబున నొ ♦ గిన్ గన నైన కరాంచలంబులన్.

గీ. యక్ష సాయుక లజ్జాక ♦ రాక్షయ ప్ర, కాశకా శ్రీలఁ దనరు నా ♦ దేశ మేలు
మేలు ధర్మగుణంబుచే ♦ న్పృథుప హాంబు, జాత్రియా ధృతి చిత్రిత ♦ రాఖ్య నృపతి.

సీ. తన యశో మయ వినూ♦తన సుధాకరునకు, గగన మంతర కళం♦కంబు గాఁగ
దన యనర్ఘ్య దయా సు♦ధా వారిరాశికి, ధరణి మధ్య ద్వీప ♦ తలము గాఁగఁ
దన ధర్మ నిర్మ లో♦ద్యమ రమా నేతకుఁ, జక్రవాళ మునుద ♦ ర్శనము గాఁగఁ
దన ప్రతాపోదగ్ర♦దావ పావకునకు, గ్రహము లగ్రి స్ఫులిం♦గములు గాఁగఁ
దన యనుపమాన సుగుణ ర♦త్నముల కఖిల, పంకజాత భవాండంబు ♦ భరణిగాఁగ
నవనిఁ బాలించె సకల లో♦కాభినంద్య, ధర్మమతి యైన యా చిత్ర♦ధర్మనృపతి.

ఉ. అంతిక వర్తి యైన యుహి ♦ తావల వర్య మహార్య ధైర్య మ
హాంత్రిత మా నృపాలకుని ♦ సన్నిధి సేర్చుచు నున్న తో గుహా
భ్యంతర సీమఁ దద్విమత ♦ సంతతుల దాఁచి భయంబు కెంపుతో
సంతతము న్మనోజ్ఞ మణి ♦ సంతతి సర్వము సేయుచుండెడున్.

చ. అలఘు తదీయ హేతి నిహ ♦ తారుల కబ్బు సురత్వ మందు సా
ద్య లనిశ గాని నాదు మది ♦ తాహ దొనర్పఁగ బ్రహ్మ భావమే

1 బాధనీదటి (మూలము)

కలుగఁగఁ జోలు నెట్లనినఁ ♦ గాంచిరి వారి సధర్మిణీ మణుల్
గళముల నిర్గుణత్వమును ♦ గన్నుల యందు నిరంజనత్వమున్.

సీ. బహురత్న నిచయ సమర్పణము సేయు పయోధి, సరసభూనయ సాంబు ♦ సునుల చేత
సమిత సస్య ఫలంబు ♦ సముకూర్చు జగతి ను, న్నతి బాహు సంస్థాప ♦ నంబు చేత
సమరీతి వర్షించు జల ♦ ధర శ్రేణి ను, త్తమ యాగ హోమ ధూ ♦ మముల చేత
నంశంబు లొసఁగు న ♦ య్యమర పుంగవుల ది, క్పాలన సాహాయ్య ♦ పటిమ చేత
వృద్ధి నొందంగ నతిసౌఖ్య ♦ వృత్తి గనఁగ, ఘనత గాంచంగ నుత్సాహ ♦ కలనలఁ
జేసె నజ్జగతీ నాథ ♦ శేఖరుండు, చర్చ సేయఁ గృతజ్ఞతా ♦ శాలి గాఁడె.

చ. అతని యరాతి భీతి నభ ♦ యార్థిగ నన్యులఁ గావ తేమి యు
ద్భుతకర మౌనె తద్విమత ♦ భూపతి గోపన రత్నరీతి నా
యత మగు చక్రవాళ గిరి ♦ యందలి గద్దతి యంధకారమున్
శిత నిజకీర్తి చంద్రికల ♦ చేత నతం డలరించు చుండఁగన్.

చ. భువన జయాభిరామ గతిఁ ♦ బొల్పగు నాతని 1 దోఃప్రతాప వై
భవమను పావకంబుఁ గని ♦ పావకుఁ డెంతయు వ్రీడఁ జెంది త
ద్భువన జయంబు గాంచుటకుఁ ♦ బోయి తపం బొనరించు చుండెఁ దా
నవిరతమున్ సముద్ర జఠ ♦ రాంతర సీమను బాడబాకృతిన్.

ఉ. అమహనీయ కీర్తి ఖని ♦ యైన జనాగ్రణి భక్తలోక చిం
తామణి నాదిదేవుఁ గరు ♦ ణా పరిపూర్ణు నుమా మనోహరున్
గోమల చంద్ర మౌళిఁ దన ♦ కుం గల దేవత గాఁగ నాత్మలో
నేమఱుపాటు లేక భజి ♦ యించు నచంచల భక్తి సంగతిన్.

సీ. తన చిత్త మెప్పుడు చి ♦ త్తజ గర్వ హర మనో, హర పదాంభోరుహాం ♦ తరము నంటి
తన జిహ్వ యెప్పుడు చం ♦ ద్ర కళా కిరీట నా, మన నామ మంత్రకీ ♦ ర్తనము నంటి
తన చెయ్యి యెప్పుడు భూ ♦ ధర రాజ కన్యకా, రమణోపచా రార్ప ♦ ణముల నంటి
తన వీను లెప్పుడు వే ♦ దండ దైత్యారి నా, నా చరిత్రాకర్ణ ♦ నముల యందు
కాని వేఱొక చో నియు ♦ క్తంబు గాఁగ, నీక యమ్మేదినీ జనా ♦ నీక కీర్తి
నియత చారిత్రశాలి యా ♦ నృపతి మౌళి, సౌఖ్యసంగతి సమయంబు ♦ జరుపు చుండె.

మ. భవు సేవించు భవానిఁ గొల్చు హరునిం ♦ భావించు శైలాద్రి సం
భవుఁ గీర్తించుఁ దలంచుఁ బంచవదనున్ ♦ భావించు దాక్షాయణీశ్

---

1 చక (మూలము.)

భువనం బంతయుఁ దత్స్వరూప మనుచున్ ◆ బుద్ధి న్విచారించు న
య్యువనీ నాథ శిఖావతంసము తదే ◆ కాయత్త చిత్తంబునన్.

చ. అతఁ డతను ప్రతాప తప ◆ నాతప ధూత పరాంధకార సం
హతి యగుచున్ బతంగ కిర ◆ ణావళి సోఁకను నేలయెల్ల న
ప్రతిహత ధర్మ లీలఁ బరి ◆ పాలన సేయుచుఁ బార్వతీ మనః
పతి యతి నిశ్చలంబగు కృ ◆ పా విభవంబునఁ గొన్ని నాళ్లకున్.

గీ. సుతులనతుల ప్రతాప వి◆శ్రుతుల నాత్మ, సతులఁ గీర్తిరమా నివా◆సములఁ గాంచి,
కన్య కాపత్యమునకు నా◆కాంక్షఁ గన్న, మనసుతోఁ గొంత సమయంబు◆ చనినయంత.

చ. వనరుహ వాసినిన్ గలశ ◆ వారిధి గాంచిన రీతి లోక పా
వన చరితన్ భవాని హిమ ◆ వంతుఁడు గన్న తెఱంగునన్ మహీ
జన హృదయాను రంజన వి ◆ శారద ధర్మ గుణాఢ్యుఁ డైన యా
ఘనుఁ డొక కన్యఁ గాంచె గుణ ◆ గౌరవ ధన్య ననూన వైఖరిన్.

క. తనయా జననము విని యం, త నయానయ శాలి సమ్మ◆ద పయోరాశిన్
మును దేలి శాస్త్ర పద్ధతి, దనరన్ గృత వాహినీ కృ◆త స్నానుండై.

క. హేమంబులు బహు ధాన్య, గ్రామంబులు పశుతతులు ని ◆ కాయ సమగ్రా
రామంబులు సుందర తర, ధామంబులు విప్రతతికి ◆ దానముఁ జేసెన్.

చ. అనయము భోగ గర్వ పరి ◆ వారిత మహా విభవాప్తి నొక్క చో
నొనరిన యాగ శేఖరత ◆ నుండొక చోఁ గని యుబ్బుఁ డయ్యె న
య్యనుపమ దాత యిద్దరు ప ◆ హా ద్విజరాజి కింతె గాక త
ద్ఘన కనకోత్కరం బపుడు ◆ గాంచని సద్ద్విజుఁ డెందుఁ గన్పడెన్.

చ. తడయక తండ్రి నిండు ప్రమ ◆ దంబున బంధుల నెల్లవారలన్
విడిచియుఁ గీర్తిచేఁ బరిభ ◆ వించి ప్రతాపమునన్ జయించి యే
ర్పడఁ బరివేషపాశముల ◆ బద్ధులఁ జేసిన రాజహంసలన్
విడువఁగ నేరఁ డయ్యె నతి ◆ విస్మయ మయ్యెడి నెంచిచూచినన్.

ఉ. అంతట సంతసం బమర ◆ నానర నాయక చక్రవర్తి కా
ర్తాంతిక రాజిఁ బిల్చి తన ◆ యా జన నావసరంబు నందు న,
త్యంత శుభావహ గ్రహ స ◆ మాజములం బరికించి తద్బలం
బంతయు నేర్పరింపుఁ డన ◆ నందొక భూమి సుపర్వుఁ డిట్లనున్.

సీ. కుహనా చలాధీశు♦దుహిత చందమున నీ, తొయ్యలి గాంచు నై♦షధవసుధాధి
పత్న్యాయతాక్షుని♦భామినీరత్నము, బద్మాక్షి గను మహా♦భాగ్య మహిమ
చతురాస్యు వదన సం♦గతి లీల నీ బాల, భాసిల్లు మృదుల వా♦క్పాటవమున
సర్వమాన్యయ నృపా♦చార్య సకరణి నీ, వ్వెలఁది చెలువొందు సా♦ధ్వీ గుణమున
నదితి వైఖరి నీహరి♦ణాయతాక్షి, పొందు నందన లాభ సా♦నంద లీల
బాల వాగ్విస్తరం బేల♦చర్చ సేయ, సకల గుణధన్య నీకన్య♦జనవరేణ్య.

మ. పడిసే ల్వర్షము లీతలోదరి నిజ ♦ ప్రాణేశుతోఁ గూడి స
మ్మదలీలం సుఖయించుఁ గాంచు సుతులం♦మత్తారి గర్వోదయ
చ్ఛిదురోదార భుజా విలాస యుతులన్ ♦ సేవించు నశ్రాంతమున్
మదనారాతి నుమా సమేతముగ స ♦ మ్యగ్భక్తి మార్గంబునన్.

క. అను నవ్విప్రుని వాక్యము, లను మోద పయోధి దేలి ♦ యాలింపుచు స
జ్జనసేవ్య పారితోషక, ధన మతని కిచ్చి నత్యు ♦ దారత వెలయున్.

చ. ఉరవడి నంత భూమిసురుఁ♦డొక్కరుఁ♦డేమొగమోట లేక ని
ష్ఠుర మని కర్ణభాసములు ♦ శ్రోత్ర పుటంబులు మూయుచుండ నో
నరవర నీతనూజ పదు♦నాల్గవ యేఁటను ధర్మహీనయై
నిరుపమ దుఃఖ మొందునని ♦ నిక్కముగా వచియించె నయ్యెడన్.

చ. అరుదుగ సద్గురాహుఁడుఁ డం ♦ దగ్ని కశాఘుఁ డాడినట్టి యు
ష్పరుషని మాట కర్ణములు ♦ పద్ధతి సోఁకి మనోరవిందమున్
జొరగని నింపఁ జెంపరియు ♦ సోమక శాధరు చిత్తవృత్తి దే
కరణి మెలంగు నట్టిదయ ♦ కాఁగలదంచు నచందలాత్ముఁడై.

గీ. తన తనూజాత కంత నం♦దగణితేర, జాతకర్మంబు గావించె ♦ జాత హృదయ
సర్వ సకల ధరిత్రీ సు♦పర్వ జాత, రచిత పుణ్యాహ ఘోష పూ♦ర్వకము గాఁగ.

క. సామంత లోక నుతుఁ డా, భీమంతుఁడు పదునొకండు ♦ దినములు చన నా
సీమంతినీ లలామకు, సీమంతిని యను సమాఖ్యఁ ♦ జేసెం బ్రీతిన్.

గీ. చెలు వలరఁ బద్మరాగంపు♦మొలకలీలఁ, గాంతి మెలువొందు రాకేందు♦కళ విధమున
నవ్యతర చూత లతికరీతి♦నర వరేణ్య, కన్య నానాఁట నభివృద్ధి♦ గాంచు చుండె.

ఉ. విద్దపు టందమంద ధర ♦ ణిం జరణంబులు మోపు నప్పుడున్
ముద్దులు మూట లాడుచును ♦ మోము విలాసము చూపు నప్పుడున్

ప్రోడ్డోక వింతగాఁ జెలుల ◆ పొందులకున్ దిలకించు నప్పుడున్
ముద్దియ తల్లిదండ్రులఁ బ్రి ◆ మోద భరంబునఁ జెల్చె నెంతయున్.

ఉ. బొమ్మల పెండ్లి సేయుఁడును ◆ 1 బోధ దయినర్చుచు ముద్దు జిల్కలన్
గొమ్మల తోడఁగూడి ప్రభ ◆ గొమ్మల యిమ్ముల దోలికా విహా
రమ్ములఁ గేలి శైల నిక ◆ రమ్ములఁ బద్మ సరోవరంబులన్
సమ్మద లీలచే జరపె ◆ శైశవ మానృప కన్య యంతటన్.

చ. సరస రసాల వల్లిక ◆ నంత వసాగమ మైనలీల భా
స్వర సరసీ సరోజనిక ◆ శారద సంగతి గల్గు వైఖరిన్
నిరుపమ చంచలా లతిక ◆ నీరద వేళ లభించినట్లు సా
హరిణ విలోచనామణిక ◆ యౌవన మించుక యంకురించినన్.

గీ. చూపులకునంత నేరవింత ◆ చూపు లమరెఁ, జెక్కులకు నంత నేరవింత ◆ జిగి దనర్చె
మొగమునకు నంత నేరవింత ◆ మురువు దోఁచెఁ, దబ్బులకునంత నేరవింత ◆ దారిగట్టె

చ. పతి పతి యన్న మాట విని ◆ ఝల్లున నుల్లము నంటఁ జిత్రదం
పతుల విచిత్ర కేళి పలు ◆ మారుఁ గనుంగొను నేకతంబునన్
రతికథ లెవ్వరే నుడువ ◆ రాగమున న్విను మానసాంతర
స్థితి గల కామఁ దేమి యగు ◆ నేళ నొనర్చునో నిలువెటికిన్.

గీ. కతలఁ గన్యా నిగూఢముల్ ◆ గాథగాథ, కతల భావ రహస్యముల్ ◆ గనినయట్టి
మాట మాటలు పలుకంగ ◆ మనసు గరిగె, మారు మాటలు పలుకదా ◆ మంజువాణి.

చ. ప్రతి దివసంబునం దిమిర ◆ భార మణంగఁగఁ జంద్రరేఖ తొల్కరం
బతిశయమంద నందమగు ◆ నాదిమ పక్షముతోటి సాటియై
ప్రతి దివసంబు శైశవము ◆ భారము దూరము గాఁగ నవ్యనం
బతిశయ మంద మంద గను ◆ నాంగ విలాసము మీఱె నెంతయున్.

సీ. మగతుమ్మెదల యంద ◆ మగు కుంతలము లంత, నలిక భాగముఁగొంత ◆ యాక్రమించె
మృగశాబకుల తీరు ◆ మీఱు వాల్గాపులు, కర్ణాంతికము గొంత ◆ గదియఁ జేరెఁ
నమ్మి మొగ్గల కగ్గఁ ◆ దలఁచు తేజము దోఁచ, యురమున కొంత వింత ◆ మురువు దెల్పెఁ
దరుణి శైశవపు సౌం ◆ దర్య మందు చిరుందు, గౌరవంబునఁ గొంత ◆ గాన నయ్యె
పీడ కొంత మదిలోన ◆ విస్తరిల్లె, మదనుఁడో కొంత తనకట్టు ◆ మతము దెల్పె
శైశవము గొంత పడలియా ◆ చంద్రముఖకి, యౌవనము గొంత సముచితం ◆ బైనయంత

1 బోలిరయు (మూలము)

చ. అల వలరాజు రాజసతి ♦ తానన మానన సీమఁ జెందఁగా
నళి గణమంతఁ గుంతల ప ♦ దాశ్రయ మందెను జిల్కఱేఁడున్
తెలకొని ముద్దు బల్కులను ♦ నిల్చెను మీనపు డాలు కన్నులన్
జెలియ నికేతు చేరెఁ ద ♦ దీయులు నిల్చుట యుక్తమే కదా.

చ. విగనిగ లీను మానవతి ♦ నీలకచంబను కైతవంబుచే
జిగిఁ దగు నీలరత్నములు ♦ జేకొని లోక నికాయ మోహకం
బగు మదనుండు దా యువ ప ♦ రాజపు జెందపు కమ్మి యంచులన్
దిగువ నుపక్రమించె నన ♦ దీక్షము లయ్యెను నాఁడు నాఁటికిన్.

ఉ. శ్రీగల నీలజాతము న ♦ జేతసమాఖ్య వహించి యైన నా
భోగము నాసుభోన్నతియుఁ ♦ బొందఁగ లేక యనేక భూమిభృ
ద్భాగము నందు నేగెఁ ద ♦ దం బొనరించెనో యెంచి చూడ నా
భోగము నాఘనోన్నతియుఁ ♦ బొందెను దత్కబరీ భరాకృతిన్.

సీ. ఉవిద కబరీ భరంబు ప ♦ యోధరంబు, డంబు నిరసించుటకుఁ గాదు ♦ కం బొనర్చఁ
జాదు సీమంతినీముఖ సిం ♦ దూర రేఖ, మించుతోఁ గలహించఁగా ♦ మించుటయె.

ఉ. శంబర దానవాగ్రలము ♦ సప్పతి నింకఁ బ్రసూన కాండ మో
గంబును జంచరీక గుణ ♦ గర్వముఁ గన్న జగద్విమోహక
త్వంబు లభించు నంచు జల ♦ దం 2 బట నంబుజ నేత్రి కేశపా
శంబున నిల్పి కాంచె నని ♦ శంబును ధాదృశ లక్షణంబులన్.

ఉ. చందన గంధి ఫాల మట ♦ చందురు చందము కన్నఁ గన్న హా
స్యంబుగ కందు లేమి యని ♦ యాశశి నందు మృగంబు కస్తురిన్
బొందఁగఁ గాంచి యానెలఁత ♦ బొట్టు ధరింపఁగఁ జేసి సామ్యపుం
జందము కూర్చె రాజు నయ ♦ శంబు సహింతురె యెందు నాప్తతుల్.

చ. రతికడకున్ మనోభవుఁడు ♦ రాగము మీఱఁగ వ్రాసినట్టి య
ప్రతిమపు రేఖ కాంచనపుఁ ♦ బట్టము ఫాలము రెండు వంకలన్
వితతము లైన శ్రీలు. చెలి ♦ వీనులు వక్రత లేటి కంటికా
పతుల మనంబు లిట్టివను ♦ పన్నకు లైన వశీకర మయ్యెడిన్.

ఉ. నీలపు జాలచేత రతి ♦ నేత శరాళ యుగం బొనర్చఁగాఁ
జాలఁడు బాలికన్ వికచ ♦ సారస నేత్రి యుగంబు నిద్దపుం

---

1 నీమార్గ (మూలము) 2 దంబుజనేత్రి (మూలము

గోలలిం దాని నడ్డముగఁ ♦ గూర్చి జగంబుల గెల్వ నేఁగెడిన్
పోలిక గల్గు కాంత కను ♦ బొమ్మలకున్ జలిగన్ను దోయికిన్.

సీ. తెలుపు నలుపుల కల మేర♦పోలదు లనుచు, నలువ నలుపొప్పఁ గూర్చిన♦ చారికన్ను
గవకు వేఱొక యుపమాన♦కల్పనంబు, కవివరుల కెల్ల నధిక దు♦ష్కరము గాదె.

చ. నలిన దళాక్షి చెల్వ మగు ♦ నాసను బోల్పఁగ నాస మూని నేఁ
డలఁతిఁ దదీయ తారకల ♦ తుల్యముఁ గాంచితి మంచుఁ గ్రొవ్వునం
దలియ రటంచుఁ జంపకము ♦ తేఁటులపై వగ పూనెఁ గాక యే
కలనను నూహ చేసినను ♦ వైరపు హేతువు వేఱె యున్నదే.

గీ. కాంతవదనారవిందంబు ♦ చంద్రరాజ, బింబమంతయు నధరీకృ♦తంబుగాఁగ
బింబమచ్చోట నధరీకృ♦తంబటన్న, నెంత వైచిత్ర్యమయ్యెనో ♦ యెంచి చూడ.

ఉ. కెంపు సృజించె ధాత మునుఁ ♦ గెంపు జనింపఁగ దానిచేఁ బ్రవా
ళింపఁగఁ గెంపు మార్దవము ♦ దేరఁగ బింబముఁ జేసె దాన నం
దింపక కెంపు మార్దవము ♦ తీరు సుధారసమున్ జనింపఁగా
నింపగు కాంత మోవి సృజి ♦ యించి ధరించె నతిప్రమోదమున్.

చ. జగముల గెల్చి నమ్మదను ♦ శాసన వర్ణ సువర్ణ పత్రికా
యుగళమొ చాల చెక్కులని ♦ యూహ యొనర్చెదఁ గాక యున్నచో
మృగమద పత్ర వైఖరిన ♦ మేలు వరేణ్య విలాస మబ్బురం
బుగ ధరియించి తద్విరుదు ♦ ముద్రిక తెంటికిఁ గండు గల్గెడిన్.

చ. ఒకతరి యందుఁ గృష్ణగుణ ♦ యోగమునం దగు నెల్ల మల్లికా
ముకుళ కులంబు ముత్తెముల ♦ ముత్తెములన్ విమలోదయంబులౌ
సుకవి నికాయ మెన్న నతి ♦ శుభ్రియమై సమరీతి నున్న యా
సకియ మనోజ్ఞ దంతముల ♦ సాటికి నేమి ఘటిల్లఁ జాలెడిన్.

గీ. పద్మజత్వంబు మొదలనె♦ సంగ్రహించి, కావి తెలువొప్పు వైశద్యం♦గాంచి యతివి
కాసము ధరించి మోడుదు♦ కాంతి రదము, లరయ ముక్తాభిరామంబు♦లౌటయరుదె

ఉ. అంబుజనేత్ర నవ్వులకు ♦ లందు మృదుత్వము పూనఁ గోరి కీ
రంబు తదీయమైన యధ♦రం బది బింబము గాఁగ నెంచి య
త్యంబుగఁ దత్సమాగమ కృ♦తంబగు మేలని నిశ్చయించెనో
బింబము నెంచుఁ గన్నఁ గదుఁ ♦ జేరిమ ఘటించు నివాసనంబునన్.

గీ. మెఱసి నానాముఖంబుల ♦ మెఱసి దైన, దరము కలకంఠి కంఠ సౌం ♦ దర్యమునకు
గాక నుడిగొని సకల లో ♦ కంబు లెఱుఁగ, నవిరతంబు వసాశ్రయం ♦ బయ్యెఁ గాదె

ఉ. చందురుఁడు వైరియై మివ్వుల ♦ జాలి రయునర్పుఁగఁ జిక్కి జిక్కి తన్
చంద్రి వితంద్ర లీల నగఁ ♦ జాలిన మేలి నవీన కాంతియున్
జంద్రి సమాగమంబు తరి ♦ సార విలాసము గల్గఁగోరి యా
చంద్రముఖీ ముఖాకృతిని ♦ జన్మము నొందిన వించి చూచినన్.

గీ. కల్ప లతలా తలోదరి ♦ ఘన విలాస, కల్పకా నల్ప మదన సం ♦ కల్ప లతలా
యనుచు సందేహమందుదు ♦ రనుదినంబు, కన్నె మృదుబాహువల్లరుల్ ♦ గన్న జనులు.

ఉ. ఆకలవాణి పాణి లలి ♦ తాకృతి దా యుత థైర్య చర్యఁ జే
కౌ కొనరింపఁగా నెఱిఁగి ♦ కాయజుఁ డిట్టిది గల్గ లోకముల్
చేకొని గెల్వవచ్చు నని ♦ పల్లవ మల్లుగఁ బూనెఁ గానిచో
సాకులచేఁ గటారుల ని ♦ రాకులతం ధరియించునే దొరల్.

ఉ. శ్రీరమణీకుమారుఁడు ప్రి ♦ సిద్ధపు బాణము వైదు గాక యె
న్నారఁగ భామ కోమలత ♦ యున్న విశాల భుజంగ బాణమున్
చేరి సృజించి యున్నటిగ ♦ ణించు తరిం దరి నున్న దానితో
నారని పల్కఁగాఁ గలిగె ♦ నారను నామము దాని కప్పటున్.

ఉ. ఆనలినాయతేక్షణ కు ♦ చాచలదుర్గము లాక్రమింపఁగాఁ
బూని ప్రసూన బాణుఁ డను ♦ భూపతి రాఁగలఁ డంచుఁ గాకల
శ్రీ నెరయంగ యౌవనపు ♦ శిల్పి రచించిన కాంచనంపు సో
పానములో యనన్ వళులు ♦ భామినికిం గన నయ్యె నయ్యెడన్.

చ. కరివర కుంభ జృంభణముఁ ♦ గాదను చన్గవ భారమయ్యె నె
వ్వరుఁ గనలేని కల్కి కని ♦ వారిత సూచక మయ్యె నొంప నే
వెరవును లేక కాను సుఖ ♦ వృత్తియె కాంచె వివేకరీతిచే
వరయఁ బరోపకారములు ♦ కార్యానువర్తుల నంట నేర్చునే.

చ. సరసిజ సూతి శైల గుహఁ ♦ జక్కని రీతి సృజించి చూచి సుం
దరి యని యంత నవ్వనిత ♦ నాభిబిలంబు సృజించి దీనితోఁ
దరమని పల్కనం దరము ♦ దానికి సంధిలఁ బూర్వ వర్ణముం
దరలఁగఁ జేసి చేసె నట ♦ తథ్యముగా దరి యన్న నామమున్.

ఉ. తరల విలోచనా గురుని ♦ బింబ మిషంబున నొక్క చక్రమున్
మరుఁ డమరించి రెండవ ద ♦ మానపు చక్రము ముజ్జగంబునం
దరసిన లేమి మంచి రథ ♦ మందక చందన శైల మారుతం
బరదము గాఁగఁ గొండలు మ ♦ హోత్కటులఁ గెల్వఁగ నేరఁ డే యయో.

ఆ.వె. రమణి యూరు యుగమె ♦ రంభా విలాసంబు, నపహసింప చుండ ♦ నన్యదేహ
సౌష్ఠవంబు చేత ♦ సకలాప్సరో గర్వ, హారి యగుట కేమి ♦ యబ్బురంబు.

గీ. కాంత జంఘలు మరు నిషం♦గంబు లౌనో, కావో యను సంశయప్రకరం♦బు దేల
యంఘ్రితల కైతవమున దృ♦శ్యంబులైన, కమలబాణంబులవి సూచ♦కములు గావె.

చ. పలలిత హేమకాంతియును ♦ జాల మృదుత్వముఁ బూని నట్టి యా
దళదరవింద నేత్ర పద ♦ దంబులతో సరియౌనె యెప్పుడున్
మలినపు ఛాయ దాయఁ గఠి ♦ నత్వము గల్గిన కర్పరాంగముల్
గలిగి వనాంతరంబులనె ♦ కన్పడు కూర్మము లెంచి చూచినన్.

చ. అనుపమరాగమున్ జిపురు ♦ లంద యమంద మృదుత్వ వైభవం
బనయము మెట్టతామరల ♦ యంద సృజించితి రెండు నొక్కచోఁ,
దనరిన లెస్స యౌనను చుఁ ♦ దామరసోద్భవుఁ డూహ చేసి య
వ్వనరుహ పత్రి నేత్ర పద ♦ వారిజముల్ సృజియించెఁ జక్కగన్.

గీ. అవ్వనిత యువ్విధంబున ♦ జఘనంబు, నివ్వటిలఁ బుష్ప విలుకాని ♦ నిశిత శరము
ఖ్యాతిఁ జెలు వొందుచుండె న ♦ ప్రతిమ రీతిఁ, దళ్లిదంప్రిల కానంద ♦ దాత్రియగుచు

చ. జలరుహ నేత్రి యంతఁ దన ♦ జన్మపు వేళ ప్రసంగ మంతయున్
జెలులు రహస్య రీతిని వ ♦ చింపఁ గరంగి మనంబు లోపలన్
గలఁక వహించి యెవ్వరికిఁ ♦ గన్పడకుండని దారుణాంతర
జ్వలననిభా సమేత నవ ♦ జాత శమీ తరుశాఖపై ఖరిన్.

గీ. కలికి భవితవ్య చింతచేఁ ♦ గలఁక నుండి, యైనఁ బ్రాచీన వాస నా ♦ ధీనయగుచు
సత్యధర్మదయాధిక ♦ సద్గుణములఁ, బరఁగి యొకకొంత సమయంబు ♦ జరపు నంత.

శా. బాణారాతి నిశాంతభాసి దళిత ♦ ప్రత్యక్ష దోర్గర్వ గీ
ర్వాణారి త్రిపుర ప్రకాండ సకల ♦ ప్రాచీన వాచా శిర
శ్శ్రేణీమృగ్య నిజస్వరూప పదతా ♦ జీవ ద్వయీ సంశ్రిత
త్రాణానూన దయాధురీణ మానసం ♦ ధ్యా నాట్య లీలా చణా.


---

1 రోడుశా (మూలము)

క. నానాచేతన సముదయ, మానస మాలాభివాస ♦ మౌనిస్తుత ని
త్యానందరూప గజముఖ, సేనానీ ముఖ కుమార ♦ సేవిత చరణా.

మాలిని. మకుట నిహిత గంగా ♦ మౌని చేతోబ్జ భృంగా
ప్రకట వృష తురంగా ♦ పాణి చంచత్కురంగా
సకల శుభ మయాంగా ♦ చంద్ర ఖండోత్తమాంగా
సకరుణ సదపాంగా ♦ శైలజా నిత్యసంగా.

గద్య—ఇది శ్రీశైల నివాస భ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి కృపాపాత్ర
భారద్వాజ గోత్ర పవిత్ర పెనుమళ్ల సోమమంత్రి పౌత్ర పెద
నీల ప్రధానపుత్ర సకల సుకవి స్తుత్య సోమనామాత్య
ప్రణీతంబైన సీమంతినీకల్యాణం బనుమహా
ప్రబంధంబునందు ప్రథమాశ్వాసము.
ఏతత్సర్వం శ్రీసదాశివబ్రహ్మార్పణమస్తు.



శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీసదాశివాయనమః.

సీమంతినీకల్యాణము.

ద్వితీయాశ్వాసము.

శ్రీశాదిదేవ నిరుప, దాశాన్య విహార సుంద ♦ రాకార యుత
శ్రీశైల నిలయ, భ్రమరాం, బా శాశ్వత యోగ ముదిత ♦ భవ మల్లేశా.

వ. అవధరింపుము.

సీ. పలితంపు జిగి కొంత ♦ గల కుంతలపు గాంతి, గాంగ యామున సంగ ♦ మము దెల్ప
ధవళిత పుండ్రము(తోడి)మిసిమి ♦ కుంకుమ రేఖ, నెలతునకపై సంజ ♦ వెలుఁగు గూర్ప
రుచిమించు కుచపాళి ♦ రుద్రాక్ష మాలికల్, సుమ గుచ్ఛగతమలిం ♦ దములఁ దెగడ
పలుఁద చంగుర కావి ♦ వలువతో నెమ్మేను, చిగురు 1 పయ్యెండితోఁ ♦ జెలిమి సేయ
మహిత పంచాక్షరీమంత్ర ♦ మధుర సూక్తి, విని వినీతతఁ గోయిలల్ ♦ వెనుకొనంగ
వచ్చె నొక నాఁడు భాగ్యశే ♦ వధియనోలె, యోగ్యపలుకపరిణతియమ్మ ♦ గాఁ గనఁగ.

గీ. మానివరకాంత సంత ♦ మ్మానవేంద్ర, తనయ తనయాత్మలోఁ బ్రమో ♦ దంబుదవుల
దవులనే కాంచి పులకాంచి ♦ తంబులైన, గల్లముల మంద హసితంబు ♦ పల్లవింప.

గీ. యెదురఁ దనితల్పదంబులు ♦ మదురసోఁక, ప్రముకుళకరాంజనయనవ ♦ మ్మోదమధుర
వనజభవ పాణి రచిత దు ♦ ర్వర్ణ పంక్తిఁ, దునుమఁగఁదు వాంఛఁగనురీతి ♦ దోఁచనపుడు

చ. పదనఖ చంద్రరాజి యొడ ♦ బాల నవేందుఁడు పొందు 2 సేయఁగా
వదన సుధాకరుండు పద ♦ వారిరుహంబులతోఁ జెనంగఁ బో!
యిదియును సంశయంబు జని ♦ యించెను జూపఱ కెల్ల మాని మా
న్మదగజయాన కాన్నృపతి ♦ నందన వందన మాచరింపఁగన్.

---

1 పెండివి (మూలము) 2 (జీర్ణమూలము)

క. అంత ! ట నయ్యృశితోపల వంశాల ముని కాంతఁ దోఁ ♦ కొని చనియొుఁడీ
 సంతాన కాంతి ఖచిత గ్రి, కాంతర యైనట్టి నిజ గృ ♦ హాంతరమునకున్.

గీ. అర్ఘ్య మర్పించి సంచితాన ♦ ర్ఘ్యసీయతిఁ, బాద్యమిడియొనుబుణ్యాపఁపా ♦ ద్యపావనమ
 నా దరోపమ కంతి యఁ ♦ త్యాదరంబు, దారి వెలయంగ నా జడ ♦ దారి గెలిచె.

ఉ. ఆరయ మున్ను నీరజ శు ♦ భాకృతిఁ గన్న తదంఘ్రి యుగ్మమున్
 నీరజ మాటకుం గడిగె ♦ నేరుపు మీఱ మృగాక్షి యాత్మ హృ
 న్నీరజ మవ్విధంబుననె ♦ నీరజ మాటకు వోలె నేమొ యం
 భోరుహ లోచనల్ మిపుల ♦ ముగ్ధలుగా ! పరికించి చూచినన్.

గీ. చంద్రముఖ యాచమించెఁ ద ♦ చ్చరణ కంజ, వారి దుర్వార దురితని ♦ వారి యనన
 నదియె మడియందు నిఁదుచూ ♦ డాఁఘ్రిభక్తి, తల్లియొడనాలవాలంపు ♦ వారి యాయొ

ఉ. అంతట యాజ్ఞవల్క్య ముని ♦ యంగనకుం గనకాసనంబు ది
 క్కాంతములందు దంతరుచి ♦ పంక్తి నటింపఁగఁ దెచ్చియిచ్చి హృ
 చ్చింతనితాంతముం బోలఁగఁ ♦ జేసికయుంద తదాజ్ఞచేత నా
 కాంత వసించెఁ గాంత శశి ♦ కాంత శిలా రచితాసనంబునన్.

గీ. అంత నయ్యింతి ముకళిత ♦ హస్త యగుచు, వినయ మధురంగ నాలోప ♦ స్విని కిన నిటుల
 దద్వదన చంద్ర బింబంబు ♦ దారసిల్లి, చారు నేత్ర చకోరముల్ ♦ సంతసిలఁగ

గీ. భాగ్య దేవత వచ్చె మా ♦ భవనమునకు, నిందిర ప్రవేశ మయ్యె మా ♦ మందిరంబు
 నెల్ల కళ్యాణ వితతి మా ♦ యిల్లుఁ జేరెఁ, బద్మలోచన నీస్వరూ ♦ పంబు చేత.

క. ఊరక పతివ్రతా మణు, లారయ నెవ్వారి యిండ్ల ♦ కరుదెంతురు త
 ద్భూరితర పుణ్య లీలా, గౌరవ పరిపాక సూచ ♦ కం బది కాదే.

గీ. అనిన జిరునవ్వు వదన చం ♦ ద్రాంతరాళ, చంద్రికల తోడఁ బెనఁగఁగ ♦ జ్జలజాంగద
 రాజ కన్యక తోఁ గృపా ♦ ర్ద్ర తరంగి, తాంతరంగంబు వెలయ ని ♦ ట్లనుచుఁ బలికె.

గీ. రామ నీకెల్ల యెడల ని ♦ రామయంబె, తల్లిదండ్రులు సౌఖ్య సం ♦ తాన యుతులె
 యాత్మ సఖులకుఁ గల్యాణ ♦ మతిశయంబె, బాంధవుల కెల్ల భద్రంబె ♦ పద్మగంధి.

చ. కలికి నిజాన్వయంబు వెలుఁ ♦ గఁగ జనియించిన యట్టి రత్నపుం
 గలికవు తల్లిదండ్రులకుఁ ♦ గాంతుఁ డెసంగెడు కల్పవృక్షపు
 మ్మొలకవు తావకీన గుణ ♦ ముల్ విని నిన్నుఁ గనుంగొనంగ ను
 త్కలిక వహించి వచ్చితి న ♦ కారణ మైత్రి విలోల లోచనా.

---

1 (జీర్ణమాలము)

గీ. ప్రాణి తోడనె కూడ ను ♦ ద్భవము నొందుఁ, గాని సద్గుణ మొకచోట గల్గి రాదు
పుష్పవ జనియించు వేళనే ♦ పుట్టుఁ గాని, పట్టియొకచోటఁ దెచ్చిరే ♦ పరిమళంబు.

గీ. అంబుజదళాక్షి నీకు బా ♦ ల్యంబు గాని, నీగుణోన్నతి పెద్దయౌ ♦ నిర్ణయింప
నమృతకర రేఖ కధిక బా ♦ ల్యంబు గాని, తద్విలాసంబునకుఁ బెద్ద ♦ తనము గాదె.

క. గుణధన్య కన్యచేతం, గుణధన్య కుమారు చేతఁ ♦ గులము వెలుంగున్
గుణహీన కన్యచేతం, గుణహీన కుమారు చేతఁ ♦ గులము నశించున్.

ఉ. ఎందఱు గల్గిరేమి సుతు ♦ లెవ్వరి యందు గుణంబు గల్గు నా
నందనుచేత నన్వయము ♦ నంత సమృద్ధి వహింపఁ గల్గెడున్
జందురుఁ గాంచి సంద్రమతి ♦ సాంద్ర సమృద్ధి వహించెఁ గాక పూ
ర్ణేందు నిభాస్య యందు జని ♦ యింపవె కర్కట కూర్మ మీనముల్.

చ. అనవుడు రాజకన్యక ద ♦ యామతి యో మహనీయసాధ్వి దు
ర్జన చరితంబు సజ్జనుల ♦ చందము ధర్మపు రీతి ధర్మ వ
ర్తనమును దుష్కృతంబు సుకృ ♦ తంబన నెట్టిది విస్తరంబుచే
వినఁగఁ గుతూహలంబు ప్రభ ♦ వించె మదిం దయ సేయఁగాఁ దగున్.

గీ. అనిన మునినాథు కాంతయ ♦ య్యవనికాంత, తనయ వినయంబునకుఁ బ్రమో ♦ దము వహించి
యమృత పూరంబు రీతిఁగ ♦ ర్ణములకుఁ దనుపు, ననుపమానమ్ము సూక్తిని ♦ ట్లనుచుఁ బలికె.

చ. పలుమఱు జేయుఁ మేలు మదిఁ ♦ బట్టఁ డొకించుక తుచ్ఛుఁడైననున్
గలహ మొనర్చుఁ జేర్చు నధి ♦ కంబుగ నొక్కొక వేళ నిచ్చినం
జెలఁగుచు నవ్వు నోటమికి ♦ సిగ్గు వహింపఁ డయిట్టి దుర్జనుం
దలఁచిన నచ్చుఁ బాతకము ♦ తామరస ప్రతిమాన లోచనా.

ఉ. కోపము వాని సొమ్ము ఘనుఁ ♦ గొంచెము సేయుట వాని విద్య యా
టోపమె వాని వృత్తి పరు ♦ షోక్తియె వాని గుణంబు సాధు సం
తాపము వాని సంతసము ♦ దంభము వానికి గన్నతల్లి యా
పాపపు దుర్జనుం దలఁచు ♦ పాపము వాయు నుపాయ మున్నదే.

గీ. పరధనము కన్న రుచియైన ♦ భక్ష్య మేది, సూచకుని కన్న ననువైన ♦ చుట్ట మేఁడి
సాధుజనబాధ కన్న న ♦ త్సాహ మేది, దుష్టజనునకు నెన్నంగఁ ♦ దోయజాక్షి.

గీ. చకితసారంగనయన దు ♦ ర్జనుల లోనఁ, గృత మెఱుంగని హీనుఁ డ ♦ గ్రేసరుఁడు
వానితోఁ బోలుకన్న 1శు ♦ నమ్ము సువ్వె, సారమేయంబుతోఁ బోదు ♦ జగతియందు.

1 సునవము (మూలము)

సీ. తన కార్యమునకు న♦ర్థంబు వొసఁగిన వాని, కలధనంబు హరింప♦గాఁ దలంచుఁ
దన శత్రుతోడ శా♦త్రవ మొనర్చిన వాని, శత్రుతో నతిమైత్రి♦ సంఘటించుఁ
దను సర్వదికలఁ గీ♦ర్తన మొనర్చిన వాని, చరిత మెల్లెడల దూ♦షణము సేయుఁ
దన ప్రాణభయ నివ♦ర్తన మొనర్చినవానిఁ, దవిలి హింసింపఁగాఁ♦ దలఁచుచుండు
దన సమృద్ధికి విపుల సం♦తసము నందు, వాని యభివృద్ధిఁ గని యాత్మ♦ వనటఁ నొందు
తనజ నయున కృతఘ్నుఁడు♦ వానితోడ, సీడయిన యట్టి దుర్జనుం♦ డెందుఁ గలఁడు

ఆ.వె. పరుని సద్గుణంబు♦ పరమాణువుగఁ జూచు, దోడ్డకొండ సేయు♦ దుర్గుణంబు
నాత్మ వినుతియందు♦ నత్యంత రసికుండు, దుర్జనుండు వికచ♦తోయజాక్షి.

గీ. తనకు మేలొనరించు బాం♦ధవుననైనఁ, దోడనే కీడు చింతించు♦ దుర్జనుండు
తనకుఁ గీడొనరించు శా♦త్రవుననైనఁ, జాల మేలు విచారించు♦ సజ్జనుండు.

ఉ. కారణ మేమిలేక యప♦కారము సేయు దురాత్ము పోలికన్
గారణ మేమిలేక యుప♦కారము సేయు మహాత్ముఁ డెంతయున్
గారణ మేమిగల్గె శిఖి♦ కానన మంతయు నీరు సేయఁగాఁ
గారణ మేమిగల్గె శశి♦ కైరవముల్ వికసింపఁ జేయఁగన్.

గీ. దుర్జనుని కల్మి దురితప్ర♦తోవ కగును, సజ్జనుని కల్మి పుణ్యంప్ర♦పరణి కగును
పాము బలసిన గరళంబు♦ ప్రబల మగును, గోవు బలసిన దుగ్ధంబుఁ♦ గురియుచుండు

ఉ. కైకొని దుర్జనుండు కడు♦ బాంధవ మందు దురాత్ముతోడనే
కైకొని సజ్జనుండు చెలి♦కార మొనర్చు మహాత్ముతోడనే
ఘూకము లంధకారమునఁ♦ గూడి చెలంగవొ చక్రవాకముల్
లోక విలోచనంబు దస♦లో విమలోన్నతి మైత్రి పూనవా.

ఉ. కూరుఁడు సభ్యునందు గుణ♦కోటులు గల్గిన వాని నీర్ష్యచే
వైరము సేయుఁ గాక శుభ♦ వర్తన మేగతిఁ బూను నట్లయౌఁ
గీరము ముద్దు బల్కులకుఁ♦ గినిసి సహింపదు నుండుఁగాని మా
ర్జారము చిత్త మెంతయును♦ సమ్మద వృత్తి వహింప నేర్చునే.

చ. ఘనుఁడగు వానితోడఁ జెలి♦కారము సేయుచు నున్నఁగాని దు
ర్జనుఁ డనయంబు నుండిన ని♦సర్గము మానునె యాలమందలో
శునకము ధేనువత్సముల♦ చోటనె మాటికి సంచరించినన్
దన సహజ ప్రకార మను♦ దానికిఁ బూనక యుండునమ్మునే.

చ. ఒరునకు నెద్దియేని వ్రణ ♦ మున్న విశాలము సేయు హీనుఁ డా
నరుఁడది గప్పు సజ్జనుఁడు ♦ నాయమునన్ బరికింప నీఁగతో
సరియగు వాఁడు వాఁడు బలు ♦ సర్పము మాఁతినయట్టి వ్రణంబులోఁ
దరమగు వాఁ డితండు వసు ♦ ధా తలనాథ కుమారికా మణీ.

గీ. కలుగ కుండిన నీఁజాలు ♦ ఘనుఁ డొకండు, కలిగి యుండియు నీలేని ♦ ఖలుఁ డొకండు
నుత్త మాధమ గణన ను♦ద్యుక్తుఁడైన, యజాని యాయాన మణఁగించు♦నట్టివారు.

క. దుర్జన పరివాసంబును, దుర్జన సంభాషణంబు ♦ దుర్జను తలఁపున్
వర్జింప వలయు నెప్పుడు, నార్జిత పుణ్యులకు నెల్ల ♦ నుత్పల నయనా.

సీ. హరునందు శ్రీమనో♦హరునందు నవిభేద, భక్తియోగంబునఁ ♦ బరఁగు వాఁడు
నిగమాదితంబైన ♦ నిత్యకర్మంబు వి, శ్వాసపూర్వకముగా ♦ జరుపు వాఁడు
ఆర్యభూదేవతా ♦ చార్యమాతాపితృ, సేవ లశ్రాంతంబుఁ ♦ జేయు వాఁడు
సస్మితభాషణమును ♦ నన్యదూషణయును, నెన్నఁడు నాలుక నోఁక ♦ నీని వాఁడు
మాయయునమాయగర్వంబు ♦ మత్సరంబు, నన్యధనవంచనంబును ♦ నాదిగాఁగ
నవగుణములొక్కఁ జేరనీని ♦ యట్టి వాఁడు, సజ్జనుండనం బరఁగు ని♦ జ్జగతియందు.

గీ. పరుని యర్థంబు లోష్ఠంబు ♦ పగిది గాఁగఁ, బరకళత్రంబు జనయిత్రి ♦ భాతి గాఁగఁ
బరుని కల్యాణ మాత్మశు ♦ భంబు గాఁగ, సమ్మతి వహించు సుజనుఁడు ♦ చంచలాక్షి.

ఉ. చిత్తము చాలనిర్మలము ♦ చెయ్యులు ధర్మనివాసవాసనా
యత్తము లుత్తమంబు విన ♦ యంబు నయంబనయంబుమూలపుం
జిత్తము నిత్యముం నిగమ ♦ విత్తము లెన్నఁగ నిష్టదేవతల్
మత్తగజేంద్రయాన విను ♦ మా భువి సజ్జనుఁడైనవానికిన్.

ఉ. ఉత్తముఁడైనవాఁడు విధి ♦ నోన్నతిగల్గిన నంతకంతకు
న్యుత్తమవృత్తిచే వెలయు ♦ చుండెడుఁగాని యపూర్వగర్వము
ద్వృత్తికి నెలవచ్చు తజ ♦ నీచునకున్ గళ లెక్కుడైన లో
కోత్తరరీతిచే నమృత ♦ మూరక చేదొకవారిగల్గునే.

చ. వినయము నేర్పు పాఠకపు ♦ వృత్తికిఁ జిత్తము మాత్ర నీవు పా
వనతఁ ఘటింపఁ దుర్గ్రించుబల ♦ వంతపువంత పురాణధర్మవ
ర్తనము తెలంగఁగొంగని వి ♦ ధాన ముదంబుగఁ జూచ్చు స
జ్జనుని సమాగమంబునను ♦ జందురియుఖి సమ సేడి చేదిని.

సీ. తనచరిత్రము శేష ♦ ధర్మసందేహ(ల), తారతాయకలవి ♦ త్రంబు గాఁగ
తనదర్శనంబు పా ♦ తకజాతకపటో(గ, దనుజమర్దనుద ♦ ర్శనము గాఁగ
తనసంగమము దురం ♦ తపిపాదఘనభుజం, గమవిష్ణురథవిహం ♦ గమము గాఁగ
తనదుసల్లాపము ♦ త్తమపుణ్యబర్హిణ, ప్రావృడంబుదకలా ♦ పంబు గాఁగ
తనకటాక్షంబు దీనసం ♦ తాననిత్య, సకలఫలదానకల్పవృ ♦ క్షంబు గాఁగ
జనుల నలరించు నొకపుణ్య ♦ జనుఁడు గల్గ, జగతినిల్చుటయే పూర్వ ♦ దండ్రివదన.

సీ. కామంబు కామారి ♦ కారుణ్యరూపచిం. తారత్నలాభయ ♦ త్నంబు నొంద
క్రోధంబు క్రోధావ ♦ రోధకతాత్పర్యం, తానశిక్షాసము ♦ ద్యమము నొంద
లోభంబు సురలోక ♦ వైభవప్రియకారి, ఘనపుణ్యవిత్తసం ♦ గ్రహము నొంద
మోహంబు తొలగిపం ♦ దోహమోహనముక్తి, కాంతానితాంతసం ♦ గమము నొంద
మదము చిదమేయహృదయస ♦ మ్మదమునంద, ప్రకటమాత్సర్యము గ్రహ ♦ తకమునఁ
గానివేడ్కగాఁ జొటఁజొ ♦ గంగనీని, యతఁడు సజ్జనుఁడొకఁడు స ♦ ద్భావయుతుఁ

క. ఏతాదృశసజ్జనసం, ఘాతముచే భూతలంబు ♦ గదలకయుండన్
వాతాశనకమలేంద్రుల, చేతంబలె నిష్కళంక ♦ శీతాంశుముఖీ.

గీ. జగతి దుర్జనరీతి స ♦ జ్జనువిధంబు, నబలతొలుక కొంత వివరింప ♦ నయ్యె నీకు
ధర్మము నధర్మమును రెండు ♦ తత్వరీతి, నింక వివరింతు వినుము పూ ♦ ర్ణేందువదన

క. జగతీశనిర్మితంబగు, జగతీస్థలిఁ గలుగు మనుజ ♦ జాతమునందున్
నిగమోదితమగుధర్మము, దగు నాలుగుజాతులందుఁ ♦ దామరసాక్షి.

గీ. అవనిసురులకు యజనంబు ♦ యాజనంబు, నంచితాధ్యయనంబు న ♦ ధ్యాపనంబు
దానము ప్రతిగ్రహంబునఁ ♦ దనరనైన, యారు ధర్మంబులగుదుఁ జె ♦ న్నారు చుండు

గీ. అట్టి యుర్వీసురవ్యవ ♦ కారములును, లర్హములు నాల్గు బ్రహ్మచ ♦ ర్యము గృహస్థ
తయును వనవాసమును యతి ♦ త్వమునఁగ, వినుము లత్తత్ప్రకారముల్ ♦ వనజగంధి

గీ. జాతకర్మాదివిహితసం ♦ స్కారనియమ, సాధి మునుఁగాంచి యుతనా ♦ చార్యుచే
నర్హరీతిని నుపనీతుఁ ♦ డైన యతని, కంబుజదళాక్షి బ్రహ్మచ ♦ ర్యాశ్రమంబు.

ఉ. మానవతీమతల్లి విను ♦ మౌంజిశిఖాజినంబు బ్రహ్మసూత్రకా
పీనపలాశదండములు ♦ పేశలకృష్ణమృగాజినంబునున్
బూని యథోక్తవైఖరిని ♦ భూసురగేహములందు భైక్ష్యచ
ర్యానియమంబుచేతను మి ♦ తాశనసమ్మదితాంతరంగుఁడై.

చ. శమదమశాలియై వెలయు ♦ సద్గురుసన్నిధి నంతఁ జేరి యు
త్తమసహవాసలీలం గలసి ♦ తత్పరిచర్య యొనర్చు చోఁ బ్రమా
దములవమంత్రియుం గనక ♦ తత్పరతన్ సకలాంగయుక్తవే
దములు పఠింపఁగా వలయుఁ ♦ దాపరసేకుణ బ్రహ్మచారికిన్.

క. పరవర్జితమైనవానికి, వరవర్ణినిఁ జేరిమాడ ♦ వలదు త్రిపురసం
హరు నంటినాఁడెకను, మరుగెల్వఁగఁజాలుమాట ♦ మఱువుము తన్వీ.

క. పరిహాసభాషణంబులు, పరనిందాభాషణములు ♦ బహుభాషణముల్
పరమార్థ మాహూసేసిన, సరసిజముఖి వలదు బ్రహ్మ ♦ చారికి నెప్పుడున్.

చ. పరతను మాటి భూరిబల ♦ వంతము లైతముఁ దామె యెల్లెడన్
దిరుగుఁ బాలు నింద్రియము ♦ లిమ్మగివాజాల భీమశేముషీ
కరఁ గొనిపట్టి కట్టి బలు ♦ గట్టివిరాగ ప్రసోగవాగిచే
ధృతగతినిల్పఁబట్టవగు ♦ విట్టదలింపుచు బ్రహ్మచారికిన్.

గీ. ఎప్పుడేమి ప్రమాదమో ♦ యెఱుఁగరామి, మనసు గెల్చితినను చన ♦ మ్మంగరాదు
కాన గానంబు శృంగార ♦ కథలు వినుట, వటువరున కావటము గాదు ♦ వారిజాక్షి.

గీ. కరుణఁ బినుగని యుర్వంబు ♦ కరటిఁ గడిఁది, యంకుశము మీఱినట్టి ని ♦ శ్శంక గజము
మంత్రము నతిక్రమించిన ♦ మత్తఫణియుం, నేదియన్నను హృదయంబు ♦ కాదె చెలియ

క. సాధనమొకకోటి గల్గఁగ, సాధింపఁగవచ్చు నెట్టి ♦ సాధ్యముఁ దానే
సాధనసాధ్యము లౌటను, సాధింపఁగరాదు మనము ♦ సన్మునికైనన్.

క. అటుగావునఁ గుటిలాలక, పటుదతిపటు ధైర్యనౌక ♦ వదలక ఘనసం
కటమైన బ్రహ్మచర్య, స్ఫుటవారిధి దాఁటవలయుఁ ♦ బ్రాజ్ఞులు మెచ్చన్.

ఉ. అంతట సాంగవేదనిధ ♦ యాధ్యయనప్రియపూర్వమైన చోఁ
జింతయొకింత లేక గురు ♦ చేతననుజ్ఞ వహించి యుంచిత
స్వాంతము తోడ రూపగుణ ♦ జన్మములన్ ప్రతిఁ గన్న కన్య న
త్యంతశుభక్రియన్ బరిణ ♦ యంబగుట స్థము విప్రజాతికిన్.

గీ. అర్థదారపరిగ్రహం ♦ బాదిగాఁగ, నయిన మహనీయతర గృహస్థాశ్రమమున
నశ్రమమున మహీసురుం ♦ డందవచ్చు, సబల ధర్మార్థకామంబు ♦ లవిరతంబు.

సీ. అధ్వగాయాసమ ♦ హాతపోజ్జృంభణం, బపహరించుటకు వ ♦ స్త్రాగమంబు
సకలేంద్రియవాంఛిత ♦ సౌఖ్యసుధారసా, స్వాదనంబునకు మం ♦ దిరనగంబు

పితృదేవదేవతా ♦ వితతివాంఛార్థముల్, ఫలియించుటకుఁ గల్ప ♦ పాదపంబు
స్వర్గాధిరోహణా ♦ నర్గళమార్గంబు, ల్పనకు ననల్పసో ♦ పానపంక్తి
ధర్మమున కాశ్రమంబు సం ♦ తానమునకు, పదము శాశ్వతకీర్తికిఁ ♦ బట్టుగొమ్మ
చిత్తసంతోషజనకంబు ♦ చిగురుబోణి, యార్యజను లెన్నఁదగు గృహ ♦ స్థాశ్రమంబు

చ. అనుదినవేదపాఠము హు ♦ తాశనుఁ దన్పుటయున్ గృహాగతా
ర్చన పితృదేవతర్పణము ♦ సల్పుటయున్ బలికల్పనంబు నాఁ
దనరెడు పంచయజ్ఞములు ♦ దారతఁ దానొనరింపఁ గాఁదగున్
వనజదళాక్షి భూమిసుర ♦ వర్యుఁడు రెండవ యాశ్రమంబునన్.

గీ. యాజ్ఞవల్క్యాది మునివరు ♦ లఖిలలోక, హితులు నెప్పిన ధర్మసం ♦ హితలయందు
సముదితంబైన యాచార ♦ సరణి యెల్ల, నాచరింపంగఁదగు గృహ ♦ స్థాశ్రమమున.

సీ. నిర్హేతుకంబుగా ♦ నిఖిలాంగసహితవే, దాధ్యయనంబు సే ♦ యంగవలయు
సర్వధర్మాగతం ♦ బగు వరాటికయైన, శాస్త్రలోనఁ బ్రమాద ♦ ముంచవలయు
ఋతుకాలమాత్రసం ♦ గతిచేత నిజధర్మ, పత్నియందు సుతులఁ గాం ♦ చంగవలయుఁ
దల్లిదండ్రుల నిష్ట ♦ దైవతంబులకన్నఁ, బరభక్తిచే నిరీ ♦ క్షింపవలయు
విబుధవరులను గురుల సే ♦ వింపవలయుఁ, బార్వతీపతియందుఁ దైన ♦ పరమశివుని
విమలతరచిత్తుఁడగుచు భా ♦ వింపవలయు, (నవని బ్రాహ్మణుఁడు ప్రతుఁడు) గా ♦ ర్హ
[స్థ్యమునను,

గీ. అఖిలభోగానుభవముచే ♦ నాత్మఁ దనిసి, కన్యములచేతఁ బితరుల ♦ శాంతుఁ దీర్చి
యాగముల దేవతాతృప్తి ♦ యాచరించి, యాశ్రయింపంగఁ దగు వన ♦ స్థాశ్రమంబు

ఉ. అంబుజనేత్ర భూమిసురుఁ ♦ డంత సతీయుతుఁడై యరణ్యవా
సంబొనఁ గేఁగి మౌనిజన ♦ సంగతిఁ జీరజటాదికంబు చి
హ్నంబుగఁ బూనినిశ్చలత ♦ బోధితుఁడై వనకందమూలము
ఖ్యంబులు భోజనంబులుగఁ ♦ గాలముపుచ్చుట యర్హమెంతయున్.

గీ. అంతఁ(దన)యంతరంగ మ ♦ త్యంతవిమల, మైన సురనరలోకసౌ ♦ ఖ్యములు రోసి
మదియుహంకారమంతయు ♦ గుదిలపఱచి, సకలకర్మంబులందు ని ♦ స్సంగుఁడగుచు.

క. విశ్రుతఫలమైన తురీ, యాశ్రమమంగీకరించి ♦ యంతట వేదాం
తశ్రవణ మాచరించుచు, నశ్రమమున ముక్తిఁ గాంచు ♦ టర్హము తన్వీ.

ఉ. సాహసయుక్తదేవరిపు[1] ♦ సంఘములం ఘనచక్రధార ను

1 పుర (మూలము)

శ్యాహవసమేతుఁడై తనరు ♦ సకిరి యవక్రపరాక్రమోల్లస
ద్బాహుపులం జనించిన నృ ♦ పాలునకుం బరికించి చూడినన్
బాహుబలైకజీవనము ♦ పావనమౌ ధనజాతిలోచనా.

ఆ.వె. ఖడ్గజీవనంబ ♦ కానిమహీజాని, కన్యమైనవృత్తి ♦ యుక్తమగునె
మత్తకుంభికుంభ ♦ మాంసాశనము గాక, సింహమునకు నన్య ♦ జీవనంబె.

సీ. శరము మర్యాదచేఁ ♦ గరము ధరాప్రజ సాదరించి యాలవపాల్గి ♦ బెంచవలయుఁ
గపటంబులేని సం ♦ గ్రామంబుచే రిపు, స్తోమంబు నణయుంబుఁ ♦ ద్రుంచవలయు
విత్తలోభంబుచే ♦ విడువక యపరాధి, కర్హదండంబు చే ♦ యంగవలయుఁ
జార చోర్యాదుల భయ ♦ జనుల కశాంతింబు, హస్తామలకరీతి ♦ నరయవలయు
నశ్వమేధాదియాగంబు ♦ లాచరింప వలయుఁ, గువలయనేత్రవి ♦ గ్వాలయసీమ,
కేవలయశోవిలాసల ♦ క్ష్మీసమగ్ర, పాల సేయింపవలయు రా ♦ జేంద్రునకును.

సీ. కాంచనాచలమైనఁ ♦ గాదమాత్రంబుగా, జెందఁగాఁదగు నర్థి ♦ కిచ్చువేళఁ
గణమాత్రమైనను ♦ గిరిరాశిగా, జెందఁగాఁదగు సంగ్రహించువేళ
క్షీరకల్పాంబుధి ♦ హ్రదయుండు గాఁదగు, నియతపాతకుల దం ♦ డించువేళఁ
బరమకారుణ్యదృష్టి ♦ భావుండు గాఁదగు, శరణాగతశ్రేణి ♦ నరయువేళఁ
బూర్ణచంద్రనిరీతి వి ♦ స్ఫురితశిష్య, కరుఁడు గాఁదగు దీనులఁ ♦ గాచువేళఁ
గీలవైఖరి ఘనవిభ ♦ కాలిఁగాఁగఁ, దగు సరాతినికాయంబుఁ ♦ దఱుమువేళ.

క. అపరాధులఁ దెచ్చినఁగని, నృపుఁడు పరీక్షింపవలయు ♦ నిపుణుఁడు దానన్
జపలవిలోచన యవిచా, రపుదండంబైన నఘము ♦ రంపరవచ్చున్.

గీ. రాజవశ్యులలోఁ బ్రజ ♦ రాజుముఖ్య, నిహితధర్మంబు లరయంగ ♦ వేయుఁగలుగు
నెన్నఁగలయన్నిటికి ముఖ్య ♦ మేదియన్నఁ, బలికెదగు బ్రాహ్మణప్రతి ♦ పాలనంబు.

సీ. రాజన్యవిజయేంది ♦ రాజన్మభవనంబు, ధారుణీసురకృపా ♦ వారిరాశి
నృపతివియద్ధ్వాంత ♦ నిశ్శేషకరణంబు, భూదేవానుగ్రహ ♦ భానుదీప్తి
పార్థివోత్తమపుణ్య ♦ పాదపోదయకారి, యగ్రజాశీర్వచం ♦ బాగమంబు
ధరణీశపాతక ♦ ధరణీధరవిదారి, వసుధామరకటాక్ష ♦ వజ్రధార
జనవరోత్తమ సకలవాం ♦ ఛాఫలప్రద, దంబు విప్రానుమోదనం ♦ బానశాఖ
లలనయటుగాన నవ్విప్ర ♦ కులునిఁ గన్న, నోర్చుఁ దనుపమణికర్ణిక పూ ♦ జ్యుఁ డెఱుఁగలఁడె.

1 నానుసంబు ♦ ద్వం (మూలము)

గీ. బ్రాహ్మణునితోడ నలుగంగఁ ◆ బాడిగాదు, తప్పుచేసిన [illegible] ◆ [illegible]
నిష్ఠురోక్తులు పలుకుట ◆ నీతిగాదు, ధర్మసూక్ష్మ[illegible] ◆ [illegible].

క. ఊరువునం బ్రభవించిన, వారికిఁ గృషి[illegible] ◆ [illegible]
త్యాగ్రహమగు వాణిజ్యము, సారయు ధర్మంబు[illegible] ◆ [illegible].

క. నాలుగవజాతివారికి, వాలాయము [illegible] ◆ [illegible]
వాలకుఁ నిర్మలధ, ర్మాలంబన [illegible] ◆ [illegible].

క. చాతుర్వర్ణంబునఁ గం, జాతవిలోచన[illegible] ◆ [illegible]
జాతిప్రత్యసమాఖ్యము, పాతకము త్రివర్గజులు ◆ [illegible].

సీ. కులహీనుఁడైన స ◆ త్కులసంభవుండైనఁ, బతి [illegible] ◆ [illegible]
జడుఁడైన సకలశా ◆ స్త్రజ్ఞాననిధియైన, నాత్మ[illegible] ◆ [illegible]
సమరభీరుండైన ◆ సాహసాధికుఁడైన, ధర్మ[illegible] ◆ [illegible]
నత్యకించనుఁడైన ◆ నమితకాంచనుఁడైనఁ, [illegible] ◆ [illegible]
గామినీనింద్యసత్సౌ ◆ కారుఁడైనఁ, [illegible] ◆ [illegible]
ననలసాక్షిగఁ దనహస్త ◆ మందినట్టి, [illegible] ◆ [illegible].

గీ. విహితధర్మంబు సేయక ◆ విడుచుటయును, [illegible] ◆ [illegible]
ననఁగ రెండు నధర్మంబు ◆ లరసిచూడ, [illegible] ◆ [illegible].

గీ. బ్రాహ్మణులహింస యునుసురా ◆ పానరతియు, [illegible] ◆ [illegible]
తత్సమాగమమును బ్రహ్మ ◆ హసంబులైన, [illegible] ◆ [illegible].

ఉ. ద్యూతము కైతవంబు పర ◆ దూషణమున్ [illegible]
ర్హేతుపరాపకారమును ◆ నీర్ష్యయు[illegible]
భూతదయావిహీనతయుఁ ◆ బుణ్యముఁ గాదను నాస్తికత్వముం
బాతకమూలముల్ వికచ ◆ పంకజపత్రవిశాలలోచనా.

క. పరవనితాజనితాశయుఁ, బరకాంచనవంచనంబు ◆ [illegible]
బరమోత్తరపాతకములు, పరిపూర్ణశశాంకనిభవి ◆ భాసురవదనా.

సీ. తలిదండ్రు లధికవా ◆ ర్ధకవికారములనొ, చ్చిన ననాదరమును ◆ [illegible]
నాచార్యునొద్ద వి ◆ ద్యాభ్యాసమొనరించి, మించియాయన ధిక్క ◆ [illegible]
దను నేలినట్టిభూ ◆ ధవుని మంత్రము విభే, దించి వంచనముఁ గా ◆ [illegible]
వనమిత్త్రముగ నుత్త ◆ మాచారవతియైన, సతిఁ బరిత్యాగంబు ◆ సలుపుటయును

తగవులందునఁ బక్షపా ♦ [illegible], కలిమి [illegible] నిష [illegible] ♦ [illegible]
కూటసాక్షిత్వమున నైన ♦ [illegible], [illegible] ♦ తెరములఁ [illegible]

గీ. అతిథి [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
యాచరింపక [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible].

గీ. విప్రనిందయుఁ గురునిం [illegible] ♦ [illegible], యుక్తము [illegible] ♦ [illegible]
గలవు కలవారి మనుజులు ♦ [illegible] ♦ [illegible].

క. పుణ్యంబులు కర్తవ్యము, [illegible] పలయువాని ♦ [illegible]
పుణ్యంబున వినుపింతు న, [illegible] ♦ [illegible].

సీ. అత్యుష్ణ [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
సత్యంబు [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
మనుప్రజ్ఞ [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
బలిమిచేఁ గలిమి [illegible] ♦ [illegible], [illegible] ♦ చేసినదియు
తస్కరాముల చేతివి ♦ ధర్మమైన, దీనిని ధనంబు [illegible] ♦ [illegible]
యిచ్చినది [illegible] ♦ [illegible], సుకృతములు [illegible] ♦ సుందరాంగి.

క. సత్యంబగు [illegible], సత్యంబగు [illegible] ♦ [illegible]
సత్యంబు [illegible], [illegible] ♦ [illegible].

ఆ.వె. సాధు [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
వితరణంబునను ♦ వివిధపుణ్యంబుల, సత్ఫలంబు ♦ [illegible].

ఉ. పుణ్యము లెన్ని యైనియును ♦ భూమితలంబునఁ [illegible]
పుణ్యసమేతు లైన [illegible] ♦ [illegible]
బుణ్యఫలంబు [illegible] ♦ [illegible]
బుణ్యమతిమతల్లి! [illegible] ♦ [illegible].

సీ. పరిపశి [illegible] ♦ [illegible], [illegible] ♦ నదియొకట్లు
1 సంసార [illegible] ♦ [illegible], [illegible] ♦ నదియొకట్లు
పితృదేవతామన ♦ [illegible], [illegible] ♦ నదియొకట్లు
విరహాతురాప్సర ♦ [illegible], [illegible] ♦ నదియొకట్లు
[illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible].

1 సంగా [illegible] (మూలము)

చ. జనుఁ డొకభూసురాగ్రణికి ♦ సత్కృప నన్నము పెట్టి జాతరా
గ్నినివిడలంగఁ జేయునది ♦ కేవలము౦ బగఁబూనె నేమొ 1 చ
య్యనఁ జనిజన్మకోటినిచ ♦ యంబులనుండియుఁ గూర్చుకొన్న త
ద్ఘనదురితౌఘములన్ నిపుణు ♦ గానొనరించు విశాలలోచనా.

క. కమలాక్షిసప్తసంతా, నములన ఫలదనములంద ♦ నంతఫలనిదా
నము లైనసుకృతములుగల, వమరఁగ వినిపింతువాని ♦ నాలింపఁదగున్.

సీ. శిఖిసాక్షిగాఁ బ్రాణ ♦ సఖుఁడైన కులకాంత, యందు నౌరసపుత్రుఁ ♦ గాంచుటయును
మధు వైరి కైన ము ♦ న్మథ వైరి కైన మం, దిరము సుందరముగా ♦ నిలుపుటయును
శ్రోత్రియద్విజవర్య ♦ పుత్రుఁ బావనగుణాం, చిత చరిత్రునిఁ బెండ్లి ♦ సేయుటయును
పూర్వమహారాజ ♦ పుణ్యకథాలి, వెలయఁ గావ్యంబు ని ♦ ర్మించుటయును
ధనము పాఁతుట పుణ్యసా ♦ ధనము గాఁగ, వనము నిల్పుట పుణ్యజీ ♦ వనము గాఁగఁ
జెరువుఁ ద్రవ్వుటయు నఁగన ♦ చ్చెరువుమీఁదు,2(సప్తసంతానములు) జగ ♦ త్స్వంతతులను.

వ. మఱియు నగ్నిష్టోమాదియాగంబులు తులాపురుషాదిమహాదానంబులు కృచ్ఛ్రచాం
ద్రాయణాదివ్రతంబులు మహాభారతాదిపురాణశ్రవణంబులు గంగాదిపుణ్యనదీస్నా
నంబులు సారగాయత్ర్యాదిమహామంత్రజపంబులు వేదవిద్యోపదేశంబులు మొదలైన
యనేకపుణ్యవిశేషంబులు గలవింక నొకరహస్యంబుఁ జెప్పెద నాకర్ణింపుము.

చ. ధరణిపతిత్వమున్ సమద ♦ దంతితురంగమరత్నకాంచనో
త్కరవరపూర్ణలక్ష్మిప్రము ♦ దానము దాయము లింద్రచంద్రిఖా
వకమలాసనాదిపద ♦ సౌఖ్యము లియ్యఁగఁజాలుఁగాని ము
క్తిరమ యొసంగఁజాలవు స ♦ తీమణి యాసుకృతంబులన్నియున్.

సీ. వలయాద్రిమధ్యభూ ♦ వలయము సామ్రాజ్యల, క్ష్మీనిధానము సదా ♦ శివుని భక్తి
యాజవంజవసాగ ♦ రాలింగ్యమానవా, ద్ధరణంబు సార్వభౌ ♦ శ్వరుని భక్తి
జన్మపారంపరీ ♦ చరితోగ్రదురితసం, హరణంబు నీలకం ♦ ధరుని భక్తి
సురవధూకుచకుంభ ♦ పరిరంభమానని, ర్నిద్రంబు కైలాస ♦ నిలయ [illegible] భక్తి
ముక్తిరమణీమణీనవా ♦ మోదవర [illegible] నువిన్యాసజన్యాస ♦ ద్భవుని భక్తి
విభ్రమాదభ్రసౌఖ్యని ♦ ర్వేశఘటన, పటుతరోద్యుక్తి యమ్మహా ♦ నటుని భక్తి.

సీ. మనుజలోకానేక ♦ మధురాధరాపరా, ధరరసంబులయందు ♦ నరుచి పూన్పు
శమనవాహనగళ ♦ చలకలధ్వంటికా, ఘననినాదంబుల ♦ వినికి మాన్పు

---

1 గర్భదహన (మూలము) 2 మీఁదు నీజగత్సంతతులను (మూల [illegible]

ఘనగర్భగోళాంత ♦ రాళనహేలనం, బారంబులందు ఖం ♦ జలి ఘటించు
మాయానటీకృతా ♦ మేయప్రపంచేంద్ర, జాలంబు వీక్షించు ♦ సరణియడఁచు
నందునిభసుందరావ్యయే ♦ మందులందుఁ, గరము పూనక శివభక్తి ♦ పరమయుక్తి
నుజ్జగంబుల భవరోగ ♦ ముజ్జగింప, నజ్ఞాతనమిట్లు చేసెనో ♦ విస్మయంబు.

కల్పద్రుమపాళింత ♦ కాంతచింతారత్న, మేదినీస్థలి విశ్ర ♦ మించువారు
బృందారకాచల ♦ కందరాంతరదివ్య, మందిరోన్నతసౌఖ్య ♦ మందువారు
గగనగంగాలోల ♦ కల్లోలమాలికా, కేళికాసుఖలీలఁ ♦ దేలువారు
గంధర్వకామినీ ♦ గానసానామాధు, రీధురీణత యాద ♦ రించువారు
జలధిరశనాయతాఖర్వ ♦ సర్వభూమి, భువనతలమేలు మేలుపై ♦ భవమువారు
నంబుజదళాక్షి భక్తికి ♦ సంబుకంబ, రాతినుహరియొడనిల్పు ♦ నట్టివారు.

ఏకాతపత్రిభూ ♦ లోకమహారాజ్య, కమలాలయా వశీ ♦ కరణవిద్య
బ్రహ్మేంద్రముఖదేవ ♦ పదవిక్రియక్రియా, కారినశ్యంతకాలి ♦ ఖునవితర్ది
మరిత మేదురితనం ♦ సరణపారావార, పారదాయకమహో ♦ దారతరణి
లలితనలీలకై ♦ లాసశైలాసమ, ప్రాసాదమార్గసౌ ♦ పానపంక్తి
సుఖనవానందమయసుధా ♦ నుభవకరన, హేలలాలితముక్తిక ♦ న్యాలలామ
నటనపటుతరసంచారి ♦ కావధూటి, చంద్రధరభక్తి కింక నే ♦ సాటిబోటి.

జననతతంబునన్ నరుఁడు ♦ సారవివేకపువారిఁ బ్రోదిచే
సనుకృతితంపుతల్లి కవి ♦ శేషఫలోదయమెట్టిదన్నచో
నిశము శీతశైలతన ♦ యాతనురోగసుఖానుభూతిఁ జెం
గ తరుణేందుశేఖరుని ♦ నిశ్చలభక్తియె కాదె నెచ్చెలీ.

హారిరుద్రాక్షములు మేనఁ ♦ బూనుటయును, మహితపంచాక్షరీమహా ♦ మంత్రజపము
హరునివరనామకీర్తన ♦ ధ్యానపూజ, నములు భక్తునకావశ్య ♦ కములు సాధ్వి.

అతతైకకపాలప ♦ ట్టాంతరమున, భసిత మిసుమంత ధరియింద ♦ పంచజనుఁడు
గాంచు నచ్చోటఁ బ్రత్యూహ ♦ కంబుమంజు, లాంబకుని గెల్వఁజాలిన ♦ యంబకంబు.

అతనుకృశసుందరాంగి విన ♦ వమ్మ కృశానునిమున్నుఁ గన్నచో
భసితముకల్మి యాభవన ♦ పంక్తులయందు నిజంబుగాని మున్
భసితముఁగన్న యాపిదపఁ ♦ బావకసంగతిగాన తొల్లి యెన్
ప్రసవశరారిభక్తజన ♦ ఫాలతలంబున నేమిచిత్రమో.

శ్రీమంత్రపిక వ్యాఖ్యానము.

[illegible] ◆ [illegible] భూజాతే, భూతజాతనిజాత ◆ హేతి భూతి
[illegible] ◆ [illegible], హేమాకరాకా[illegible] ◆ హేతి భూతి
[illegible] ◆ [illegible], (భూ[illegible])పరిరంగాసి[illegible] ◆ ఖ్యాతి భూతి
[illegible] ◆ [illegible], భూతికర్షాక[illegible] ◆ ద్యుతి భూతి
[illegible] ◆ [illegible], [illegible] ◆ ధారసమయ
[illegible] ◆ [illegible], [illegible] ◆ కీతి భూతి.

తి[illegible] ◆ [illegible] నిజము, శిక్షించుచున్నట్టి సం ◆ కేత మేమొ
తి[illegible] ◆ [illegible]దయముతోటి, సాటియానిది యన్న ◆ నన్న యేమొ
తి[illegible]ముకే ◆ తని భావతత్వంబు, వందించు నిదియన్న ◆ నానయేమొ
త్రిణయవాక్పతిమొ స ◆ దేహంబుగా నిక, దయసేయు నిదియన్న ◆ దారియేమొ
కాని యులపద్మవిలుకాని ◆ [illegible], మానితిన వేలుపులకేని ◆ బూని కొలుచు
భక్తులభీష్ట[illegible] ◆ [illegible], [illegible] ◆ పద్మగంధి.

[illegible] ◆ [illegible], భూతము[illegible]మానవృందదాల్ప్ప ◆ భూతిరేఖ
[illegible] ◆ శేషమూర్తి, గిరిమం బరిణామమందు న ◆ బ్బురముగా దె.

భూతపతికి[illegible]యంబైన ◆ భూతిరజము, మేన నేమానవృందలందు ◆ మీనసయన
[illegible] ◆ కరసరసిజ, సత్కరవ్యాకసారస ◆ తండలంచు.

[illegible] ◆ [illegible], ([illegible])[illegible] ◆ తారణంబు
సకలజన్మార్జిత ◆ జాతపాతకమహో, [illegible] ◆ దారణంబు
నంతకానంతకో ◆ పాదంభజృంభణ, క్రూరరూపవికార ◆ వారణంబు
బహుతరాయాస ◆ సంపాద్యమానానేక, ఘనపుణ్యపరిపాక ◆ కారణంబు
మృత్యుంజయకాంతరాష్ట్ర ◆ భూతభేద, జాతవిద్యోతమానజీ ◆ మూతపటల
విఘటనాపటుపాతు[illegible] ◆ విస్ఫురత్వ, మీరణంబగు రుద్రాక్ష ◆ ధారణంబు.

గీ. ధారణంబేల వేదాస్త్ర ◆ నారవార, ధారణంబేల విషమశా ◆ స్త్రప్రజప్య
ధారణంబేల మద్రాక్షు ◆ ధారణంబె, చాలు నరులకు మోక్షంబు ◆ సం[illegible]

గీ. [illegible] రెండును ◆ మూడు నాల్గు, నైదు నాఱునుగల్గు రు ◆ ద్రా
నేకముఖమందులోన న ◆ నేకముఖము, హాఫలవిధాయకంబగు ,

సీ. ఏకరూపజ్ఞాన ◆ మింపునిక్కులకిత్తై, ఖరి నెఱింగింప నే ◆ కముఖ
పరతలోకద్వయా ◆ సౌఖ్యదానోద్యుక్త, వెలయింప రెండుమో ◆ ము

ధీవరతత్త్వయారాజ్య ♦ భోగవిశ్రాంతిని, ద్వాదశాంతనకు ముఖ ♦ త్రయము దాల్చి
మానదమున్నదసం ♦ ఘటనపాటవముక్తిఁ, జెలువంగ నాల్గుమో ♦ ములఁజెలంగ
తంత్ర తత్త్వప్రకాశకత్వ శ్రీ ♦ పరిహరించు, శక్తి ప్రకటించుటకును బం ♦ చముఖమయ్యె
సర్వలోకవ్యాపకమహిమయాఁ ♦ జాలఁదనిని, యాఱుమోములుబూనెను ♦ ద్రాక్షమబల

క. ఆదాత్మకసోము పూని మ, దదాత్మకసత్కీర్తనీయ ♦ రూపవిరాజ
ద్వాదశములగల నరుఁడతిశుం, భద్రముఁడౌ నందు నిందుఁ ♦ బర్వెందుముఖీ.

క. పంచాననిభమధ్యా, పంచత్వంబన్న రోగ ♦ బాధయణంచుం
బంచముఖుఁడు నిర్మించెను, బంచాక్షరి యనఁగఁబఱఁగు ♦ పరమాపదమున్.

సీ. మంత్రంపుఘనసిద్ధి ♦ మహిమంత్ర, నలిహోతువను సేతు ♦ వదియకాదె
బలువంతెఁగఁబిండి ♦ బవసంతమసమంత, హరియింపఁ జండి ♦ కదియకాదె
ఓనయంచుమదిమించు ♦ పెనుమందు విదళించు, నుదయదర్కమరీచి ♦ యదియకాదె
పురవైరికీర్తి ♦ గిరిదారి సిరిమీటి, యరుగుచోఁ జేయూత ♦ యదియకాదె
నిత్యపరతత్త్వనిధిని స ♦ న్నిధిగనంగ, నబ్బురంబైన యంజనం ♦ బదియకాదె
మహితపంచాక్షరీమహా ♦ మంత్రవరము, ప్రణుతి సేయంగఁదరమానె ♦ బ్రహ్మకైన.

సీ. పంచాక్షరీమంత్ర ♦ పంచాననము గాక, తరుము నే పాపదం ♦ తావళముల
పంచాక్షరీమంత్రి ♦ బడబానలము గాక, హరియించు నే పాత ♦ కంబునిధుల
పంచాక్షరీమంత్ర ♦ పరమౌషధముగాక, యణఁచు నే ఘనదుష్కృ ♦ తామయముఁ
పంచాక్షరీమంత్రి ♦ పవనవేగముగాక, కలఁచు నే వృజినౌఘ ♦ జలధరముల
మగువ పంచాక్షరీమహా ♦ మంత్రరాజ, గారుడ క్రియానాద ♦ గౌరవంబు
గాక ఛీకాకుసేయు నే ♦ లోకభీక, రాతికల్మషభూతవా ♦ తాశనముల.

సీ. నిపుణమాయాశిల్పి ♦ నీకల్పనీయపప్రి, పంచదుర్వంచనా ♦ భ్రాంతి యుడుపి
ఆజవంజవసాగ ♦ రాపనోపప్లవ, సాధిగతపట్ల ♦ వము నణఁచి
యతిదయారహితాంత ♦ 1 రాహితప్రకృతాప, కారవికారంబు ♦ కడకునొత్తి
విషమోదయవినోద ♦ వివశపంచేంద్రియా, పాదితోన్మాదంబు ♦ పరిహరించి
చిద్విశేషంబుమదిఁ బ్రకా ♦ శింపఁజేసి, రాజతాచలరాజవి ♦ రాజమాన
శిఖరసుఖరామణీయక ♦ శ్రీవిలాస, మొసఁగుఁ బంచాక్షరీమంత్ర ♦ మో మృగాక్షి

గీ. హరివిరించిసురాధినా ♦ థాదులైన, వేలుపులలోన నధికుండు ♦ విశ్వభర్త
... కోటిమహామంత్ర ♦ సముదయంబు, నందుఁ బంచాక్షరీమంత్ర ♦ మధిక మబ్బ

---

1 నవశక్తి ♦ రహితవారకకృతాప (మూలము)

గీ. అతినిపుణశిల్పినర్తంబు ♦ లైయుగూర్చి, చిత్రపుపుటించు వైఖరి ♦ చిత్రుఁడు దాని
సంచితములైన వర్ణంబు ♦ లైయుగూర్చి, సవిచెంజిత్రంబు త్రైలోక్య ♦ సదనసీము.

ఉ. అక్షరపంక్తి మాత్రపక్తి ♦ నాధికగర్వులు భూసురవ్రతే
పక్షమునన్ గతాగతిఁ ♦ బాల్పడిపోయిన నట్టిపోఁడనీ
యక్షరమోక్షలక్ష్మిఁ గను ♦ సాఁగఁ జాలంగెడు వారికెల్లఁ బం
చాక్షరికన్న వేఱొకయు ♦ పాయముగల్గదు పంకజేక్షణా.

కం. మానవరాజికి వలదన, మానసమెుకింతయును మనోజ ♦ మదనుని మూర్తి
ధ్యానము భవనానాంతి, ర్ధ్యానము చింతామణివి ♦ తానము తన్వీ.

సీ. అతులసౌదామినీ ♦ లతల కెంజిగిమించు, లతల మించెడు జటా ♦ వితతివాని
సకలంకహరిణాంక ♦ శకలకోటీరంబు, దండమిచ్చెటిపూ ♦ దండవాని
వనజాప్త చందిరిపా ♦ వకనివాసైకపా, త్రములైన విషమనే ♦ త్రములవాని
లలితకుండలితకుం ♦ డలిఫణామణిరాజి, జిగిఘటించిన గళ ♦ యుగమువాని
ననదృశానందమయసుధా ♦ రసము మిసిమి, పసత్రలను నద్దమించిన ♦ పసిమి ప్రా
కన్నఁ జెలిమిన్వవెన్నెల ♦ కలిమి జాలువు, చూపు ముఖచంద్రబింబంబు సొగసువా

సీ. సత్రాసభువనత్రి ♦ యతారిణిశునమై, కరమెుప్పు మెడకప్పు ♦ గలుగు వాని
నతిచారుహారతా ♦ హారహారవిశేష, రమణీయబాహాంత ♦ రంబు వాని
ఖడ్గత్రిశూలఖ ♦ ట్వాంగతారమ్యగాది, సహితప్రశస్తకం ♦ స్తములవాని
దర్పపరిచయవే ♦ దండదానవదర్ప, కల్పితానల్పాంబు ♦ కంబు వాని
నిగమమయమంజుమంజీర ♦ యుగము వాని, నగణితాసురవరకిరీ ♦ టాగ్రమణిసా
క్షాయకషణదరుణశర ♦ ణాయమాన, విపులచరణాబ్జనఖరాజి ♦ వెలయు వాని.

ఉ. పంకజపత్రనేత్రి హిమ ♦ పర్వతరాజసుతాలలామ వా
మాంకమలంకరింపఁ జెలు ♦ వంబెసువాని విలంద్రచంద్రికా
హంకరణాంబరాంబు జిగి ♦ యందమునందగు వాని సీశ్వరున్
శంకరునాదిదేవు నని ♦ శంబుమదిన్నెలకొల్పఁగాఁదగున్.

చ. నిరుపమయాగకర్మముల ♦ నేటపురేల యనేకతీర్థసం
చరణముతేల దానములు ♦ సల్పఁగనేల వినిశ్చలవ్రతా
చరణముతేల భక్తజన ♦ సౌఖ్యకరున్ గిరిజామనోహరున్
హరుని నిరంతరంబు హృద ♦ యంబుననిల్పు వివేకశాలికిన్.

క. దానంబుల బహుయాగవి, ధానంబుల నందరాని ♦ తత్తెఱవల్ల
స్థానంబు పార్వతీశ, ధ్యానంబున నందవచ్చుఁ ♦ దామరసాక్షీ.

గీ. సర్వగురుఁడైన శివునిపా ♦ షాణదారు, మృత్తికాదివిశేషని ♦ ర్మితములైన
లింగములయందు భావించి ♦ సంగతాత్మ; భక్తిఁ బూజింపవలయు నో ♦ పద్మగంధి.

గీ. శివభవహరాదులైనట్టి ♦ శీతశైల, సేతజామాతనామముల్ ♦ నియతభక్తి
నుచ్చరింపంగవలయు నీ ♦ లోత్పలాక్షి, పాపనిర్మూలనోపాయ ♦ పరులకెల్ల.

గీ. కమలముఖి శివయన్నవ ♦ ర్ణములరెండు, మనుజజిహ్వాలతాగ్రసీ ♦ మను వసించు
రెండులోకంబులందు న ♦ ఖండసౌఖ్య, సంగతి యొసఁగుటకు నేమి ♦ సంశయంబు.

సీ. జన్మపారంపరీ ♦ సంపాదితానేక, కలుషకర్మనికాయ ♦ కర్తనంబు
కామాదికౌశిక ♦ గాఢమగర్వకరము, ఘోరరూపతమోని ♦ వర్తనంబు
సకలపుణ్యావాప్తి ♦ జలజాతవికసన, క్రమపరీభూతవి ♦ కర్తనంబు
బృందారకాంగనా ♦ బృందవన్మందార, వాటీకృతానంద ♦ వర్తనంబు
పరమయోగీంద్రదుర్లభ ♦ భ్రాజమాన, మానసానందసౌఖ్యసం ♦ ధాననిపుణ
సవ్యముక్తివధూటికా ♦ నర్తనంబు, కేవలంబౌనె శివనామ ♦ కీర్తనంబు.

క. పరమేశ్వరుభక్తులకున్, బరమానందానుభవము ♦ పాటిలఁజేయన్
బరలోకతరువులోయన, సరసిజముఖి కొన్నిగలవు ♦ శైవవ్రతముల్.

శివునకధికప్రియంబులు, శివరాత్రి శనిత్రయోద ♦ శీయోగంబుల్
ధవళాంశువాసరము మొద, లవువివిధవ్రతము లమరు ♦ నకులేందుముఖీ.

మ. కపటోద్యోగము కింతయున్ గనక గం ♦ గాస్నానశుద్ధాంగుఁడై
యుపవాసంబొనరించి భక్తి మదిలో ♦ నుప్పొంగఁ బంచాక్షరీ
జపయోగంబున నిర్మలాత్ముఁడగుచున్ ♦ సర్వేశు గౌరీపతిన్
ద్రిపురారాతి నుదారరీతి శివరా ♦ త్రిం బూజ సేయందగున్.

ఉ. భోగివరేణ్యకంకణునిఁ ♦ బూజయొనర్చుచు శైవయామినిన్
జాగరమాచరింప నగు ♦ సంతతి యాత్మలఁ గోరి కూరిమిన్
జాగరమాచరింతు రట ♦ సౌరపురీకరిగామినీమణుల్
సాగరకన్యకానుతని ♦ శాతశరాతతఘాతవేదనన్.

క. శివరాత్రి నిశీథంబున, శివునితలన్ బిల్వదళముఁ ♦ జేర్చిన నరుఁడా
శివపురమున నిత్యంబును, శివసామీప్యంబు నొందు ♦ శీతాంశుముఖీ.

గీ. మగుచు శివరాత్రియందు నే ♦ మనుజుఁడైన, విమలతరమైన దీపంబు ♦ వెలుఁగఁజేయు
నతని మదియందు నిందుశే ♦ ఖరవతంసుఁ, డలఘుసుజ్ఞానదీపంబు ♦ వెలుఁగఁజేయు.

గీ. యెన్నఁగల శైవరాత్రమో ♦ సన్నుతాంగి, కన్నుమూయని వ్రతము చే ♦ కొన్నవారి
కన్నుమూయనివారల ♦ కన్నఁగన్న, నున్నతస్థానమున వేడ్క ♦ నున్నవారు.

ఉ. అద్భుతయోగకర్మనిచ ♦ యంబులనైనను మెచ్చఁడేమియున్
నిచ్చలపుం దపోజపవి ♦ నిద్రతనైనను మెచ్చఁడేమియున్
బచ్చనివింటివంట తను ♦ భావము మాన్పినవేల్పు మాటికిన్
మెచ్చు శనిత్రయోదశిని ♦ నిశ్చలభక్తి వసించువారలన్.

ఉ. కోటిమహావ్రతంబులును ♦ గోటిశతంబు విశిష్టదానముల్
కోటిసహస్రయాగములు ♦ కోటిశతాయుతతీర్థసేవలున్
పాటలగంధి పంకరుహ ♦ బాంధవసూను దినత్రయోదశిన్
హాటకశైలచాపధరు ♦ నర్చన సేయుటతోటి సాటియే.

చ. నరుఁడినసూను వాసరము ♦ నాఁటి త్రయోదశి సాంధ్యవేళఁ ద్రై
పురదనుజారిఁ జారుమతిఁ ♦ బూజయొనర్పఁగఁ జాలెనేనియున్
సురలఁట వానిబాంధవులు ♦ సోముని మేనఁట వానిబోనము
అచ్చరలఁట వానిచెచ్చెలులు ♦ సారసపత్రవిశాలలోచనా.

ఉ. మఘవముఖాభివంద్యుఁ బుర ♦ మర్దను నమ్మినభక్తు లెన్నఁగా
నఘటితకార్యసంఘటను ♦ లౌట నిజంబది యెట్టులన్నచో
లఘిమవిదూరభక్తిభర ♦ లాంఛితమైన ప్రదోషపూజచే
నిఘనమతిం బ్రదోషములఁ ♦ జెందరు జన్మశతాయుతంబులన్.

ఉ. చెప్పఁగనేల వేయు సర ♦ సీరుహనేత్ర శనిత్రయోదశిన్
దప్పక యుప్పురారి మదిఁ ♦ దాల్చు ఘనుం గనునంత వేలుపుల్
ముప్పదిమూఁడుకోటులును ♦ ముప్పదియుంబుర నైజలక్ష్మికే
చొప్పున వానికేపరము ♦ చొప్పడునో యను సంశయంబునన్.

గీ. మందవారంబుఁ దెలియక ♦ మానెఁగాక, మందవారత్రయోదశి ♦ నిందుధరుని
పూజ భోజనరాజి నం ♦ భోజనయన, భోజనము భుక్తిముక్తిసౌ ♦ భాగ్యములకు.

చ. అతిశయభుక్తిముక్తిఫల ♦ దామితశక్తిఁ జెలంగు శాంభవ
వ్రతములు గొన్ని యాగతిఁ బ్ర ♦ వర్తిలుచుండెడుఁగాని వానిలో

నతిశయ మిందువాసరము ♦ వావ్రతరాజము సర్వదేవసం
తతులకుఁ జంద్రమౌళియును ♦ దంపతు లింపెసలారఁ గాముసీ.

గీ. తరువరములందుఁ బారిజా♦తంబువోలె, గిరులలోన బంగారుకొండ భం♦గి, రుచిర నోము
నఖిలశుభదములగు వ్రతస♦ములలోన, సోమవారవ్రతంబు వి♦ఖ్యాతము గద.

సీ. సోమవారవ్రత ♦ స్ఫుటభానుబింబంబు, పుణ్యాబ్జపద్మము ♦ బోధకంబు
సోమవారవ్రత ♦ భీమజీమూతంబు, పాపదావానల ♦ భంజనంబు
సోమవారవ్రత ♦ సురభూజరాజంబు, కామితఫలదాన ♦ కారణంబు
సోమవారవ్రతా ♦ శుగమహావేగంబు, దారిద్ర్యజలదాళి ♦ దారకంబు
సోమవారమహావ్రత ♦ కామవిశిఖ, సముదయంబు ద్రుతముగను ♦ గ్రమము దాప
వర్గలక్ష్మీనివాసంబు ♦ వాతికుడగు, శీతరోగాకరంబు దా ♦ జీవనంగ.

చ. సతతము భుక్తిముక్తిఫల ♦ సాధన మైన యిది సోమవారవ్రత
వ్రతములరంగ మర్త్యులకు ♦ దంబగు నిందుచే బోర్పు పెల్లనౌ,
పతి సురవాహినీధరుఁడు ♦ సన్నిధి సన్నిధిలీలనుండు న
ల్పతరలతాంతశేఖరుఁ ♦ డంబుల దానము నేయుమఁటచ్యుతిన్.

ఉ. యింద్రదుదేల్పులందు గంటుఁ ♦ డెందుక శాంభవుఁడౌ దయాస్వరూపుం
బందమునాన నెవ్వరును ♦ బెందనగంధ శోభయనా పరా
మందనిజాధ్రితంబు వసి ♦ యుండునతని శ్రీనివాసమందులో
గ్రిందనితల్లవారి గతిఁ ♦ గింపఁగనన్న పరిహారముద్యోతిన్.

సీ. జలరాశిధృతధార ♦ ధర్వంసహావిలా, సగతి సోగతిఁగల్గ ♦ ననవిభుండు
విలసితాలంకార ♦ విస్తారభాగతి, సృష్టి సోగతి జెప్పఁ ♦ గోత్రపుటుఁడు
రంభాదిసురసతా ♦ రత్నపుష్పుఁడగుచు, పారి సోగతి మిర ♦ దమ్ముగౌరు
కైలాసగిరిదరీ ♦ గతకిన్నరీగతి, విలసోగతిదమ్ము ♦ వింతపొమ్ము
నిమిషాంతకరభవన్మౌని ♦ నియతిచేత, రాజబింబాస్య సోమవా ♦ రవ్రతంబుఁ
బూనినొనరించు పగమునై ♦ పుణ్యపుణ్య, ఘనులం గొందఱుభరయందుఁ ♦ గలుగవన్న

గీ: జలజనయన యొమ్మావధూ ♦ సహితుఁడైన, మదనవైరికి సోమవా ♦ రంబువలయం
నతనిపేరను విశ్రుతం ♦ బైనయట్టి, సోమవారంబు కామిత ♦ సోమదంబు.

సీ. ఉర్వీసుపర్వుఁ డ ♦ ఖర్వగీర్వాణ్యుర్వ, విద్యానవద్యుఁడై ♦ వెలయుచుండు
రాజనందనుఁ డట్టి ♦ రాజపుంజీతపదుండు, ఘోరవిభ్రాజిత ♦ స్ఫూర్తిఁ గాంచు

---

1 శంకరింప భవసి (పాఠాంతరము)

నూఱుసంవత్సరము ని ♦ త్యోర్యమేరుసమాన, చాయకాంచనరాశి ♦ సంగ్రహించు
శూద్రుండు సద్విజో ♦ న్నిద్రసేవారూప, భద్రపదవ్యాప్తి ♦ భవముఁ గాంచు
సతులు పతివల్లభత్వంబు ♦ సంగ్రహింతు, రతివ యతివాంఛితార్థంబు ♦ లందుచుందు
జనములకునెల్ల సౌఖ్యశోభా ♦ జనములగుచు, దధ్యముగ సోమవారవ్ర ♦ తంబుచేత.

సీ. ఏకాతపత్రభూ ♦ లోకసామ్రాజ్యలా, భౌన్నత్యమున గాంచ ♦ గన్నవారు
మణివిమానాధిరో ♦ హణముచేఁ ద్రైలోక్య, సంచారమునకు వాం ♦ ఛించువారు
రాజతాచలసూక్ష్మ ♦ రత్నసౌధాంచలా, చంచలక్రీడఁ గా ♦ ంక్షించువారు
ప్రమథేశుకొలువుకూ ♦ టమునందు మిత్రులై, ద్వారకంబుఁ గననాత్మఁ ♦ దలఁచువారు
పరమయోగీశ్వరులకును ♦ బ్రాప్యమైన, మృడుని సారూప్యమునకుఁ గా ♦ మించువారు
రాజబింబాస్య సోమవా ♦ రవ్రతమ్ము, యూనిరతి గాక చరితార్థు ♦ లౌదురెట్లు.

సీ. చిరదరిద్రాణతా ♦ పరికల్పితులు ల, క్ష్మీకటాక్షాలోక ♦ సిద్ధియిచ్చు
ననపత్యతానిర్వి ♦ ణ్ణచిత్తులగువారి, కనురూపసంతాన ♦ మలరఁ జేయుఁ
బతివియోగాతిప ♦ ప్తచిత్తలగు సతులకుఁ, బతియోగసంతోష ♦ భర మొసఁగుఁ
బ్రతిపక్షులఁ బరా ♦ జితులైనవారికి, నధికవిజయోత్సాహ ♦ మబ్బఁజేయు
జనులకభిరామశేముషీ ♦ సరణి యిచ్చు, సేమిఘటియింపఁజాల దో ♦ యిందువదన.
సోమవారవ్రతంబు ని ♦ స్సీమనియమ, పరులైనట్టి శివభక్త ♦ జనులకెల్ల.

గీ. అమృతకరు వాసరమునందు ♦ నవనతాంగి, యమృతకరశేఖరుని పూజ ♦ యర్చనేని
యమృతకర మాటకే సరి ♦ యగుటవలన, దమృతభోజను లాశ్చర్య ♦ మనినుతింప.

గీ. అనుచునయ్యోగివరులు గ్రా ♦ వనిత సోమ, వాసరవ్రతమహిమంబు ♦ వరుసఁ దెలుపఁ
జిత్రవర్మకుమారి వై ♦ చిత్రివెలయఁ, బులకితనిజాంగలతికయై ♦ పలికె నిట్లు.

ఉ. పావనినీవు నాపయిఁ గృ ♦ పారసపూరసమృద్ధిఁ గాంచి యెం
తే విశదంబుగాఁ జెపుప ♦ తివ్రతచర్య లెఱుంగఁ జేయుచోఁ
దావకవాక్సుధారసముఁ ♦ ద్రావఁగ వీనులు చల్లనయ్యె నా
జీవనమెల్లఁ బావనతఁ ♦ జెందెఁ దలంగె నశేషదోషమున్.

గీ. శివునియానతి నన్ను ర ♦ క్షించుకొఱకుఁ, గానవచ్చెడి పార్వతీ ♦ కాంత వేమొ
యెన్నఁగల భాగ్యదేవత ♦ వేమొకాక, మానివరకాంతవే నీవు ♦ మంజువాణి.

వ. అనుచుఁ బునఃపునరభివాదనంబుఁ జేసి నిటలతటంబున నంజలిపుటంబు ఘటించి యా కుటిలకుంతల మానికాంత కిట్లనియె.

సీ. వినవమ్మ మున్ను నే నొనియించినట్టి యా, సమయంబునను విప్రజనులఁ బిలచి
మాతండ్రి యడుగంగ మహిదేవతావరుం, డొక్కరుం డీపిక బోత్పలాక్షి
చిరకాలపరియోగ వరపుణ్యవతియును, బహుపుత్రవతియునై పసిఁడిపిల్లు
నని పలుక్కనంతలో నన్యభూసురమౌళి, పసుపాలుఁగవ యేఁటఁ బంకజాక్షి
యమితవైధవ్యదుఃఖంబు లందు ననియె, నంట మహానటునాజ్ఞయై యెన్నొ యనఘ
దుస్తరవిషాదవారాశి నిస్తరింప, యుక్తి యేమియుఁ దెలియక యున్నదాన.

ఉ. ఓనలినాక్షి యాతనిమహోగ్రప్రఁబలుక్క సఖీముఖంబుచే
వీనులుసోఁకుటాదిగ నవీనముగాఁగ బడిఁజనించె నె
మ్మేను సుఖత్వమందఁ గను మీ యట్టి దురంతరూపవిం
తానలకీల యార్పఁగదవమ్మ దయారసవర్షసంగతిన్.

గీ. అట్లుకానున్నదో యీశ్వరాజ్ఞచేతఁ, గాక వేఱొక్కచందమా కార్యమానొ
యింటు బింబాస్య యీ తెంపు నేర్పరించి, చల్లఁగాఁ జేయు మామక స్వాంతవీథి.

గీ. అనిన దరహాసచంద్రికలాననేందు, విపులతరచంద్రికలతోడ వియ్యమందఁ
గందళితకరుణావలోకములఁ గనుల, వదన నీక్షించి యాసింద్రి వనిత పలికె.

మ. భవితవ్యంబెటులయ్యెనేని చెలియా ప్రత్యగ్రమత్యగ్రజ
న్మవచోభిల యశేషమున్ విడచి నా నాపీనసంరక్షణ
ప్రవణోదారకృపారతిం బశుపతిన్ భావింపు నత్యున్నత
ప్లవమాఁ దచ్చరణారవిందయుగ మూపద్ఘోరవారాశికిన్.

సీ. ఆశ్రితశ్రేణికి నభయ మిచ్చుటకునై, శివుఁడు సంకల్పంబుఁ జేసినాఁడు
దీనులఁ గరుణార్ద్రదృష్టిచే నరయంగఁ, జంద్రమౌళి ప్రతిజ్ఞ సల్పినాఁడు
భక్తకోటులకు నాపన్నివారణసేయఁ, బురశాసనుఁడు దీక్షఁ బూనినాఁడు
కాండిశీకశ్రేణిఁ గావంగ నద్రిజా, నాథుండు శపథం బొనర్చినాఁడు
గట్టిగా సాక్షిఁ దనునమ్మినట్టి జనుల, కభిమతము లిచ్చుటకుఁ దక్షకాహిరాజ
కంకణముఁ గేల(గట్టిగాఁ)గట్టినాఁడు, చింత నీకింత వలవదో చిగురుబోణి.

సీ. పాపోగ్రరూపసర్పముల దర్పములెల్ల, హరునినామము తార్క్ష్యుఁడై యణఁచు
గండదోషమదవేదండకాండంబుల, శివపూజ సింహమై చెండివైచు
తాపత్రయాఖిలతాపంబు నీశ్వర, ధ్యానంబు జలధరంబై హరించు
నమితాజవంజవతిమిరంబు నభవమం, త్రావృత్తి దినపదీప్తియై తెరల్చు

ఘనతరవిషాదదుర్గ్రహ♦గ్రాహపరము, పాపదాంభోధిఁ బ్రసవసా♦యకవిరోధి
భక్తి నావబకేలియై♦పరిహరించు, నమ్మ మదినమ్మనమ్మ స♦త్యమ్ముగాఁగ.

గీ. హరుని గిరికన్యకామనో♦హరుని బొంద, బల్లవను లాశ్రయింపు మా♦పల్లవములు
చేరవమ్మ భక్తిమార్గంబు♦చేరవమ్మ, యింతి మది నంతఁ జేసెదీ♦వింత రేల.

ఉ. చిత్తజునిల్చినట్టి కొర♦చిత్తము గెల్వఁగఁజాలినమ్మ న
మ్మత్తగజేంద్రగామిని ను♦మారమణిం రమణీయభక్తిచే
హత్తిన చిత్తవృత్తి వెల♦యం గలకంఠి భజింపవమ్మ నీ
చిత్తమునందుఁ గోర్కెలగు♦చింతలకంతము గానవయ్యెడిన్.

సీ. కీర్తింపు మాటికి♦గిరిరాజకన్యక, భాషింపు వేమారు♦ఫాలనయనుఁ
మదినిల్పు మదశాంగ♦మథను పట్టపురాణి, భావింపు పార్వతీ♦ప్రాణభర్తఁ
బూజింపు మనయంబు♦భువనైకజనయిత్రి, నర్చన సేయుము బ్ర♦హ్మాండజనకు
నాశ్రయింపుము కదంబ♦కాననకృతకేళి, శరణమందుము రౌప్య♦శైలనిలయు
నమ్ము సేవ్యమును షడా♦ననుని తల్లి, విశ్వసింపు మదిలోన♦విశ్వభర్తఁ
చంద్రవదన యుమామహే♦శ్వరులకన్న, దీనజనులకు వేఱొక్క♦దిక్కుఁ గలదె.

గీ. సర్వమంగళ యా హిమ♦శైలకన్య, పరమశివుఁడ మ్మహాదేవి♦ప్రాణభర్త
వారి భజియింపు వారికో♦వారిజాక్షి, వివిధకల్యాణలాభ మే♦విస్మయంబు.

ఉ. నావుడు మామహేశులన♦నంతదయాభ్యుదయప్రకాశులం
సేవయొనర్చు వేళయు వి♦శేషవిధానము సేర్పరింపు మో
పావనమూర్తి యన్న నర♦పాలతనూభవఁ గాంచి పల్కె భూ
దేవతధూర్జటి మాటికిని♦దేనియలీనుమృదూక్తిచాతురిన్.

గీ. సరసిజదళాక్షి సోమవా♦సరమునందు, హరునిఁ బూజింప గౌరీస♦మన్వితముగఁ
దద్వ్రతము నీవుఁ గల్పపా♦దపముకీర్తి, సకలవాంఛాఫలంబులు♦సంఘటించు.

సీ. ఉడురాజుదినము ప్ర♦త్యూషకాలమునందు, మహితపుణ్యవధూస♦మన్వితముగ
జహ్నుకన్యాజల♦స్నానంబుఁ గావించి, ధూతధౌతాంబరం♦బులు ధరించి
చంద్రఖండకిరీట♦సత్కథాశ్రవణన, దుతఁ గొంత సమయంబు♦జరిపి యంత
రమణీయపంచవ♦ర్ణకరంగవల్లికా, సుమమాల్యదళతోర♦ణములచేత
వివులపట్టాంశుకవితాన♦వితతిచేత, శివుని పూజాగృహంబుఁ గై♦సేసి యంత
దోషవిరహితమతిఁ బ్ర♦దోషవేళ, శివునిఁ బూజింపవలయు నో♦చిగురుబోఁడి

క. మరకతచంద్రశిలాదిక, విరచితలింగంబునందు ♦ విశ్వైకపతిం
గిరిజాసమేతముగ సు, స్థిరమతి భావించి పూజ ♦ సేయంగఁదగున్.

గీ. అంత నావాహనాసనా ♦ ర్ఘ్యాదులైన, షోడశమహోపచారముల్ ♦ సోమఖండ
ధరునకును భక్తి నర్పించు ♦ సుందరాంగి, తత్ప్రకారయుక్తమైన చి ♦ త్తంబుచేత.

గీ. వాహనీకృతహంస ♦ దా దివ్యదవ, వాహనుని భక్తిపూర్వకం ♦ బావాహనంబు
జేసి కిన శేషవాంఛార్థ ♦ దోహనంబు, ముక్తివనితానితాంతప ♦ మోహనంబు.

ఉ. ఆసనకాదిభావ్యపదుఁ ♦ డైన యుమాపతికిన్ వినూత్నర
త్నాసన మేకచిత్తమున ♦ నర్పణసేయుచు మహోత్కంఠఁ గాంచి యు
ద్భాసనముల్ గుణోత్తమప ♦ దాన్వితులై విలసింప్రదమ్న ప
ద్మాసనపద్మలోచనము ♦ ఖ్యామరవర్యులు హంసగామినీ.

గీ. భక్తిఁ బలుమఱు శైలజా ♦ ప్రాణపతికి, నర్ఘ్యపాద్యంబు లర్పించు ♦ నతనిఁ గాంచి
యర్ఘ్యపాద్యంబు లర్పింతు ♦ రా సుధాంశు, శకలకోటీరునాస్థాన ♦ సభ్యజనులు.

సీ. ప్రత్యగ్రరూపతా ♦ పత్రియాపావక, జ్వాల లార్పింపఁగఁ ♦ జాలునదియు
విమలక్రియాపల్ల ♦ వితపుణ్యవల్లికా, జాలంబుఁ బోషింపఁ ♦ జాలునదియు
బహుకాలజన్మాయత ♦ పాతకపంకసం, క్షాళనం బొనరింపఁ ♦ జాలునదియుఁ
బ్రాప్తసుస్థిరస్వర్గసంగత ♦ పితృదేవతాసిద్ధి, సానివృత్తి యొనర్పఁ ♦ జాలునదియు
నాటి యాదిత్యధరణీధ ♦ రేంద్రచాపు, విలసితంబైన శీర్షాగ్ర ♦ తలమునందు
నర్పితంబయ్యె భక్తిస ♦ మన్వితముగ, నిర్మలంబైన యభిషేక ♦ నీరధార.

సీ. బహుళశాస్త్ర[1]గణమహా ♦ గహనాంతరములందుఁ, దప్పుదారులఁ దారు ♦ దప్పియెల్లఁ
జనుమొహింపనాటోగ ♦ యోగక్రియాగత, కలుషసంతతి యైన ♦ కలఁక యెల్లఁ
బలుమితపోవిభవసం ♦ భవతాంతరాయసం, కాకళంకాదిక ♦ గ్లాని యెల్ల
సుమబాణవిక్రమ ♦ విక్రమసముద్గ్రజ్ఞాన, మేదురాంబుధి నీఁదు ♦ ఖేద మెల్లఁ
దీరు నే సారసాసన ♦ మేరుశైల, చాపకార్ముకధరనిర్వ ♦ చారభక్తి,
సారరూపసుధారస ♦ ధారఁ దనియ, సాపఁగోనలేని నరుని కెం ♦ దైనఁ గాని.

ఉ. అంబరకల్పితాంబరుని ♦ కంబరమర్పణసేయు నాతఁడో
యంబుజపత్రనేత్ర విను ♦ మంబరమధ్యవిహారిహారిది
లంబకచాకచాంచలద ♦ లాచలభావశుభావహోత్తరీ
యాంబరముల్ ధరించుకొన ♦ కాంబరముఖ్యులు సత్కరింపఁగన్.

1 యథామూలము.

ఉ. గంధగజాసురారికిసు ♦ గంధసమర్పణ సేయువాఁడు పు
ష్పంధయనీలవేణి విను ♦ ధర్మసరోజవిరాజి దేవతా
సింధుతటీపరిస్ఫుటవి ♦ శేషవికస్వరపారిజాతసం
బంధి సుగంధియోగమున ♦ మాటికిఁ జెందు నతిప్రమోదమున్.

గీ. రక్తతామరలొసఁగని ♦ ర్కలదయాక, టాక్షతాశాలియైనశీ ♦ తాంశుమౌళి
కక్షతము లెవ్వఁడర్పించు ♦ నంబుజాక్షి, యక్షయము లౌను వానిపు ♦ ణ్యంబు లెల్ల.

గీ. పుష్పవిలుకాని గెల్చిన ♦ ప్రౌఢ తలను, బువ్విడినమానవుఁడు నిటఁ ♦ బుష్పమాలి
పుష్పలసదవ్వులంగన్న ♦ పాలుపుకరపు, పుష్పధరియిందు సౌటలఁ ♦ బుష్పవాటి.

చ. భువనములందు ధూమములు ♦ భూమపయోధరకారణంబులై
భువనములెప్పుడుం గురియు ♦ భూధరరాజకుమారికామనో
ధవునకు నర్పితంబగును ♦ దంచితధూపమునందు ధూమముల్
వివిధమనోరథార్థములు ♦ వేమరునుం గురియున్ దలోదరీ.

ఉ. ఇందుకళావతంసునకు ♦ నిచ్చిన దీపము మానసంబులోఁ
జెందమమెల్లఁ బోనణఁచు ♦ బీరము చూపుట యేమిచిత్రమిం
కొందఁగశాప్యభూధరము ♦ నొద్దకుఁ బోయెడి ప్రోడ పద్యవ్వ
ల్లందగుకోటిచుక్కర ♦ దీపికలై వెనువెంటనందఁడున్.

సీ. షణ్ముఖునిఁగన్న పోడకో ♦ చంచలాక్షి, షడ్రసాహారములఁదృప్తి ♦ సలుపు జనుఁడు
షట్ప్రకారవికారవ ♦ ర్జంబుగాఁగ, షడ్గుణైశ్వర్యమందు ని ♦ స్సంశయముగ.

సీ. చంద్రమౌళికిఁ గర్పూర ♦ శకలకలిత, మైన తాంబూలమర్పించు ♦ బయ్యనేని
సరసముక్తవధూటికా ♦ పరిణయప్ర, ధానతాంబూల మడియెయగాఁ ♦ దరళనేత్రి.

ఉ. రాజితశైలభర్తకు వి ♦ రాజితభక్తినిరూఢి వీవ నీ
రాజనమిచ్చు వానిఁగని ♦ రాజమణీరమణీయశేఖర
భ్రాజితనూత్నరత్నఘృణి ♦ పంక్తులచేత మృగాయతాక్షి నీ
రాజనమిత్తు రాదరభ ♦ రంబునఁ దత్పదపద్మసన్నిధిన్.

ఉ. కంజదళాయతాక్షి శివ ♦ కంతు నమంచితభక్తిఁ జేరి పు
ష్పాంజలి యెవ్వఁడేనొసఁగు ♦ నంచితరాగపరాగతాప్సరః
కంజవిలోచనల్ నవవి ♦ కాసమనోహరపారిజాతపు
ష్పాంజలులన్ మహామహుని ♦ యాదలఁ జల్లుదురుల్లసింపుచున్.

గీ. దక్షవాటిక నియమప్రస ♦ వత్తిరాజు, దక్షిణావర్త శంఖము ♦ తరలనేత్రి
దక్షరోమునిఁ గోపప్ర ♦ ధానదాత, వీర్యరాజుల నదలించి ♦ విక్రమించు.

ఉ. మానవలోకనాయకుఁడు ♦ మారిక భక్తిభరంబుమీఱఁగా
మానక సేయుఁ బానిఁగని ♦ యోనతి సేయుఁ సదాశివుఁడు స్వ
స్థాన మతిక్రమించి సుర ♦ సంఘములెల్ల విచిత్రమంద స్వ
స్థానమునందు నుండుటకు ♦ సారసపత్రవిశాలలోచనా.

క. మహితంబగు శివపూజా, మహిమం బిట్టిదగు రాట్కు ♦ మారిక యదియుం
బహునామనిమగ్నమున, బహుగుణఫలదాయకత్వ ♦ పటిమ స్వల్పయున్.

సీ. సుగుణ యామునఁ గాన నియమంబు ♦ మనమునఁ గన్న, విశ్వపతిపూజ భక్తిగా ♦ వించినిత్య
దంపతులపూజ సేయుము ♦ తగ నటంచు, దంపతులు గాఁగ భాషించి ♦ తరళనేత్రి.

ఉ. బాలిక విప్రవర్గమును ♦ బావన భూమిసురవ్రజంబు నీ
జాలముగూడి భోజనము ♦ సల్పు మనంతరమిట్టి పత్రియా
పాలఁ బ్రతింపు వాసరము ♦ సిద్ధగతిన్ వ్రతమాచరించు నీ
పాల నవశ్యమున్ భువన ♦ పాలుఁడు చాల దయాళుఁ డయ్యెడున్.

లఘు. ప. అను మన్మథసమారి ♦ యాజ్ఞ వలుకు, గని, గమని సోమవార ♦ వ్రతంబుఁ
దాల్చి మతి నుండఁ బార్వ ♦ తీభక్త భక్తిగా, నిత్యవృత్తిఁ గొంత ♦ సన్నుతించి.

క. ఉభయోగ విను సుము గౌరియుం, నభినవశౌశిష్యునందు ♦ గనిశమ సీతం
శుభము లొసఁగె దని యా, యుభయాత్మక మజానిమంత్రి ♦ ముపదేశించెన్.

చ. అతులచరిత్ర భవ్యయగు ♦ నాన్యపరస్వగు శైవమార్గవిమా
గతి విడిచి యిందఁ బాద్యములు ♦ క్రమవరుణాసనాదర్ఘ్య భూ
షితపదపద్మయు రయణ ♦ దేఁ బలుదీపనలిచ్చి సానిరా
ట్సతి దనియున్ దవియగుణ ♦ సంబనిత్రపమ దాంతరంగయై.

ఉ. ఆసరనాథశర్వయది ♦ యోజిగ నీశ్వరపాదపంకజ
ధ్యానము సోమవాసరము ♦ నాక్రతిచర్యయు మైనభక్తిప
న్మానము విప్రదంపతిస ♦ మాజసపర్యయుం భక్తిఁ జేయుమన్
మానుగఁ గాలయాపన ము ♦ సర్వము నుండెఁ బ్రమాదయానయై.

ఉ. అంతటఁ బుత్రవర్గమున ♦ నగ్రణి యర్మ్యగుణాభిరామ నీ
మంతిని యోత్రనాయకస ♦ మాగమయోగ్య నవీనయౌవనా

క్రాంతి నితాంతముం దనరఁ ♦ గాంచి నిజాప్తజనంబుతోడ నీ
కాంతినునందు నిట్లనియె ♦ నందితనీతివివేకసంగతిన్.

క. సీమంతినీకుమారిక, భామాజనతామతల్లి ♦ పరిణయయోగ్య
శ్రీమహిమ వెలయుచున్నది, యీమగువకుఁ దగినవరునిఁ ♦ జెప్పఁడె నియతిన్.

ఉ. ఒక్కగుణంబుగల్గ మఱి ♦ యొక్కటి తక్కువగాని యన్నిటం
జక్కనయైనవాని మహి ♦ దక్రమునం బరికించి కానరాఁ
డొక్కఁడు నున్నవాఁడో కాని ♦ శోభనమం దగు రాజనందనుం
డక్కట పద్మసంభవుని ♦ యానతి యెట్టి ప్రకారమయ్యెనో.

సీ. ఘనకులీనత్వంబు ♦ గలవాని కిచ్చిన, జనియించు సవమాన ♦ శంక యాత్మ
లక్ష్మీకటాక్షులీ ♦ లాశాలి కిచ్చిన, జరగుసపత్నికా ♦ శంక యదట
నవయౌవనసురసా ♦ హసికి నర్పించిన, సంఘటించు వియోగ ♦ శంక యదట
శ్రుతిపారగునకు ♦ శుచితునితోఁ గూర్చిన, సమకూరు వైరాగ్య ♦ శంక యాత్మ
కన్యకెటువంటిసద్గుణ ♦ గౌరవమునఁ, జెలఁగుమగనికి నిల్లాలిఁ ♦ జేసిరేని
జనకుహృదయంబు ప్రమదశో♦కంబుఁ గనక, సంతతంబును సంశయ ♦ క్రాంతిఁ జెందు.

గీ. కమలతండ్రి కనేకభం ♦ గములుగల్గె, గిరిజతండ్రియుఁ జూపదా ♦ కీర్తిఁ గనియె
గంగతండ్రియు నెదఁగళం ♦ కము ధరించెఁ, గన్యఁ గన్నట్టివారుఁ దుః ♦ ఖ్యంబుఁ గాంచి

సీ. హిమవంతుఁడంతయు ♦ త్రిమునీతిరిధికన్య, కను విషాదాయుగ్య ♦ గాదె
గలశవారిధియంత ♦ ఘనుఁ డాత్మనందని, ననివాసవేళగా ♦ నాదరించె
దైవతుఁడంత ధా ♦ త్రీవరుఁ డసు కుమారి, మోహవాక్పతి నొక్క ♦ మునకు
నల పులోమునియంత ♦ బలవికృమార్యుఁడు, సుతశత మస్యసం ♦ గతికిఁ జేసి
నాఁడు బిడ్డలఁ దగినచో ♦ ట బసికూర్చ, నేరరెటువంటివారును ♦ నిటలనయను
నాజ్ఞ యేరీతి వర్తించెన ♦ ట్లుగాక, కలదె యొండైన నన్యపరి ♦ కారమకట.

గీ. అయిన మీబుద్ధిబలముచే ♦ నరయవలయుఁ, నిఖిలగుణవతి సీమంతి ♦ నీకుమారి
కెనయనఁ గఁ జాలినట్టి రా ♦ జేంద్రతనయుఁ, వలయగిరిమధ్యధారుణీ ♦ వలయమునను.

వ. అయిన సచివశేఖరశేముషీవైశద్యవిద్యాప్రదీప్తులైనతదీయాప్తులందఱుం బలువిధంబుల
విచారించి యొకముఖ్యంబున నిట్లనిరి.

గీ. ఒకగుణము గల్గియుండ వే ♦ ఱొకటి వెలితి, గాక సకలగుణాధిక ♦ గౌరవంబు
గలిగి నీకన్యకేనయోగ ♦ ఘనుఁ డొకండు, దొరకెనఁ దెంచ నిందుని ♦ లుని కొసిపటి.

చ. రంగదభంగకీర్తి నల ♦ రాజతనూభవుఁ డింద్రసేనుఁ డా
పంగరరంగసాహసవి ♦ శాలునకుం బ్రియనందనుండు చం
ద్రాంగదుఁ డంగనాజన ♦ వాంగజమూర్తి నిజాంతరంగశో
షాంగమహోగ్రవైరినిచ ♦ యాంగదుఁ డెన్నఁదగున్ ధరాస్థలిన్.

ఆ.వె. రత్నజాతులెల్ల ♦ రత్నాకరమునంద, నిలిపినట్టి కర్త ♦ కలిమి నేమి
జగములందు గల్గు ♦ సుగుణంబులన్నియు, నతనియందె నిల్పె ♦ నబ్జసూతి.

ఉ. దానపరాయణుండు ప్రమ ♦ దానవపంచశరుండు శాంభవ
ధ్యానవిధూతకల్మషుఁడు ♦ దర్పితశాత్రవగర్వభంజనుం
డానతరక్షణక్షమద ♦ యాపరిపూర్ణకటాక్షవీక్షణుం
డానృపసూతి నీసుతకు ♦ నర్హవరుండు ధరావరాగ్రణీ.

గీ. లలితగతి మీఱు నెలకువ ♦ న్నెలకుఁ బోలె, వికసితం బైన విరికిఁ దా ♦ వికిని బోలె
ధీరుఁడగు నింద్రసేనకు ♦ మారమణికి, నీసుతకు నర్హయోగంబు ♦ నిశ్చయంబు.

చ. అనుటయుఁ జిత్రవర్మమను ♦ జాగ్రణి యాహితలోకవాక్యముం
దనహృదయంబు నేకగతి ♦ దారసిలం గడునుబ్బ నబ్బరం
బును నగుమోముదమ్మిజిగి ♦ పొల్పనిజంబుగఁ జెల్ప వారికే
ల్లనియె ననూనవారిదన ♦ వారవధీరవరేణ్యవైఖరిన్.

గీ. అతులమతిలీల మీఱి మీ ♦ రన్న పలుకు, నస్మదాశయగతియు నై ♦ క్యంబుఁ జెందె
నరయ నిది పార్వతీయుమనో ♦ హరుననుగ్ర, హంబు దొరఁ గింతె కానియ ♦ న్యంబుగాదు.

వ. అదికావున నట్లసేయుందగుఁ దగినచారులం బాంచాలమహీభర్త సన్నిధికిఁ బనుప వలయునని సిద్ధాంతీకరించె నంతకమున్న సమున్నతతేజోవిరాజమానుండగు నింద్ర సేనకుమారు నాకారలీలావిశేషం బశేషంబు నభ్యాగతజనులవలనఁ గర్ణానందంబుగా విని సీమంతినీకన్యయు దైవానుకూలంబున నమ్మహారాజనందనునియంద యమందా నురాగంబు వహించె నట్టియెడ.

వనమయూరము. అంతటవసంతము దు ♦ రంతవిరహాంత
స్స్వాంతబహుచిత్తజవ ♦ సంతతిఁ గృతాంత
ప్రాంతవనికాంతరని ♦ రంతరలతాంతా
సంతశరకంతుజయ ♦ వంతము చెలంగెన్.

సీ. అతిజీర్ణపర్ణసం ♦ హతులకన్నను మున్న, రమణీనియుక్తధై ♦ ర్యములు జాఱె
బహుపల్లవాంకుర ♦ పటలికన్నను మున్నె, తరుణి చిత్తములహ ♦ ర్షములువాడ [illegible]

సమసకోకిలవిరా ♦ వము లోన్నను మున్న, యతివినుతదివ్యాకారా ♦ [illegible]
మతిత్రిశైలీనగనుత ♦ న్న తులకన్నను మున్న, భామునిపర్తిత్ర ముడు ♦ పనుబులు సుకర
ప్రకటితవిరాసభాసుర ♦ ప్రసవజాల, కన్నితమగరందకన్నగముల ♦ కన్నుమున్న
సిగపూలతో బాష్పవద్దంబు ♦ [illegible] స్తులెల్ల, నతిశయం బైన యొనర్గసం ♦ [illegible].

సీ. సవజాతవినిభవ ♦ ల్లవజాతయు ధిరిలా, సమస పల్లవములకం ♦ బాలు గాంగ
మునివర్శభమున్న ప్రశ్న ♦ మరమురీధి దయలు గలు, గతి [illegible] ♦ కలుగ గాంగ
ప్రత్యగ్రిలలసి ♦ సరిపదపల్లవాన్వయము, [illegible] ♦ పుంబులు గాంగ
నమితమగరందపూ ♦ రములు యోగసారంబు, సమస యోగవిరాజమ ♦ ప్రభలు గాంగ
నంచితామలక్ష్మని ♦ త్యాగపాలు, ఫలముషగంధులు మారీల ♦ లవము గాంగ
సకలభువనజనానంద ♦ జనకుడైన, మాధవుడు మాధవుని పోలి [illegible] ♦ [illegible]

సీ. సకలనియోగినీ ♦ జనబృందముల డెంద, ములు గొండలుప్పు సుకర ♦ [illegible]
సుమజాలసముదయ ♦ త్సుమరందరసపూర, ములసమ్మతి సోగ ♦ [illegible]
గతిజాని యతిజయా ♦ క్షితమహోర్జితకీర్తి, కాంక్షీదంబ్రజి [illegible] ♦ [illegible]
మునిమానసజ్ఞాన ♦ వనజాస్తమితి [illegible], మనికామమపమనిమ ♦ [illegible]
నాతతముగైన శమనది ♦ గ్జాతవాత, పోతములశీతమతి [illegible] ♦ [illegible]
నఖిలబుధజాలసామంతు ♦ డగుచసంతు, నంటియున్న [illegible] ♦ [illegible]

సీ. చంచపర్తిమానకో ♦ దండపర్తితాపపా, వకభిమసుమ ♦ [illegible] లసంగ
ముహుర్లలంకరణాస ♦ మ్మతితిలతాంగనా, ప్రకటితాంబుసరం ♦ [illegible] లసంగ
మాధవస్వామిస ♦ మానీతవనరమా, ధృతనీలరత్నసం ♦ [illegible] లసంగ
జాతిశుమాజాత ♦ సౌభాగ్యనిర్దశా(రంధ), కృద్దునితవా ♦ రము లసంగ
నఖిలదంపతిమానసా ♦ న్యోన్యనిబిడ, బంధకరణాభిలాషనం ♦ పన్నపద్మ
భవరచితనీలపట్టర ♦ జావు లసంగ, భ్రమరపంక్తు లుదీర్ణసం ♦ భ్రమములమ్ము.

సీ. విస్ఫురసమరేణు ♦ విసరకైతవముచే, బసమిూఱ భసితలే ♦ పనమొసంగి
రసలాలసాయత్త ♦ భసలకైతవముచే, బ్రకటరుదార్తిప్రమా ♦ [illegible] లొసంగి
కలకంఠకులకుహూ ♦ కారకైతవముచే, రమణీయుత్సవము ♦ త్రిము లొసంగి
యాతతకిసలయ ♦ వార్తికైతవముచే, లలితకాషాయుచే ♦ లము లొసంగి
చైత్రినామకదేశిక ♦ చక్రవర్తి, వృద్ధతరులకు నతికృపా ♦ వృద్ధిమెలయ
జిగిదగినయట్టియొకవింత ♦ చెలువమొన్న, బాశుపతదీక్ష యొసంగెనా ♦ [illegible]

చ. సరసవసంతగాయకుఁడు ♦ చాయగఁ బిల్చెఁ గలకంఠగీతవి
స్ఫురణముఁ బ్రబోధసుమముల ♦ పూర్ణపరిమళంబున నెల్ల పల్లవో
త్కరములయందు రాగములు ♦ గన్పడఁ జేయుచు మాటిమాటికిన్
గనుఁగొనునానికాయముల ♦ ముంగడ నుంచె రసాతిరేకమున్.

చ. సలలితచాతురిం దగుచు ♦ సంతతవిస్ఫురదుందు మత్తకో
కిలము ఖగన్వతిప్రభలఁగాఁ ♦ గని జనకర్ణసుఖప్రదంబుగాఁ
బలుకఁగఁ జేసి చాతురుల ♦ విస్ఫురణంబు ఘటింప లేమిఁ దాఁ
జలితులకై తపంబునన ♦ వాపయుతంబు వహించె నెంతయున్.

ఉ. అమ్మధుమాస(మమ్మరము ♦ యందుఁ)1 ప్రపాలతనూజపుష్పితో
ద్జమ్మున నగ్రిమప్రభల నవ్వ ♦ దంతురినిచ్చుచు విస్మయమ్మైన రా
గమ్మును వారిరాశిపటుఁ ♦ గన్ బరిపూర్ణవిధుండదేమోపమా
నమ్ముగ నెంతురంతనద ♦ నమ్ముగు చింత నితాంతరాంతమ్ముల.

ఉ. అన్యపరాతిశీతకిర ♦ ణాతతమోపవిలాస మెప్పుడున్
గన్నులఁగట్టినట్లు మదిఁ ♦ గన్పడ వ్రాసినయట్లు చాలనా
సన్నుతిఁగన్నయట్లు తను ♦ సంగతిఁ గాంచినయట్లు గాత్రసం
పన్నత నున్న చిత్తజుఁడు ♦ ..యనుఁ గాఁ దనమాయఁ బన్నఁగన్.

చ. పిలిచినఁ బల్కనోర్కరు ♦ విల్వక యున్నను బల్కు నుల్కతోఁ
జెలికయుటం దనం దలఁప ♦ చిందును బద్ద్యములంచ యందు రా
చిలుకను నెన్నఁడల్గయుఁ ♦ జేతికి రత్నపుబొమ్మఁ బిల్చు నె
చ్చెలియని నెచ్చెలిన్గనుఁ ♦ జేరదు కన్నులఁ బుత్రికామునిన్.

ఉ. ఏటియాకలఁబూన దోర ♦ వంటకంబూనినఁ గాని తద్గుణం
బ్రాణము సేయఁ గెడ్డాదు ♦ గొనిన శ్రుతిరాగవీల వి
న్నాణము లేమియున్ గనదు ♦ నాటికి నాఁటికిఁ బంచబాణుఁ డ
క్షీణశరాలిసాటి తన ♦ చిత్తము మెత్తఁగఁ జేయుచుండఁగన్.

ఉ. సంగతిదృష్టిఁ దక్కి గెలువఁ ♦ బాలిన చంద్రకిరీటి నందమున్
సంగవిలాసవైభవమ ♦ మగ్రతఁ జేఁ దను గెల్చినట్టి చం
ద్రాంగదు నందు నెఁడునన ♦ యంబును జేర్చి వహించె నంచు న
య్యంగజుఁ డగ్గనో యనఁగ ♦ నంగనఁ బాలఁ గలంగఁ జేయఁగన్.

1 మాఘముదమ్మ్యప్రభాల (మూలము)

సీ. బాష్పంబు వర్షధా ♦ రము వహించుటె కాక, ఘటికలన్నియు నట్ల ♦ కానసరయ్యె
శుభములన్నియు మహా ♦ శుభములౌటయెకాక, యఖిలాషసంతతు ♦ లట్లయయ్యె
గ్రీడలన్నియు విషా ♦ కృతివహించుటెకాక, ధైర్యంబు నటువంటి ♦ దారిమీఱె
వనజారిరుచులు దా ♦ వంబులౌటయెకాక, ప్రాసాదములునట్టి ♦ పగిది నుండె
నోఁటిపగపూని దానివే ♦ ఱొకటికూడి, కలికిచిత్తంబు మిపులఁజీ ♦ కాకుపఱచె
నతనుదేవతప్రాతికూ ♦ ల్యంబునొంద, నన్నియును బ్రతికూలంబు ♦ లగుటయుఁ దా.

చ. తరుణి యుమామహేశ్వరుని ♦ దన్ నెలకొల్పెడువేళ వారియు
ద్దతిమకుటాంచలంబుల సు ♦ ధాకరరేఖలు రెండుగూడి త
త్పరమదయాసుధారసము ♦ పైకొన నిండునటంచు నాత్మలోఁ
దరలతఁ గాంచురాకలకుఁ ♦ దాలఁగ లేమివసించు నేటికిన్.

సీ. మలయమారుతపాత ♦ కలనచేఁ జలియింప, పతిమేను లతయౌట ♦ సత్యమయ్యె
నిందుకాకలఁ జెంది ♦ కందుసుందరిమొగం, బరవిందమౌట యా ♦ ధార్థమయ్యె
అలవసంతునిచేత ♦ నలయుంగ నెలఁతయాం, త్తమజాతి యనుమాట ♦ తథ్యమయ్యె
నలులకైయలుగంగ ♦ నబలచంపకగంధి, యన్న ప్రసిద్ధి సి ♦ ద్ధాంతమయ్యె
మదనుబలమును పలుమాఱు ♦ నుచ్చరింపఁ, బణఁతిసౌందర్యలీల వి ♦ స్పష్టమయ్యెఁ
బరులు గావించునపకృతుల్ ♦ పరమపుణ్య, కరులకును భద్రకరములు ♦ గాకయున్నె

సీ. తెల్పులెచ్చటఁగన్నఁ ♦ బొలుపుమీఱ వితంద్ర, చంద్రాతపములంచు ♦ సంశయించు
నలుపెందుఁజూచినఁ ♦ జలితాలికులసమా, కులకోకిలములంచుఁ ♦ గలఁకఁగాంచు
నెఱుపులెచ్చోటని ♦ రీక్షించినఁ బ్రఫుల్ల, పల్లవోత్కరమంచుఁ ♦ బరిహరించుఁ
బచ్చలెచ్చటనేత్ర ♦ పథము జెందినను నం, చారకీరములంచు ♦ సంచలించుఁ
బద్మభవుకల్పితంబౌ ప్ర ♦ పంచమెల్ల, మదనబలరూపమే యుందు ♦ మదిఁదలంచు
నెనయునెడలేనివిరహాబ్ధి ♦ నీఁదువేళఁ, బద్మలోచన యతిశయ ♦ భ్రాంతిఁ జెంది.

ఉ. ఆకలకంఠి యాకరణి ♦ నంగజసాయకజాలబాధిత
వ్యాకులచిత్త యయ్యును ని ♦ రాకులతం శితకంఠపాదసే
వాకలనంబు శీతకర ♦ పాదమహావ్రతరాజచర్యయుం
గైకొనియుండె నాత్మ నధి ♦ కంబగు భక్తిభరంబుమీఱఁగన్.

వ. అంత.

మ. ఒకపద్మాకరతీరభూమి నొకలీ ♦ లోద్యానమధ్యంబునం
దొకచంద్రోపలసౌధసీమ నొకర ♦ త్నోదగ్రపీఠంబుపై

నొక రాకానిశావేళయందు నొకకీ ◆ రోద్గారసల్లాప గా
నొక సంగీతకళానిరూఢి నొకరా ◆ గోద్యుక్తి వాటింపఁగన్.

గీ. ఎందునంతంతకును బల్ల ◆ వించుమోహ, మించుకయు నాపరానిద్ద ◆ మించుప్రేమ
మించు తనమానసంబు ధ ◆ రించుగతిన, లంచుతతినైంద్రిసేనిఁ ద ◆ లంచుచుండె.

మ. శశికాంతంబులరీతి సర్వవిరహి ◆ స్వాంతంబులుం జీఱుగాఁ
గృశపద్మాకరలక్ష్మివైఖరివియోగి ◆ శ్రేణి భీతిల్లఁగా
దశదిగ్వ్యాపినియైన దర్పకయశో ◆ ధారాద్ధతీలీల నా
శశిబింబంబువితంద్ర చంద్రికమహో ◆ సాంద్రాకృతిన్ మీఱఁగన్.

ఉ. కుందములందు నందముగఁ ◆ గ్రుమ్మరి ముమ్మరమైన కమ్మతా
విందిలకించు చెందొవల ◆ విందులకుం గడుమెచ్చి యచ్చటం
జిందులుద్రొక్కి (త్రొక్కి) సర ◆ సీపరిశీలన మాచరించి యా
గంధపుఁగొండతెమ్మరలు ◆ గ్రమ్మఁగ నమ్మలికం బొనర్చుచున్.

గీ. చెఱకువిలుకాని బలుకాని ◆ [1]కఱకుటంబ, కములు తనయంగములు సురం ◆ గములుచేసి
మానధనమెల్ల హరియింప ◆ మగుడలేక, మనసు గడుఁజేదరికమందె ◆ మందయాన.

గీ. గుట్టు చెదరంగ ధైర్యంబు ◆ బట్టు వదల, వ్రీడతోఁ గూడి మానంబు ◆ నోడిపోవ
శాంతియును జెంద మనసువి ◆ భ్రాంతినొందఁ, గాంతయిట్లనుదుర్దశా ◆ క్రాంతయగుచు

క. [2]వలయించుకైదువదొర, యలయించుం జెఱకువింట ◆ నదరంటంగా
నలిగీతముఁ గలిగించఁగ, నలిగీతము దాము శుకపి ◆ కాళికరంబుల్.

ఉ. గ్రక్కునఁ గన్నచో విషముఁ ◆ గ్రక్కు నలిప్రకరంబు చయ్యిలో
రుక్కులు మేనికిన్ గడుఁజూ ◆ రుక్కులు నిక్కముగాఁగ నక్కటా
చెక్కుసముద్యోఁ బంచశరు ◆ వెక్కుసమానత రెండులేక యీ
చిక్కునకల్ల నామనసు ◆ చిక్కు సహింపఁక నేమిసేయుదున్.

ఉ. పువ్వులదవ్వులంనిలుచ ◆ భూరిశరంబులు చేరఁబోయినం
మవ్వపుఖాయులారయ న ◆ మందదళంబులు మేను సోఁకినన్
నవ్వులుగావు నాయదిని ◆ నమ్మఁగరాదిఁక నేమిసేయునో
యవ్వలదాజకాండములు ◆ నవ్వలరాజరుచిప్రకాండముల్. -

గీ. అనుచుఁ బూర్ణేందువదన యా ◆ యదన మదన, శరములకుఁజంద్రశరసము ◆ తక్కెరి
[ములకును

1 టందగములు (మూలము)   2 యథా మూలము.

గరము పాటీరమారుతాం ♦ కురములకును, గాక పెనుగాఁకతోడఁజీ ♦ కాకునొందు.

ఉ: వాడినమోముతీరు బల ♦ వంతపుకంతుని వింతదాడిచే
నోడినయట్టిభీరమును ♦ నోరిమిఁజున్నదిలేక వ్రీడతో
నాడినజెందమందమును ♦ నంగనకుం గనకైన నంతలోఁ
దోడిసఖీమణుల్ కలఁక ♦ తోఁ జెలఁగొందిన మానసంబులన్.

గీ. అంపజునుగూడి యిడిరేమి ♦ సుందరాంగి, చందమొక వింతయైనదా ♦ చందమామ
యల్లసురభల్లములుకాఁకఁ ♦ బెల్లుఁదల్ల, డిల్లుట నిజంబటంచు భీ ♦ తిల్లిరంత.

సీ. జడిగొన్న పూఁదేనె ♦ చదిసినతేమావి, చిగురులు సెజ్జగాఁ ♦ జేసెనొకతె
పెనుహిమంబునీటఁదోఁ ♦ గిన చల్వగలకల్వ, విరులప్పుయిని నిండ ♦ నెఱపెనొకతె
పుష్పాడి పచ్చక ♦ ప్పురముతోడను గూర్చి, తెఱుచుగా మామీఁదఁ ♦ బఱపెనొకతె
నెలజాలనీటితోఁ ♦ గలిపిన పన్నీరు, పెల్లుదట్టఁగ నందుఁ ♦ జల్లెనొకతె
తళుకువెన్నెలలోఁ గల ♦ జెళుకుగులుకు, కలిగిజిగిసన్నవలివంపు ♦ వలువఁగట్టి
వలమువలవనఁ గెంగేలు ♦ బలిమిఁబట్టి, చెలువఁజెలువైన పాన్పునఁ ♦ జేర్చెనొకతె.

సీ. పగబాలు కర్పూర ♦ సారంబుఁగలిపిన, మృదుచందనము మేన ♦ మెత్తిమెత్తి
కలువపూఁదేనెతోఁ ♦ గలసిన పన్నీరు, సారెసారెకుమీఁదఁ ♦ జల్లిచల్లి
సరసలామజ్జక ♦ సముదాయకృతతాళ, వృంతజాలములచే ♦ విసరివిసరి
సద్యస్సమానీత ♦ జలజనాళంబులు, వరహారలతలుగా ♦ వైచివైచి
మఱియుబహుయత్నములుపూని ♦ మానవతులు, చాలశైత్యోపచారముల్ ♦ సంఘటింప
నంతకంతకు మదనబా ♦ ణానలమునఁ, గాంతమృదులాంగలత యతి ♦ క్లాంతయయ్యె.

సీ. ఘనసాంద్రగతి నలం ♦ దిన చందనపుగంధ, మూష్మయుక్తంబుగా ♦ నుడుకజొచ్చె
సెజ్జగాఁగూర్చిన ♦ చిగురులన్నియుఁ జెడి, యతివిమర్దనఁ జూ ♦ ర్ణితములయ్యె
నచిరోపనీతంబు ♦ లయిన పంకజనాళ, హారవల్లులు ద్రెంచి ♦ నట్లయుండె
హిమవారిగలిపి సాం ♦ ద్రములుగాఁ జిలికించి, నట్టిపన్నీరదృ ♦ శ్యత వహించెఁ
జలువపనులెల్ల నీరీతి ♦ సలుపుచున్న, సతుల కరపల్లవంబుల ♦ చాయగలఁగె
నసమశరపావకక్రాంత ♦ యైన యట్టి, సుందరీమణి తనువల్లి ♦ సోఁకినంత.

వ. ఇవ్విధంబున.

చ. వనితకునంతనంత బల ♦ వంతపువెట్టల మేననెత్తుకొ
న్నను జెలికత్తెలెల్ల రతి ♦ నాయకసాయకతాపమంతయున్

మున శిశిరోపచారముల ♦ మానుపఁబూనుటయెల్ల నెన్నఁగా
ననలము నాజ్యధారఁ దగ ♦ నార్పఁదలంచు ప్రకారమయ్యెడిన్.

క. యిందుకుఁగర్త్తమరుండ, య్యిందుసురభిమందపవను ♦ లీతనికిఁ జెలుల్
సుందరినూరక యందఱుఁ, గుందించెదరనుచు మిపులఁ ♦ గుపితాత్మకతై

సీ. ద్విజరాజమౌళిపైఁ ♦ దివిరి నిశాకరుం, డడిదమెత్తిన పాత ♦ కాత్ముఁడొకఁడు
తనసహోదరి యింటి ♦ ఘనతరశ్రీయెల్లఁ, గొని ప్రకాశమునొందు ♦ క్రూరుఁడొకఁడు
విదితవనప్రియ ♦ ద్విజరాజి వంచనా, క్రాంతగాఁజేసిన ♦ ఖలుఁడొకండు
మొదలనావామ్యనెదిరి ♦ పాంథులకప, కారంబుసేయుచు ♦ శ్చారిరొకఁడు
మదనకుము దాప్తమధుమాస ♦ మందపవన, సంజ్ఞఁగలవీరు పరమదు ♦ ష్కర్మరతులు
భూరివిరహానలంబుచేఁ ♦ బొదువఁబడిన, సఖులఁగలఁచుట లోకయింత ♦ సంశయంబె.

క. తనుజాతుఁడవై మన్మథ, దనుజారినిరీతి నలుపఁ ♦ దగునే సతులన్
దనుజాతమైన రోగము, తనుధారులనలఁచు నదియుఁ ♦ దధ్యంబుసుమీ.

సీ. చపల(తా)పాశప ♦ కుమ్మగు నీయశ్వ, (ము ప్ర)రూపము గు నీశ ♦ తాంగకంబు
భువనాఘదరణవి ♦ స్ఫూర్తి నీదుపతాక, బహుళజన్మగతి నీ ♦ సహచరుండు
మధుపానసముదితో ♦ న్మాదంబు నీనారి, ఘనరజోయుతము నీ ♦ కార్ముకంబు
నియతవైషమ్య(ము ♦ నిన) సాయకంబులు, పంచమాన్వితము నీ ♦ బంట్లనూఁత
భావసంభవ యిటువంటి ♦ పరికరంబు, గుణసముగ్రంబుగా నేర్చి ♦ కూర్చుకొన్న
నీకు నీకుటిలాలకా ♦ నీకములకు, నార్తిగావించు పనియేమి ♦ యబ్బురంబు.

తే. మదనయెదసోకినంత నే ♦ మనుజతతుల, మతుల్ వేఁడులు ప్రుట్టిందు ♦ మదనమునకు
నీకునొకపేరు గల్పించె ♦ నిఖిలదిశల, నట్టిదవు నేర్పు వర్ణనీ ♦ యంబుగాదె.

క. కాంతారచాపుఁ డాతఁడు, కాంతారాజిం గలంచెఁ ♦ గాక వసూంటి
సంతానములకు నేటికి, సంతాపము జేసెదవుర ♦ సంతానీవున్.

ఉ. మత్తిలి రోలావసంత పలు ♦ మాలినులుమానుగఁ దావకీనదు
ర్వృత్తిరయిలుంగ శేకరణి ♦ వేఁగుఱు గాంచినఁ గాంచెఁగాక యా
యుత్తమజాతి వృక్షముస ♦ మున్నతి బూయక కాయకెంతయున్
రిత్తయియుండి నీగుణగ ♦ రిష్ఠత యెల్లనుఁ జాటి చెప్పదే.

సీ. అత్యంతతాపస ♦ మన్వితంబై రిక్త, సరసులతోడ గ్రీ ♦ ష్మంబునిలిచె
వనవృత్తి యేప్రొద్దుఁ ♦ గనికమలోల్లాస, విరహితంబై వర్ష ♦ వేళయుండె

జీవనజాల్పుతచేఁ గ్ర ◆ సించిన వాహినీ, సముదయంబుల కర ◆ ర్పసుమయమున శ్రీ
గళితమితోఁ గ్రిస్తృవ ◆ కలుషమై ప్రవతిలినా, కాంతికార్యంబు హే ◆ మంతమంచె
మిన్నులజడమయ్యె శశిరంబు ◆ మేలు మేలు, తేజమున నీవు వకీరు ◆ రాజవైన
యంతనే వంతకాంతాజ ◆ నాంతరంగ, కృంతనము సేయుచింతె నీ ◆ కెంత భరము.

ఉ. మాధవుఁడీ ధరన్ మును స ◆ మస్తపలాశదయంబుఁ గూల్పఁగా
బాధయణంగి లోకములు ◆ బ్రిస్ఫుటసమ్మదవృత్తిఁ గాంచె నీ
మాధవుఁ డాదరంబున స ◆ మస్తపలాశదయంబుఁ బెంపఁగా
బాధ జనింపదే భువన ◆ పంక్తులకెల్లను వేయు నేటికిన్.

ఆ.వె. మధుమాధవుఁడును ◆ మాత్సర్యమునఁ దరింప, జగములెల్ల నిలిచె ◆ శంక లేక
మనుజతతికి నేటి ◆ మధుమాధవైక్యంబు, నియతి వైపరీత్య ◆ నిరతిగాదె.

క. అమని కామని గానీ, కాముని కామన్న యడలు ◆ గా నీ చలిపై
నేమంచుం గినిసెదు నీ, వే మది యెఁ జాయలయ్యె ◆ వీయొడఁ జంద్రా.

చ. జలజము గాదు నెమ్మొగము ◆ చక్రయుగంబిది గాదు రోరుహం
బులయుగళంబు కాంతిపుల ◆ పొందొనరించె నటంచుఁ గాంచి చం
చలనయనం గలంచుటకు ◆ సారెఁ దలంచెద వింత యేటికిన్
బొలఁగు తొలంగు మిచ్చటఁ బ్ర ◆ దోషవిజృంభి తమోనిశాకరా.

చ. గురుతరయుక్తిచేఁ బ్రియులఁ ◆ గూడిన పీడిన వారిచెంతలం
గురియుట కేసుధారసము ◆ ఘోరవిషంబును రెండుఁ గూర్చియా
సరసిజసూతి నీతనువు ◆ సల్పినవాఁడు మృగాంక కానిచో
నిరవుగఁ జెల్పవల్పులవి ◆ యేటికి నీయెడఁ గానఁ ద్యువ్వడిన్.

ఆ.వె. గరళమూర్తి వౌటఁ ◆ గాంతాజనంబుఁ, గలఁచెదివు కల్ల ◆ గాదు చంద్ర
అమృతమూర్తివైన ◆ నమృతాంధసులు నిన్ను, మొనఁగి మ్రుగుడ నుద్భ ◆ వింతు వేలా.

సీ. పద్మినీజాతి లక్షణ ◆ పొందఁగాంచి, విధుమధులు కాంతఁ గలఁగించు ◆ విధము గన్నఁ
బాన్నిమై యుండి మలయాద్రి ◆ పవన నీవు, కలికి నలయింప నేల ని ◆ ప్కారణంబు.

సీ. దివిజాతిందముల గల్గ ◆ భువనభీకరుఁడైన, శిఖి కనిత్యముఁ బాన్ని ◆ సఖుఁడ వౌట
దశదిశల్ గలుగ నం ◆ తకనిరంతరనిశాం, తదిశాంతవిహరణో ◆ త్సాహి వౌట
ప్రాణులెల్లెడఁ గల్గఁ ◆ బ్రత్యగ్రగరళోగ్ర, జంతుసంతతికి భో ◆ జనమ వౌట
వివిధసూరులు గల్గ ◆ భువనోపకారవి, స్ఫురితమాజలదంబుఁ ◆ బోనడఁచుట

యాదిగా మీఱుసీరీతు ♦ లరసిచూడ, మందపవనకిశోర యా ♦ మందగమన
యందుఁ గినుకందు మురిఁ తెంపుఁ ♦ గందు వొందు, చందమేఁ చూడ యాశ్చర్య ♦ చర్య యానె

గీ. చలువవెదచల్లు కల్లని ♦ చ్చలువహించి, యానినాఁ డన్న వేఁడిగ ♦ రాభ్యంతరమున
భవముదరసంభవుండైన ♦ పావకుండు, మాకు నెఱిఁగి చుచున్నాఁడు ♦ మందపవన.

ఉ. చందనకోటరాంతరని ♦ శాంతములందు నె సంచరించి యా
యిందువతంసు హారముల ♦ హీనవిషంబుల మీఱు క్రూరపుం
జంద మమందబుద్ధిబల ♦ సంగయుతు లూహ యొనర్చితేని యీ
మందసమీర నిన్నుఁ బలు ♦ మారు మెసంగిన దోసమయ్యెడిన్.

మ. మలయవ్యాప్తిఁ జెలంగి యీవిరహులం ♦ మర్దించుటే కాక యు
మ్మలయవ్యాప్తి నెనీ వశేషభువనో ♦ న్మాదంబుఁ గావింపఁగాఁ
గల వింకమ్మలయానిలంబ మిపులం ♦ గారుణ్యహైన్యంబుచేఁ
జెలియం జాలిరె యేతదర్థము మహా ♦ ధీమంతులౌ వారలున్.

క. అనికాంతికంతకంతిమఁ, దనువల్లికయందు నతను ♦ తాపభరమునం
జనితముగఁ జకితమ్మగలుఁ, దనలందఱుఁ గూడి యధిక ♦ చకితాత్మకలై.

ఉ. వేలుపులం గనుంగొని ప్ర ♦ వీణతచే సతి యాదరింపు చు
ద్వేలద యావిలాసమున ♦ వేఁడిన యర్థము లెల్ల నియ్యఁగాఁ
జాలుదురింతె గాక మతి ♦ చాలక నిందయొనర్చి బాలకున్
జాలియ చాలఁ గూర్చితిమి ♦ బాలునికిన్ నుతిసేయఁ గాఁదగున్.

గీ. అనతాఖిలజనతాఖి ♦ లార్థజాల, దాయకా యా రతిప్రాణ ♦ దాయకాయ
ముఖ్యయోగిసమూహావి ♦ మోహసంవి, ధాయకాయ నమస్సంచ ♦ సాయకాయ.

సీ. ఇంద్రియంబుల నేల ♦ యేలఁజాలు వివర్త, మానచాంచల్యమా ♦ మానసంబు
మాధురీధుర నేలఁ ♦ మలయఁ బర్వంగ్రహ్యా, తారూఢిఁ గన్న కాం ♦ తాకరంబు
నిరతమిందిరకు మం ♦ దిర మేలయగుఁ బంక, జాతస్వరూపత ♦ సరసిజంబు
ధర జగత్ప్రాణమై ♦ పరఁగు నేల ప్రభంజ, నారూఢిఁ గలమంద ♦ మారుతంబు
హృదయసంభవ నీపుట్టి ♦ నిల్లువిల్లు, కాండమురధప్రికాండము ♦ గాక యున్న
నున్నతి లభించకున్నె నీ ♦ వున్న చోటఁ, గన్నె భాగ్యంబు చిన్నెలీ ♦ కరణిఁ గాక.

ఉ. గౌరిపయిం బురారికిన ♦ ఖండితరాగభరంబుఁ బూనె నీ
నేరుపు మాపఁగాఁగద జ ♦ నించెన దానను డాపరితాపవి

స్తారకుఁ డుగ్రతారకవి ♦ దారకుఁడై కనుపట్టె నంతయుం
గారణమీవ నీవలనఁ ♦ గా జగముల్మనియెన్మనోభవా.

సీ. కరికుంభముల యానఁ ♦ గదిసి కాంతాజన, స్తనకుంభముల యానఁ ♦ దరుమ లేదు
జిగికెంపుగమికోర్కెఁ ♦ దెగడి నెచ్చెలుల, కెమ్మోవికెంపుల కోర్కెఁ ♦ ద్రావ లేదు
భూమిపైఁ గామంబు ♦ పోఁదోలి బాలికా, కటిభూమికామంబు ♦ గప్ప లేదు
వసనాభిలాషంబు ♦ వదలి కాంతానంత, వసనాభిలాషంబు ♦ వంప లేదు
కలుములకు రోసి యైనను ♦ కంజముఖులు, చెలువములకు రోయరీ పాంథ ♦ కులములన్న
సరిది హరితీవ్రతురగ నీ ♦ యంబకముల, గములనగు భంగములపరిసం ♦ గములఁ గాదె.

క. వరబుతుగణసామంతా, చిరబాంధవపరిచయాను ♦ స్మృతరతికాంతా
పరితోషితవిపినాంతా, సరసాకృతిగుణనిశాంత ♦ శరణా వసంతా.

ఆ. వె. సురభివీవు సర్వ ♦ సుజనార్థసందోహ
దోహనంబు నీకు ♦ దొడ్డతనమె
మాధవుండ వీవు ♦ మహి యెల్ల రక్షించు
నాదరంబు నీకు ♦ నబ్బుడంబె.

సీ. కిసలయోత్కరసము ♦ ల్లసనకారివి నీవు, కిసలయాధర యీస ♦ ఖీలలామ
సుమదాలిసముదయ ♦ ప్రమదకారివి నీవు, సమదాలిచికుర యీ ♦ చంచలాక్షి
సుమజాలవికసన ♦ స్ఫురణకారివి నీవు, సుమకోమలాంగి యీ ♦ కమలగంధి
మేదురపికకుహూ ♦ నాదకారివి నీవు, పికవాణి యీ చంద్ర ♦ బింబవదన
యంగనకు నీకు నిన్నిటి ♦ యైన బాంధ, వమ్ము చెలువమ్ము వమ్ముగ ♦ ముమ్మరంపు
టలజడి యొనర్పనేర్పుచే ♦ నాననేల, యారకీవింత నీవింత ♦ రోవసంత.

పంచచామర. రసాలముఖ్యసాలరాజి ♦ రాజిలంగఁ జేయు ను
ప్రసన్నమూర్తి యెల్లమాని ♦ పద్మపాణి చెంత నీ
వసహ్యవృత్తిఁ దాల్ప నేల ♦ యా దయాలవాలమో
వసంత నీవు సంతసించి ♦ వారిజాక్షిఁ బ్రోవుమీ.

సీ. సముదితానంతసం ♦ తమసదంతావళ, హింసావిలాసమృ ♦ గేంద్ర చంద్ర
1 యమరాశనార్థఘ ♦ నాయాసపరిహారీ, సతతశాపసముదాయ ♦ సాంద్ర చంద్ర
తరణికరగ్లాన ♦ ధరణిసౌఖ్యావహా, చ్ఛత్సుధాకరణని ♦ స్తంద్ర చంద్ర
నిజచంద్రికాసము ♦ న్మేషవిశేషప్ర, సారనిర్జితసవ్య ♦ చంద్ర చంద్ర

---

1 యమిరాశాసాయఘ ♦ నా (మూలము)

సకలజగదేకకల్యాణ ♦ జనకపదస్థ, మందిరాసోదరత్వసా ♦ మర్థ్యగరిత
బంధురస్యాలభావసం ♦ బంధవర్ధనరత, సంతోషితోపేంద్ర ♦ శరణా చంద్ర.

చ. అమృతపయోధియం దుదయ ♦ మందిన యుత్తమవృత్తి గాక యో
యమృతమయూఖ లోకనిశ ♦ రావనపావనసత్క్రియామృతం
బమితముగా వహించిన ము ♦ రాసురవైరిమనంబునందు జ
న్మము గనినట్టినీవుఁ దగు ♦ నామృగనేత్రల నింత సేయఁగన్.

క. వందే త్వామ్మలయాచల, కందరచరదమరయువతి ♦ కచనిచయాంతా
మందేతరపరిమళభర, మందారాంతరవిహార ♦ మలయసమీరా.

పంచచామర. అమంద [1] చందనాద్రికాన ♦ నాంతసంగసౌరభో
ద్గమంబుఁ గొందునన్న యట్టి ♦ గట్టి యాస మీఱినో
సమీర రోసమీరతీశ ♦ సాయకానుసారతం
గుమారి దైన్యవార్ధిముంచు ♦ కోపముం దటారయన్.

గీ. ప్రాణమును నీవు ప్రాణిసం ♦ త్రాణకరణ, జీవనము నీవ జీవన ♦ శ్రీకనధిక
పావనము నీవ యీజగ ♦ త్పంక్తి కౌను, కారణము నీవ వివరింప ♦ గంధవాహ.

గీ. యీవు సారంగయానుండ ♦ వెంచి చూడ, రాజముఖియును మత్తసా ♦ రంగయాన
గంధవహ యిట్లభేదంబు ♦ గలుగుచుండ, నీవు చలియింపఁ జలియించు ♦ నీరజాక్షి.

ఆ. వె. అనుచు వనితలెల్ల ♦ నబలామనోభవ
గ్లాని మానుకొనుఁ ♦ బూనియిటుల
మదనసురభి దండ్రి ♦ మలయమారుతములఁ
జేరి ప్రార్థనంబు ♦ సేయు నంత.

క. అనృపకన్యక మదిఁ గా, మానలమొకయింత శాంత ♦ మగునట్లు గనన్
మానవతులెల్ల నతిశయ, తానందము నొందుచుండి ♦ రాసమయమునన్.

శా. ఫాలాభీలవిలోచనాంతరశిఖి ♦ ప్రవ్యక్తకీలావళీ
హేలానిర్జితపంచసాయకసురా ♦ ధీశాదిసంసేవితా
ప్రాలేయాద్రిసురాపగాధరతటీ ♦ పాటీరపంకాంకిత
శ్రీలాలిత్యమహాభుజాంతర ముని ♦ శ్రేణీమనోభావితా.

క. శరణాగతభరణ సుధా, శరణాంకిత దుర్జయోగ్ర ♦ సామజదైత్య
స్ఫురణహర శూలసాధన, ధరణీభుజగాధినాథ ♦ హారాభరణా.

---

1 చందనాద్రిసదృకా.

స్రగ్విణి. దీనధీ కల్పభూజా ♦ ధీరనిస్సంశయ
ధ్యానలీలాముఖం ♦ ధ్యానశస్త్రానిశం
శాంతసర్వోన్నత ♦ స్థానదానక్రియా
మానకారుణ్యపు ♦ ణ్యోదయాభ్యున్నతా.

గద్యము — ఇది శ్రీశైల నివాస భ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి కృపాపాత్ర
భారద్వాజ గోత్ర పవిత్ర పెనుమళ్ల సోమమంత్రి పౌత్ర పెద
నీల ప్రధానపుత్ర సకల సుకవి స్తుత్య సోమనామాత్య
ప్రణీతంబైన సీమంతినీకళ్యాణంబను మహా
ప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.
ఏతత్సర్వం శ్రీసదాశివబ్రహ్మార్పణమస్తు.



శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీసదాశివాయనమః.

సీమంతినీకల్యాణము.

తృతీయాశ్వాసము.

శ్రీమానసప్రియయాదిమ, హేమానితవైభవోద ◆ యశ్రీశైల
శ్రీమద్భ్రమరాంబాని, స్సీమప్రియతానివేశ ◆ శ్రీమల్లేశా.

వ. అవధరింపుము.

గీ. రజనికడచని వాసరా ◆ రంభమైనఁ, జిత్రవర్మావనీనాథ ◆ శేఖరుండు
కల్యకృత్యంబులెల్ల సా ◆ కల్యరీతిఁ, గడపి యేకాంతమున బంధు ◆ గణముఁ దాను.

వ. సుఖాసీనుండై తనతనయ వృత్తాంతంబు తదీయసఖీజనంబులవలన నాకర్ణించి దైవా
నుకూల్యంబున సంతసించి యిట్లని యాలోచనంబు చేసె.

ఉ. మామకమానసంబు హిత ◆ మంత్రిజనంబు నుదాత్తచిత్తచ
ర్యామహిమంబు నేకవిధ ◆ మై కనుపట్టిన నంతకాలయా
తామరసాక్షి డెందమును ◆ దాదృశమౌట గిరీంద్రకన్యకా
స్వామికటాక్షదృష్టికిని ◆ సాక్షిగదా వివరించి చూచినన్.

గీ. అటులఁగావున నింద్రసే ◆ నాత్మజునకుఁ, గుటిలకుంతలఁ బెండ్లిసే ◆ యుటశుభంబు
వారిచిత్తంబుఁ దెలియక ◆ వారిజాక్షి, నిత్తుమనరాదు కర్తవ్య ◆ మెద్దియింక.

ఉ. చారులచేత నమ్మనుజ ◆ చంద్రుని చిత్తమసంశయంబుగా
నారసికాని మానవతి ◆ నర్పణసేయుటఁ జెల్లరాదు పరి
జ్ఞారతిచేఁ బరేంగితము ◆ చందమెఱుంగఁగఁజాలు వారి నేఁ
డారసికాగ్రయాయి పురి ◆ కంపుట లెస్స రహస్యవైఖరిన్.

వ. అని తాదృశవిధయత్నంబునందు నత్యంతజాగరూకత్వంబు వహించె నంతకమున్న
యక్కడ.

గీ. సకలసూక్ష్మదృక్ప్రదీప్తిచే ♦ నప్రభుండు, తనయుని వివాహకార్యము ♦ తన్మనమున
మిత్రియుతుండై విచారించి ♦ చిత్రవర్మ, నృపతనయ సర్వకన్యగా ♦ నిశ్చయించె.

చ. చతురపురోహితద్విజుల ♦ సమ్మతిసంయుతులైన మంత్రులన్
హితకరులైన బాంధవుల ♦ హితపతులం బిలిపించి వారితో
నతిశయకౌతుకామృతర ♦ సానుభవంబును జిత్తవృత్తియు
న్నతిని వహింప నిట్లనియె ♦ నవ్యవికాసముఖారవిందుఁడై.

సీ. అఖిలదేశములనా ♦ ర్యావర్తదేశంబు, శేషకల్యాణల ♦ క్ష్మీప్రదంబు
రాజులందెల్లవి ♦ రాజగుణాఢ్యుఁడౌ, చిత్రవర్మనృపాల ♦ శేఖరుండు
దీపితదానప్ర ♦ తాపసాధుక్రియా, ర్జితమహోర్జితకీర్తి ♦ చేఁ జెలంగె
నామహీధవు పుత్రి ♦ సీమంతినీకన్య, ధన్యచారిత్రసౌం ♦ దర్యధుర్య
యమృగీశాబనయన చం ♦ ద్రాంగదునకుఁ, బరిణయమొనర్చుటకు మనః ♦ ప్రవృత్తిమాకు
దలఁపు జనియించెనిదియె యు ♦ క్తంబుగాఁగ, నెంచి సుమతిమంతు లంగీక ♦ రించి [illegible]

వ. అదిగావున.

క. ఆర్యావర్తమునకుఁ జని, కార్యవిదుం జిత్రవర్మఁ ♦ గనుఁగొని యేత
త్కార్యము ఘటియింపఁగఁదగు, నార్యులు మెచ్చఁగ ధీస ♦ మన్వితులగుచున్.

మ. అని సయనంబొనర్చి నృపుఁ ♦ డంపిన వారును గార్యసిద్ధిసూ
చనశకునాదికంబులు ప్ర ♦ సన్నమతిన్ గనుఁగొందు వేడ్కతోఁ
జనిచని కాంచిరగ్ర్యమణి ♦ సౌధమరీచివిచిత్రచిత్రభా
జనమగు చిత్రవర్మనృప ♦ చంద్రుని వాసపురాధిరాజమున్.

వ. ఇట్లుగాంచి తదీయసౌభాగ్యలక్ష్మీవిశేషంబులు వైచిత్రిఘటింపంబని రాజగృహ ద్వారంబు చెంతనిలిచి దౌవారికులచేతం దమరాక నెఱింగించిన నతండు నిబ్బరంపు టుబ్బుతంబుతో నుబ్బు మనంబునం జెనఁగొన వారిరావించి సత్కారపూర్వకంబుగా నుచితాసనంబుల నుండనియమించి యిట్లనియె.

గీ. ఇంద్రసేనుండు కుశలస ♦ మేతుఁడే త, దాత్మజుండు సౌఖ్యయుతుఁడె చం ♦ [ద్రాంగదుండు
వారివారికి శుభ మని ♦ వారితంబె, యతనిభూభాగమునకు ని ♦ రామయంబె.

వ. అనిన వారును వికాసముఖారవిందులై మృదులవచనరచనాచాతుర్యంబుచేత నతని కిట్లనిరి.

క. శుభమునొందఁదలఁచిన, శుభయుతుఁడైనట్టి నిన్నుఁ ♦ జూచితిమిఁక నో
శుభగుణరత్నాలంకృత, శుభపారంపరలభించు ♦ సుస్థిరకీర్తిన్.

ఉ. నిన్నులనుం దుషారధర ♦ జీనరకన్యక చిత్తమంతయున్
మ్రుచ్చిలు జేల్పురాయని స ♦ మున్నతభక్తి భజించు నీసము
ద్యచ్చరితంబు మాటికి గృ ♦ హాగతకోటి ప్రశంస సేయఁగా
మెచ్చినవాఁడు మానృపతి ♦ మేదుర తావకభాగ్యలీలకున్.

చ. అవిరళకీర్తి నైషధన్ప ♦ పాంగ్రిణి నీగుణరత్నజాలముల్
చెవులకుఁ జారుభూషణవి ♦ శేషములై ప్రమదంబొనర్పఁగా
భవదనవద్యమూర్తి యతఁ ♦ పంచశరప్రతిమానరూపమై,
భవరము చేతఁ గన్నులకుఁ ♦ బండువ సేయఁదలంచు నెప్పుడున్.

చ. అవనిపలోకశేఖర య ♦ నంతగుణత్వము నీకునబ్బరా
ధవునకునిక్కమై యచల ♦ ధర్మతయుం దగువారలిద్దఱున్
వివిధజగన్నికాయనుత ♦ విశ్రుతవైఖరి మీఱఁగూడినన్
శివకరలీల మిక్కిలివి ♦ శేషగతి న్విలసిల్లుచుండెడిన్.

గీ. నీకు యోగ్యంబుపాంచాల ♦ నృపతి చెలిమి, యతనికర్హంబు నీదుస ♦ ఖ్యంబు కలిమి
శబ్దమర్థసమేతమై ♦ చాలవెలయు, నర్థయోగంబుచే శబ్ద ♦ మలరుచుండు.

గీ. అతఁడు తనపుత్రుఁడైన చం ♦ ద్రాంగదునకు, నర్హకన్యను బెండ్లి సే ♦ యంగఁదలఁపు
చేసి మీతో విచారంబు ♦ సేయుమనుచుఁ, బనిచె నీసన్నిధికి నన్నుఁ ♦ బార్థివేంద్ర.

గీ. అతఁడు నీయందు చెలికార ♦ మాదరించి, పంపె నీవును దన్మైత్రి ♦ వాటిలంగ
నార్యవర్ణితచరిత యా ♦ కార్యమునకు, విమలమతి నిర్ణయంబుఁగా ♦ వింపవలయు.

వ. అని యనుసుంగాక.

ఉ. అంగజవైరిపాదముల ♦ యందుఁ జలింపనియట్టి గట్టిప్రే
మం గలమీరలిద్దఱు స ♦ మానులు గావున నీకుమారిఁ జం
ద్రాంగదుతోడఁ గూర్చిన స ♦ మస్తగుణంబుల నానుకూల్యమూ
సంగతిఁ జంద్రచంద్రికల ♦ సంగతితోఁ దులదూఁగఁజాలెడిన్.

క. రూపమున సద్గుణమున న, వోపగతవయోవిలాస ♦ యోగంబున మీ
పాపకును నింద్రసేనను, భూపాలకుమారునికి ♦ నీడగు ననఘా.

ఉ. చక్కని రూపమొక్కటి ప్ర ♦ సన్నగుణోన్నతిలీల యొన్నఁగా
నొక్కటి యౌవనోదయము ♦ నొక్కటి చంద్రికళాకరీటివై

మక్కువసేయుటొక్కటి స ♦ మస్తవిధంబులఁ జూడనీడగున్
నిక్కము నీకుమారికిని ♦ నీతివిహారికి నైంద్రసేనికిన్.

క. అన నెమ్మనమునఁ బెనఁగెడు, ననుమోదాశ్చర్యభరము ♦ లాస్యకమలసం
జనితస్మితలీలావిక, సనమునఁ బ్రకటములు గాఁగ ♦ జనవరుఁ డంతన్.

క. ఇదియత్యంతాశ్చర్యము, గద మత్కార్యంబ యత్న ♦ ఘటితంబయ్యెన్
మదనారి యింత నాపై, సదయుఁడగునె యనుచుఁ బులక ♦ సంగతతనుఁడై.

గీ. ఇంద్రసేనవసుంధరా ♦ ధీశు కీర్తి, విందుమెప్పాసు వీనుల ♦ విందుగాఁగ
నతనిమంత్రిల మిముఁగన్న ♦ నంతకన్న, నతిశయానందభరమయ్యె ♦ నాత్మయందు.

క. నలరాజవంశకరుఁడగు, నలరాజుం సాటిగాక ♦ యానృపమణితో
నలఘుతరసద్గుణంబుల, నిలరాజులు సాటియగుదు ♦ రే వివరింపన్.

గీ. అతని మాయెడ వింతయెం ♦ తైనవలువ, దెట్టియిష్టంబు నిషధభూ ♦ మీశ్వరునకు
నదియ మాకును బ్రియతమం ♦ బగుచునుండ, మాటలిఁక వేయునేటికి ♦ మంత్రులార.

వ. అదియునుంగాక.

క. సీమంతినికర్హవరున్, మేము విచారించునపుడ ♦ మీవచ్చుటయు
న్దామశుభకారణంబని, నామది నిశ్చయముగల్గె ♦ నయవిదులారా.

గీ. ఇంద్రసేనున కనురాగ ♦ మెచటఁగల్గె, మాకునచ్చోట నిన్నుమడిఁ బ్రే ♦ మము జనించె
నీరజాతాక్షి సీమంతి ♦ నీవధూటి, నర్పణము సేయువాఁడఁ జం ♦ ద్రాంగదునకు.

చ. అని హితబంధురాజికిని ♦ నంతిపురంబునయున్న వారికిన్
దన తనయాలలామమును ♦ నైషధ సూనునకిచ్చు కార్యవ
ర్తనమెఱుఁగంగఁ జేయ నుచి ♦ తంబుచితంబిది యందుఁ బల్కి యా
యనుపమకార్యసంఘటన ♦ కందఱుఁ జెంది రతిప్రమోదమున్.

ఉ. లాలితభాగ్యయోగ్యశుభ ♦ లక్షణుఁ డానృపవర్యుఁ డంతఁ బాం
చాలునిమంత్రివర్యులఁ బ్ర ♦ సన్నమతిం దగ సత్కరించి తాం
బూలనవీనచేలమణి ♦ భూషణముఖ్యసమస్తవస్తులన్
జాల రొసంగి యిట్లనియె ♦ సమ్మదయుక్తి నిజాంతరంగుఁడై.

ఉ. సంతతసౌఖ్యదం బిది వ ♦ సంతము లెస్స వివాహదీక్షక,
త్యంతవిలంబ మేటికిఁక ♦ సర్వముహూర్తముఁ జూచి నిశ్చల
స్వాంతతఁ బెండ్లికిం గదలి ♦ వచ్చుట యుక్తమటంచు మీధరా
కాంతునితో సవిస్తరము ♦ గా వివరింపుము కార్యమంతయున్.

క. అని వారిఁబనిచి భూవిభుఁ, డనివారితహర్షమునఁ బు ♦ రాలంకారం
బొనరింప నాజ్ఞలిడియెం, దనమంత్రుల కుచితకార్య ♦ తత్త్వజ్ఞులకున్.

వ. అప్పుడు.

సీ. నగరోత్తమంబు నా ♦ లుగడఁ జిమ్మించి లందు గొనరా, జలయంత్రతోయంబు ♦ పసుపుఁ జేసి
పన్నీరు చిలికించి ♦ ప్రత్యగ్రశుద్ధమౌ, త్రొక్కమార్గంబున ♦ ముగ్గులుఁ దీర్చి
ప్రతిహారములను రం ♦ భాస్తంభములు హేమ, మయముఖపూర్ణకుం ♦ భములు నిల్పి
కమనీయపట్టాంశు ♦ కవితానములక్రింద, నవ్యవిద్రుమతోర ♦ ణములఁ గట్టి
లలితసౌవర్ణకీర్ణచే ♦ లములఁ గొప్ప, పడగలెత్తించి నిస్పపటభా ♦ భ్యంతరముల
కలికిజిగిహొద్దుపద్దుప ♦ ద్దులయెడగుల, కెంపుటోడగులు సముదార్చి ♦ సాంపుమిగుల.

గీ. పురముఁ గైసేసిరపుడు గో ♦ పురములీలఁ, గరము నె[illegible] ♦ కరముగాఁగ
రాజమంత్రులయాజ్ఞ వి ♦ రాజితప్ర, కారకలితంబుగాఁ బౌరి ♦ కారజనులు.

మ. నగరాలంకృతిఁ గాంచి సంతసిలి భూ ♦ నాథుండు దానంతని
జ్జగతింగల్గు సమస్తబంధునృపులం ♦ సన్మానలీలాయుతం
బుగ రావించి ప్రదక్షిణంబు ప్రథమాం ♦ భోరాశిపూరంబునా
సిగఁ బాంచాలునిరాకఁ గోరుచు వసిం ♦ చెన్నిచ్చలుత్సాహుఁడై.

ఉ. అంతట నింద్రసేనయును ♦ జాగ్రతిబంతిసుఁ జిన్నమంత్రుల
త్యంతముదంబుతోడ వసు ♦ ధాధిపశేఖర చిత్రవర్మభూ
కాంతుఁడు నీకుమారునకుఁ ♦ గౌతుకముప్పఁగ నాత్మపుత్రిసీ
మంతిని నిత్తునందు బహు ♦ మానయుతంబుగఁ బల్కి యుండఁగన్.

గీ. పత్ని[1]యంపుశుభశ్రీయా ♦ చరణమునను, ససన్ఫలంచిన యావసం ♦ తాగముం జూ
యర్హ మటుఁగానఁ దనయుక ♦ ళ్యాణమునకుఁ, గదలిరమ్మన్న పాంచాల ♦ క్షమపు గాఁగ

ఉ. ఆనిరవద్యదేశమహి ♦ మాతిశయంబు విచిత్రకారణం
బానగరోత్తమంబు సిరి ♦ యంతయు నెన్న మహాద్భుతప్రదం,
బానృపలోకచంద్రుని గు ♦ ణావళియుం గడునబ్బురంబు నీ
సూనునిభాగ్యలీలయిది ♦ సుమ్ము నిజమ్ము నృపాలశేఖరా.

గీ. వినయభరమెంత యుచితవి ♦ వేకమెంత, శాస్త్రసంస్కృతియెంత గాం ♦ భీర్యమెంత
మృదువచనమెంత మతినయ ♦ స్నేహమెంత, చిత్రవర్మున కధికమై ♦ చెల్లెఁగాద.

1 యధీ (మూలము)

క. దేవతలఁ గొలిచి ధాత్రీ, దేవతలకు నిష్టధనము ♦ ధీరతభక్తిన్
నీవిచ్చుం బూర్వంబున, నీవియ్యంబమరెఁగాక ♦ యిదియల్పంబే.

క. వనితామణి సాకృతి తే, వనితాంతముఁ గన్నవిన్న ♦ వారలవలనన్
ననవింటి విజయురమయా, ననవింటిమి నిజముగాఁగ ♦ నవనీనాథా.

ఉ. అన్నివిధంబులన్ శుభస ♦ మగ్రిత సంశయమేల సద్గుణా
భ్యున్నతమైన యుక్తిసుము ♦ హూర్తముఁ జూచి సమస్త మేదినీ
సన్నుతుఁడైన యానృపతి ♦ చంద్రునియింట నుదారకీర్తి సం
పన్నతమీఱి నీప్రియకు ♦ మారుని పెండ్లి యొనర్పుభూవరా.

క. అన విని నృపుఁడానందముఁ, గనియెం దద్బంధుమిత్ర ♦ గణముఖ్యసభా
జనముం బ్రమదోదయభా, జనమైయిటయుక్తమని ప్ర ♦ శంసయొనర్చెన్.

వ. అప్పుడు.

క. పురమునకును గాంతాంతః, పురమునకును నింద్రసేన ♦ పుత్రసముద్య
త్పరిణయవార్త సుధారస, ఝరివైఖరి సమ్మదాతి ♦ శయకరియయ్యెన్.

ఉ. అంతట నింద్రసేనమను ♦ జాధిపుఁ డాప్తసమేతుఁడై సభా
భ్యంతరసీమనుండి ప్రతి ♦ భాతిశయంబునఁ గీర్తిఁ గన్న కా
ర్తాంతికరాజిఁ బిల్చి తన ♦ యాత్మజరత్నము జన్మతార సీ
మంతినిజన్మతారయుఁ గ్రి ♦ మంబున వారికెఱుంగఁ బల్కుచున్.

క. పరిణయమునకు ముహూర్తముఁ, బరికింపుమటన్న వారు ♦ ప్రజ్ఞాన్వితులై
గురుశుక్రాదిమయుతభా, స్వరలగ్నము నిశ్చయించి ♦ చాతుర్యమునన్.

క. వివరించి పలుక నపుడా, యవనీతలనేత వారి ♦ కతిహర్షముచే
ధవళాంబరమణికీలిత, వివిధాభరణములొసంగి వి ♦ కసితముఖుఁడై.

. తగిన వారలచేత ను ♦ ద్దామనీతి, శాలియగు చిత్రవర్మభూ ♦ పాలుకడకు
లగ్నపత్రికఁ బనిచి యి ♦ లాతలమునఁ, గలుగు నిఖిలాప్తబుధవర్గ ♦ ములకు నెల్ల.

. శుభలేఖలు వ్రాయించిన, నభినవసంభ్రమముతోడ ♦ నందఱును మహా
విభవంబు మీఱవచ్చినఁ, బ్రభువరుఁడును గదలిపోవఁ ♦ బరమోత్సవుఁడై.

పుణ్యాహవాచన ♦ పూర్వకంబుగ విప్రు, లాశీర్వదింపఁ జం ♦ ద్రాంగదునకు
సముచితమంగళ ♦ స్నానంబు సేయించి, కోటీరమాణిక్య ♦ కుండలాది
వరభూషణంబులు ♦ ధరియింపఁగాఁ జేసి, సకలమహావాద్య ♦ శబ్దములను
మాగధస్తుతివాక్య ♦ మహితశబ్దంబులు, జలజేక్షణాగీత ♦ శబ్దములను

నేకప్రకారంబుగా క్రీడాయు ♦ నింద్రసభ, నతని నవరత్న సింహాసనము ♦ నల్లి పరికించి
యరదము లెక్కించి తాఁ జూచె ♦ నురగము లెక్కి, యమితజలపూర్ణ [illegible] ♦ ఘనములం
[illegible]సుదు.

ఉత్సాహ: కరుల నెక్కి హయుల నెక్కి ♦ ఘనరథంబు లెక్కి భూమి
వరుల నేకకోటిసంఖ్య ♦ వారు వెంట నంటి రా
పురవధూకదంబకంబు ♦ పూలజల్లుఁ జల్లఁగాఁ
బరఁగెనవ్వివాహయాత్ర ♦ ధరణి నెల్ల యుత్సవస్.

సీ. పట్టుకుఁడీ కొన్ని ♦ పాండురచ్ఛత్రముల్, కట్టుఁడీ కట్టి నిండఁ ♦ గస్తూరికా నీరు
వీవకుఁడీ కొన్ని ♦ వింజామరలు వాల్కి, లపుడు [illegible] ♦ [illegible]
మరలింపుఁడీ కొన్ని ♦ కరుల సాంద్రకృతా, [illegible] ♦ [illegible]
మాటు సేయుఁడీ కొన్ని ♦ మరకతాలంకృతుల్, [illegible] ♦ [illegible]
నంపుఁ గంచుకినిచయంబు ♦ లాడ [illegible], [illegible] ♦ [illegible]
నిండ్రి సేనవసుంధరా ♦ ధీశతనయ, పరిణయోత్సవ [illegible] ♦ [illegible] గాంచి.

సీ. బిరుదు టెక్కెములు గ్రిక్కిరిసి యుక్కెలాడాలు, రాలునో యనుచు ♦ భ్రమసుఁ గాంచి
పుణ్యాంగనాళి ♦ పూలచేత నిలువారాయు, మలమునో ఘటియించు ♦ మగిడి దలంచి
బహుభారమిక చోటఁ ♦ బరఁగ భూతలమెల్ల, నోరగునో యని [illegible] ♦ [illegible]
సమితవాద్యముల నా ♦ [illegible], కలఁగునో యందుఁ ♦ [illegible]
వందిబృందంబు నుతివిరా ♦ వంబు చేత, నబ్జభవు చిత్త ముదగునో ♦ యందుమించు
శ్రీకరచరితుఁడగు నింద్ర ♦ సేనపుత్రు, పరిణయోత్సవమున కేఁగు ♦ బలుజనంబు.

సీ. ధరరజంబింతయే ♦ తలుదుఁ జల్లెడి గంధ, నొడిచింది దిశలయం ♦ దడరెఁగాక
రవిదీప్తులిన్నియే ♦ రాజించు కోటీర, 1 హీరప్రభాపుంజ ♦ [illegible] గాక
మలయానిలునకింత ♦ చలువయే చెలువల, వదనానిలంబుతోఁ ♦ గదిసెఁ గాక
గగనమింత వినీల ♦ కాంతియే కరిగండ, దళదవిచ్ఛుపులతోఁ ♦ గలసెఁగాక
యనుచు నన్యోన్యమును నాడు ♦ కొనుచు నగుచు, నబ్బురపు తీవ [illegible] ♦ [illegible]
రాజనందను పరిణయా ♦ రంభమునను, నడచె గణియింపరాని మా ♦ నవగణంబు.

వ. ఇట్లు పురందరవైభవంబున నమందంబైన వైభవంబున నింద్రసేనుం డను [illegible]
జనిచని యార్యావర్తదేశంబు ప్రవేశించి తదీయ రాజధాని సమీపంబునకు వచ్చిన [illegible]
వృత్తాంతంబు విని చిత్రవర్మ నిర్మర్యాదంబైన యాహ్లాదంబు వహించి తానును దన

1 హీరప్రభా (మూలము)

బంధువర్గంబును వృద్ధపుణ్యాంగనాజనంబునుగూడి యెదురేఁగి నిలిచె నప్పుడు.

సీ. వారివారణబృంహి ♦ తారావముల మీఱె, వీరిగంధర్వహే ♦ షారవంబు
వీరిగంధర్వహే ♦ షారవంబులు మీఱె, వారివాద్యధ్వాన ♦ వైభవంబు
వారివాద్యధ్వాన ♦ వైభవంబును మీఱె, వీరివందిస్తోత్ర ♦ విభ్రమంబు
వీరివందిస్తోత్ర ♦ విభ్రమంబులు మీఱె, వారిగాయనగీతి ♦ కౌతుకంబు
వారికన్నను వీరును ♦ వీరికన్న, వారు నొకవన్నె మీఱుచు ♦ వారు గాని
తారతమ్యమెఱుంగనై ♦ వ్వారుఁజాల, రనుచుఁ జూపఱు లాశ్చర్య ♦ మందిరపుడు,

సీ. దట్టగాఁజిలుకు చం ♦ దనపుగంధపుఁబ్రోంపి, కటిపట్టు మిచ్చోటఁ ♦ గదలరాదు
పైఁజల్లుగాఁ జల్లు ♦ పన్నీటికాలువల్, నుడిగొన్న వీచెంత ♦ నడువరాదు
వ్రేయుపూదండల ♦ వెడలు తేనియ సోన, జీరువాఱఁగ నిండుఁ ♦ జేరరాదు
పెదవెట్టికపురంపు ♦ పదిదిక్కుల వెలుంగు, నదలించె నీచాయ ♦ వెడలరాదు
కణఁదినెయ్యంపువిమ్యానుల్ ♦ గలయువేళ, పలుపునుపచారములు చాలుఁ ♦ జాలునింక
చెప్పరే సఖులార మా ♦ [1]చెలులకనుచుఁ, గదిసి నుభయ చిరంటిని ♦ గాయుమపుడు.

సీ. బిగిదండ గడిసూల ♦ మగజాలు హత్తిన, క్రొత్తయొత్తులు మేనఁ ♦ గొన్ని గలుగ
నెవరిసంకటముచే ♦ నెవహారమౌక్తిక, చ్ఛటలు చూర్ణీకృతిఁ ♦ జిటిలిపోవఁ
బలుమొగంబునుఁ జల్లు ♦ పన్నీటికూటమిఁ, గాంచి మోవుల యావ ♦ కములు చెదరఁ
గరిఘటాశ్రుతిపుటో ♦ త్కటమారుతంబులు, గదిలింప వలుదప ♦ య్యెదలు జాఱ
లలితసుగతాంతభావంబు ♦ దలఁపుచేసి, పెలయ వెలయాండ్రఁ గనుఁగొన్న ♦ విటులవెంట
మరుఁడు వేటాడఁగాఁ జొచ్చె ♦ మచ్చరంబు, గదురనియు వాగువారును ♦ గదియువేళ.

క. ఒకకలకంఠి వెన్గదియు ♦ నొక్కతెలోదరి రొమ్ముఁ దాఁకఁ ద
త్ప్రకటకుచద్వయద్వితయ ♦ పర్వతమధ్యమునందు నొక్కఁడూ
రక చలియింప నేరక ప ♦ రాకువహించెఁ దదీయవేదనా
వికలతయో మనోజశర ♦ వృత్తియొ యాబలితంపు సందడిన్.

క. ఒకపికవాణి హారలత ♦ నొక్కతెనికంఠము లగ్నమైనఁ ద
త్ప్రకరవిమోక్షబంధనముఁ ♦ జూచియు వీడకయుండి రిద్దఱున్
మకరవరేణ్యకేతనుని ♦ మాయవడి న్మడిఁద్రేయు నెంతయు
న్వికలతఁ జెందు దొందముల ♦ వీడమినప్డు ముహూర్తమాత్రమున్.

---

1 మాటి (మూలము)

సీ. అఖిలదిగంటజ ♦ నాథరాధరకాంతి, జాతిబలుపొంగుతా ♦ [illegible] గాఁగ
భూమీశులను వేడియు ♦ చామరంబులపేరు, [illegible] ♦ [illegible] గాఁగ
ధారాప్రవీణగాం ♦ ధారగంధగజ్వాసుల్, [illegible] ♦ [illegible] గాఁగ
[illegible]జాలు భూ ♦ [illegible], [illegible] ♦ [illegible] గాఁగ
సముదకటదండశుండాల ♦ సముదయంబు, [illegible] ♦ [illegible] గాఁగ
సందడించులు రెంటఁగదిసినా ♦ సౌందరీరీతిఁ, [illegible] ♦ [illegible]

సీ. తతపాద్యధరరాజిఁ ♦ దరలిపోవఁగనిండు, [illegible] ♦ [illegible]
ఘనచిరంటీశ్రేణిఁ ♦ గదియునిండతిగరయా, [illegible] ♦ [illegible]
[illegible] ♦ ధారలఁ జననిండు, [illegible] ♦ [illegible]
[illegible] ♦ గణము [illegible], [illegible] ♦ [illegible]
పట్టుచాలవు పురవీధు ♦ లెట్టివయును, [illegible] ♦ [illegible]
మనవిగాఁ బల్కనత్యంత ♦ సుందగతులఁ, [illegible] ♦ [illegible]

వ. అప్పుడు.

ఉ. ఎక్కడఁ జూచినన్ గజము ♦ లెక్కడఁ జూచిన [illegible]
జెక్కడఁ జూచినన్ రథము ♦ లెక్కడఁ జూచినఁ [illegible]
జెక్కడఁ జూచినం గొడుగు ♦ లెక్కడఁ జూచినఁ [illegible]
క్రిక్కిరిసి స్ఫురంబు నువు ♦ గింజవేసిన లేక యుండఁగన్.

సీ. ఇభటవారణరాజి ♦ సన్న శక్యంబుగా, దచటిమృగజంబు ♦ లంతకన్న
నిచటిఘోటకముల ♦ సన్న శక్యంబుగా, దచటిపేటలు ♦ లంతకన్న
నిచటశతాంగంబు ♦ సన్న శక్యంబుగా, దచటిరథ[illegible] ♦ లంతకన్న
నిచటివేశ్యాశ్రేణి ♦ సన్న శక్యంబుగా, దచటి[illegible] ♦ లంతకన్న
నేలయీలీల నీసెనో ♦ నింగిగనెనో, దిక్కులనుప్పతిల్లెనో ♦ [illegible]
దనుదుఁజూపఱబట్టబ్బరం ♦ బందుచుండి, దనుగరిగ్రొవిన గద ♦ [illegible]

ఉ. బంగరుమేడ లందలికి ♦ భవ్యపరిచ్ఛద [illegible]
పంగతిశయ్య లందలికిఁ ♦ జందనయుక్[illegible]
రంగవిశేషనోత్తమము ♦ లందఱికిన్ గలిగించి [illegible]
[illegible]ంగల చిత్రవర్మనృప ♦ శేఖరు మంత్రులు [illegible].

[illegible] పుత్రయుతుఁడైన పాండాల ♦ భూమివిభుని, [illegible] ♦ [illegible]
యొక్క యుపకారికామండి ♦ రోత్తమమున, నిలిపె యా చిత్రవర్మ [illegible] ♦ [illegible].

ఆ.వె. విడిదియిండ్ల కరుగ ♦ వేత్స్వాఱ సైన్యంబు, దొరల ననిపి వారి ♦ కోరిక లెల్ల
సత్కరించి యధిక ♦ సమ్మదమాత్మను, బొంగ నిజనివాస ♦ మునకు వచ్చె.

వ. అభ్యంతరాస్థానాసనాసీనుండై నిజపురోహితులం బిలిపించి యిట్లనియె.

ఉ. ఎంతవిలంబమున్నదిక ♦ నిశ్చితమైన ముహూర్తవేళ వి
రెంతయు జాగరూకత వ ♦ హించి శుభోచితకృత్యమెల్ల ని
శ్చింతముగా నొనర్చుటకు ♦ శీఘ్రమె యానతియిందు శేముషీ
మంతులు నిశ్చినాదగద ♦ మంత్రులు మీకడ నెంద జేసియున్.

గీ. అనవుఁడాలస్యమింక లే ♦ దవనినాథ, యజ్ఞముఖ మంగళస్నాన ♦ మాచరింప
వంత నేఁడాయె శుభముహూ ♦ ర్తావసరము, నెల్లపనులును మున్నె యా ♦ యింతె ములయ్యె

గీ. అనుడు నృపుఁడంత ♦ యంతఃపురమునకుఁ, జని పతివ్రతల ♦ సతులఁ గాంచి
శాంతికమంగళాభి ♦ షేకంబుఁ గావింప, నాజ్ఞయిడిన సంభ్ర ♦ మాఢ్యులగుచు.

ఉ. జననాథాగ్రణి యింతులందఱు మహో ♦ త్సాహంబు మీఱంగ స
ద్వనితారత్నముఁ గాంచి రత్నయుతసౌ ♦ వర్ణాగ్ర్యపీఠోత్తమం
బునకుం దెచ్చిన నానచేవినతియై ♦ పూఁబోడి గూర్చుండఁ గాఁ
ఘనశైలోపరిభాగకీలితలతా ♦ సామ్యంబు రమ్యంబుగన్.

ఉ. ఆమనియార్వ్యలుప్పతిల ♦ నల్ల ప్రుఁ గొనుగడున్ వడంక నె
మ్మోమున చెమర్ప వోముపయి ♦ ముక్కెరముత్తెము చిందు ద్రొక్క ము
క్తామణిహారవల్లికను ♦ దన్ గుదిఁగొంచుఁ బెనఁగులాడఁగాఁ
గామిని మోర్తు నేరుపున ♦ గన్నియకుం దలయంటె నర్తకిన్.

చ. విడివడి బాహుమూలరుచి ♦ విభ్రమముల్ నునుదళుక్కులీనఁగా
నడుగక రత్నకంకణ ♦ జోజ్వలరావము తేవమీఱఁగాఁ
బడఁతుకయొత్తు సౌరభవి ♦ భాసురనిర్మలనీరధారచేఁ
గడు నిపుణత్వమొప్ప జల ♦ కంబొనరించె నుజంచలాక్షికిన్.

సీ. సన్నవలిపంబుచే నొక్క ♦ సకియ చాన, మేనితడియొత్తుటకు నుప ♦ మానమేమి
మిసిమివన్నెల క్రొక్కారు ♦ మెఱపుఁ జేరి, లీలనొకనాఁడు జేయుఁ డా ♦ లింగనంబు,
తరుణియొకర్తు క్రొత్తజిగి ♦ ధాగధగద్గఁ బాలసంద్రపుం
దరఁగల నవ్వు నవ్వలువఁ ♦ దాల్పఁగ నిచ్చె మృగాయతాక్షికిన్
సిరి యమృతంపుజిడ్డుపయిఁ ♦ జెన్నలరం జనియించినప్పుడే
సిరి ధరియించెఁ దానదియె ♦ చేకొనియెన్ గలకంఠియత్తఱిన్.

గీ. పడఁతియొక్కతె దగ ♦ వగపట్టుచీర, యిచ్చిన ధరించియులరెఁ బూ♦ర్ణేందువదన
పాలసంద్రిపు మీఁగడమైధరించి, జననమందిన సిరితోటి ♦ సాటియనఁగ.

గీ. కురులు తడియార్చి గొప్పఁగాఁ♦గొప్పముడిచి, కలికిజిగినింపుగల చంప♦కములదండఁ
జుట్టెనొకయింతిమొగులుపైఁ ♦ జుట్టుకొన్న, చంచలావల్లి నదియుల్ల ♦ సంబులాడ.

ఉ. తీరమతంగముద్దిమాడు ♦ దిద్దినపాపటఁ ద్రొక్కి పసు త్రైపుం
జేరొక యింతిగూర్చెఁ దనుఁ ♦ జెంతలఁ జేరఁగ నీనిరాజు నీ
చేరువవారు మీరనుచుఁ ♦ జీఁకటిపైకొని మ్రింగునట్టి యా
తారలచాలు చాలు పను ♦ దాఁగటఁ జీగొనఁ జూర్చె నర్తితిన్.

గీ. బాలకొకతెలేఁగను చాలు ♦ ఘనసీమఁ, జేసినూనెకు తిలకంబు దెఁజ ♦ న్నారి యొకతె
వదనశశికి పూర్వభాగంబు ♦ వదలలేక, చేరుదుకొనిన యున్న ♦ చింతరేఖ.

ఉ. పంకజపత్రనేత్రయను ♦ బైదలిమోముపై విన్నగన్న శా
టంకయుగంబుఁ గూర్చెను మా ♦ టాడుటచేగను ముజ్జగంబు ని
శ్శంకతఁ గెల్వఁ బోవు కుశ ♦ సాదికనిట్టిరథాంగయుగ్మమో
కొంకక కూర్చికొమ్మనుచుఁ ♦ గూరిమితో మతిఁ జెల్పునై ఖరిన్.

గీ. మంజువాణీవిలోచన ♦ ఖంజనముల, నంజనముదీర్చె నొకదళ ♦ తర్కంజనయన
తరుణజనధైర్యనిధులెల్లఁ ♦ ద్రచ్చు మదను, పదియు నీరాజనంబుగా ♦ నవధరించె.

ఉ. బిత్తరిగావి మోవి నొక ♦ బింబఫలాధర యాదరంబుతో
లత్తుక పూత్తుకొల్పి మిన్న ♦ లన్నదిలోపలఁ జిన్నినోము న
త్యుత్తమపద్మరాగరుచి ♦ తోఁ గలపింపఁగఁ బాలు పూర్వపుం
వృత్తికి మాఱు చేసి కను ♦ బంగిల్లిన నటింపు నెంచు మున్.

చ. ముదితయొకర్తె చెలి ♦ ముకురముఁ గూర్చి చూచి కొం
పిడియని మాని పేఁటొకటి ♦ యింపుగ యుంపఁగఁ గూర్చి యట్లకా
నడియుఁదలంచి చిక్కవడ ♦ నంతటిలో యనిపువ్వు బాలకుం
బెదవి చలించి సంశయవి ♦ భేదముసర్చినఁ గూర్చెఁ జక్కగన్.

గీ. కాంత యొకయింతిగూర్చిన ♦ కంఠసరము, ముక్తియము తెంతయుం మనోజ్ఞ ♦ వృత్తిఁ గాంచె
కంఠకంబువు కమనీయ ♦ గర్భసీమ, నప్పు డుదయించి కనుపట్టి ♦ నట్టికిరి.

చ. ప్రియ నఖితారహారములు ♦ బింబఫలాధరమం బయోధర
ద్వయమున సంఘటింప నవి ♦ తద్దయుమీఱె సుమేరుకూటసం

శ్రేయసురవాహినీసలిల ♦ సారఝరీపరివాసిభాసురా
త్కుయరుచిరామణీయకము ♦ నయ్యనఁ గాంచి యుదంచితాకృతిన్.

గీ. అబలనీప్రాణభర్తృచం ♦ ద్రాంగదాఖ్యుఁ, డయ్యెఁజంద్రాంగదవు నీవు ♦ నైతివేని
నర్హదాంపత్యమగునందు ♦ నతివయొకతె, రామ్యగాక్షికినిడిరోఁజం ♦ ద్రాంగ[దములు.

గీ. పంకజదళాక్షి మృదుపాణి ♦ పల్లవములఁ, గంకణంబులు గీలించి ♦ కాంతి యొకతె
యకట తెలియంగఁ జాలదా ♦ కృత్రిమకలచాయఁ, దనరవే కంకణంబులు ♦ దమకుఁ దామ.

గీ. చంచలాక్షికి నొకపూర్ణ ♦ చంద్రవదన, కాంచియర్పించె రత్నరే ♦ ఖాంచితముగఁ
దరుణికటిభూమిలావణ్య ♦ వనధిచుట్టు, గట్టువైఖరి మిగులఁగ ♦ న్పట్టు నదియు.

గీ. అబలపాదంబు లబ్జంబు ♦ లవునొ కావొ, యన్న సందేహమంతయు ♦ నపహరించె
హంసకరమాధురీణంబు ♦ [1]లైవిశాలమందఁగాఁజేసి యొకపూ ♦ ర్ణేందువదన.

వ. ఈకరణిమతియుసుందగిన యలంకారంబులు ధరియించి యాచంచరీకచికుర స
మ్మోహనమంత్రాభిమంత్రితంబైన పంచశరువిరిదూపుతీల విలసిల్లుచుండె నట్టియెడ.

సీ. యుంగమూలై చనిపెద్ద ♦ లగువారి(నెల్లరఁ), బ్రియవాక్యరచనచేఁ ♦ బిలుచువారు
హోమక్రియాసాధ ♦ నోచితద్రవ్యసం, పాదనవ్యగ్రతఁ ♦ బరఁగువారు
సమ్మానసుమపల్ల ♦ వాదితోరణములు, శివినెల్లెడలఁగ ♦ ట్టించువారు
కన్యామణికి నలం ♦ కారంబునకు నెంత, యాలస్య మగునంచు ♦ నడుగువారు
నింక నెడలేదు సుముహూర్త ♦ మింద్రసేన, తనయుఁ బిలిపింపుఁడనిధరా ♦ ధవునితోడఁ
జతురత వచించువారునై ♦ సందడిలిరి, కుశలరాజపురోహిత ♦ క్షోణిసురులు.

సీ. రత్నోపకుచితనీ ♦ రాజనపాత్రంబు, లాయితంబులు గాఁగఁ ♦ జేయువారు
కల్యాణవేదిపై ♦ ఘనవృత్తిఁ గొత్రము, త్రైపురంగవల్లికల్ ♦ దీర్చువారు
వరసమంగళగీత ♦ చాతురిఁ బ్రకటింపఁ, దలఁచి యన్యోన్యంబుఁ ♦ బిలుచువారు
రత్నభూషితయైన ♦ రాజేంద్రకన్యకఁ, గాంచివీవనలఁ గా ♦ వించువారు
మంగళద్రవ్యపాణులై ♦ మసలువారు, పూర్ణకుంభంబులు ధరించి ♦ పొలుచువారు
నగుచు వెల్లితవిద్యుల్ల ♦ తాంకురముల, చెలువుఁబూని సువాసినుల్ ♦ మెలఁగిరపుడు.

సీ. మరకతస్తంభ [2]భా ♦ స్వరవిభానికరంబు, కపటదూర్వాంకూర ♦ ఘటనసేయ
గారుత్మతమణివే ♦ దీయదిపప్రదయంబు, దంభహరిద్రాత్వ ♦ తంబులీనఁ
దెలిమేలుకట్లము ♦ త్రైముల యుత్తమకాంతి, కృతకలాజశ్రేణి ♦ గీలుకొలుపఁ.

1 యథామూలము. 2 శ్రీ ♦ భా (మూలము).

గురువిందవిద్రుమో ♦ త్కరతోరణచ్ఛాయ, కైతవసంకమా ♦ కాంతి నెఱప
నవ్యరుచిమీఱు మంగళ ♦ ద్రవ్యములకు, సంతతిఘటింపఁ జాలు క ♦ ల్యాణమంట
పాగ్రమున వైదికక్రియా ♦ జాగ్రదతుల, మతులవిలసిల్లు నృపపురో ♦ హితులునిల్చి.

క. అయితమయ్యె నశేషము, నీయెడ శుభలగ్నమునకు ♦ నెడలేదిదె భూ
నాయక కన్యావరునిఁకు, బాయతి వెలయంగఁ బిల్వ ♦ నంపుమటన్నన్.

వ. చిత్రవర్మ నిర్మలానందంబునం బొదలుచుండెంబున సంద్రసేనునిఁ గూనునిఁ బిల్చుటకు నుచితమంత్రిలంబ నిచిన నంతమున్న కృతమంగళ స్నానుండును ధృతశృంగారుండును నైనచంద్రాంగదుం డప్పుడు.

క. జనకుఁడొకతేరు తానొక, కనకరథాంగంబు నెక్కి ♦ ఘనతరవాద్య
ధ్వనులును వందిజనస్తుతి, నినదంబులు సకలదిశలు ♦ నిండ మఱపఁగన్.

క. పురవీథివచ్చె సౌధో, పరికాంతానికరస్ఫారదయ ♦ పద్మములెల్లన్
మరుని యనివార్యకార్ముక, శరధారారూపవర్ష ♦ సంగతి వెలయన్.

సీ. సురటివూనినయట్టి ♦ సుదతిపైఁ గన్నిట్టిఁ, గావించి పులకముల్ ♦ గప్పెనొకతె
యగరుధూపమమర్చు ♦ మగువపై నలిగిపర్చి, స్వేద(దాహము)సహస్ర ♦ వించె నొకతె
తాంబూలకటురసో ♦ దయవిూపడించి యా, శ్చర్యమూర్ఛాదిరింపఁ ♦ జాలె నొకతె
పవనాంకురంబుల ♦ పైనీక్షణ నెరయించి, తనయంగశలవఁబు ♦ దాఁచె నొకతె
మరుఁడు నాయాయిచెయ్వులు ♦ మరఁడు సేయు, వికృతులకు నెల్లమాటుగా ♦ వింతచిర
[వుడు
నలునిపాత్రుగాత్రసౌం ♦ దర్యలీలఁ, గాంచి ప్రాసాదములనున్న ♦ కంజముఖులు.

సీ. పలుతోరణంపుకెం ♦ పుల పరంపరగల్గు, సాంపుచేఁ గెంపాఱి ♦ కెంపుదప్పి
బహుశాతకుంభకుం ♦ భములజృంభణముచేఁ, గుదకుంభయుంగళంబు ♦ కొమరుదప్పి
నీలంపుటరుగుల ♦ నిమడ ఛాయలచేతఁ, గచభారచాకచ ♦ క్యంబు దప్పి
మేలిమిబంగారు ♦ మేడలమెఱుఁగుచే, మెఱుఁగులీనెడు మేని ♦ మిసిమి దప్పి
యపుడు ప్రియదూతిరీతిన ♦ య్యవనినాథ, తనయుసౌందర్యరేఖయం ♦ దయను దప్పి
నగరి నగరిపువైభవా ♦ న్నత్యలీలఁ, గన్న నృపసూతి నెండంబు ♦ గరఁగఁజేసె.

సీ. పుణ్యాంగనావతత్ ♦ భూరినీరాజన, ప్రభలుఁ గుండలమణి ♦ ప్రభలుగలయ
సౌధాంగనాజనాం ♦ చలిక్షిప్తసుమరాజి, హారముక్తికరాజి ♦ నలువుఁగొనఁగ
